ఆదివారం
16•6•2019
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 8 • సంచిక 352
• పేజీలు: 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

మెడికల్ అంటే శ్రీగాయత్రి
NEET
LONG TERM
Classes from
19-06-2019
SRIGAYATRI MEDICAL ACADEMY

నేటి శ్రీగాయత్రి మెడికల్ స్టూడెంట్సే... రేపటి కాబోయే డాక్టర్స్

# నీట్ అంటే శ్రీగాయత్రి

నీట్‌లో మంచి ర్యాంకే మీ లక్ష్యమైతే నిజం చేసుకోండి శ్రీగాయత్రిలో

ఈ విజేతలంతా నీట్ శిక్షణ కోసం శ్రీగాయత్రిలో చేరారు... నీట్‌లో గెలిచారు... డాక్టర్ కలను నిజం చేసుకోబోతున్నారు.
మెడికల్ సీటు సాధించబోయే నీట్ 2019 శ్రీగాయత్రి విజేతలలో కొందరు.



SRIGAYATRI NEET 2020
LONG TERM
Classes from
19-06-2019

Target
Medical 2020
Programmes
Lakshaya-40
AIIMS Super-50
NEET-60

Success path followed in Srigayatri...
Successfully entering in Medical Colleges

Students assured a seat in MBBS, BDS **288**

Above Students NEET 2019 All India Ranks

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 160 | 268 | 285 | 310 | 310 | 365 | 378 |
| 387 | 473 | 634 | 661 | 687 | 716 | 894 |
| 937 | 990 | 1176 | 1195 | 1196 | 1245 | 1306 |
| 1392 | 1471 | 1509 | 1722 | 1954 | 1983 | 1997 |

All categories
And many more ...

Fee Concession

| NEET-2019 Marks | Concession |
|---|---|
| >465 | 90% |
| 450 - 464 | 75% |
| 435 - 449 | 60% |
| 420 - 434 | 50% |
| 410 - 419 | 40% |
| 400 - 409 | 30% |
| 375 - 399 | 15% |

## MEDICAL PROGRAMME HIGHLIGHTS

- Special coaching for Organic chemistry, physical chemistry, physics in the competitive exams where whatever your level of understanding, you can aim for excellence.
- A tradition of years of excellence with a carefully designed program which gives students an ability to crack the competitive exams under the expert guidance of our trained faculty.
- In depth teaching of concepts in Biology, diagram based, solving all NCERT books exemplar questions.
- Under our expert counselling, students can confidently face the competitive exams and reduce their fears making them more self confident
- An approach to completely understand and cover the syllabus where doubts and any confusion are immediately resolved.
- Academic rigour & constant evaluation trains our students to face the exams as confidently as possible.

నీట్‌లో విజయం సాధించిన మా విజేతలకు శుభాకాంక్షలు, వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు. అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు.

## Long Term Coaching Centres

Miyapur Ph:7660013454 / 55 /58 / 59 Madhapur Ph:9581991286/1267
Hyderabad • Dilsukhnagar: Ph: 9581443404/9581443405 • SR Nagar: Ph: 9581835999, 9581991062 • Narayanaguda: 9581719545/46, 9581113906 • KPHB: Ph: 9581991184
Karimnagar: Ph: 9581000635, 8142700012

Vijayawada: Ph: 9581443737, 7660013804, 7660013812 Guntur: Ph: 9581442140, 9581991125
Tirupati: Ph: 9581991232, 8142700091, 7660014016 Kurnool: Ph: 9581991093, 9581106040
Kadapa: Ph: 9581991235, 9581991039 Vizag: • Asilmetta: Ph: 9581442142, 9581991087, 9581226434 • Gajuwaka: Ph: 9581442143, 9581443244 • Kurmanpalem: Ph: 9581442144, 7660013807 • NAD: Ph: 9581223493/96, 9581000459.
Separate Hostel Facility for Boys & Girls.

SRIGAYATRI
MEDICAL ACADEMY
www.srigayatri.com / Cell: 9581991018/1019

• Hyderabad • Vijayawada • Vizag • Guntur • Kurnool • Kadapa • Tirupati • Karimnagar



శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్న కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు

# డిగ్రీలో గ్రేడింగ్, క్రెడిట్స్ విధానం

**2019-20 నుంచే అమలు**

**సీబీసీఎస్ కమిటీలో నిర్ణయం**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల సిలబస్‌లో సమూల మార్పులు చేయడంతోపాటు 2019-20 విద్యా సంవత్సరం నుంచే క్రెడిట్స్, గ్రేడింగ్ విధానాన్ని అమలుచేయాలని అధికారులు నిర్ణయించారు. శనివారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం (సీబీసీఎస్) అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు అంశాలపై అధికారులు నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కోర్సును మొత్తం 150 క్రెడిట్లుగా నిర్ణయించారు. కోర్ పేపర్, బ్రాంచ్‌లు, సామర్థ్యం పెంచే కోర్సులు, నైపుణ్యాలు పెంచే కోర్సులపై చర్చించారు. విద్యార్థులకు అవసరమైన నాణ్యత ప్రమాణాలు పెంచే కోర్సులు, ఉద్యోగాలకు అనువుగా ఉండే కోర్సులపై చర్చించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఆర్ సాయన్న, ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ కే అల్తాఫ్ హుస్సేన్, ఉన్నత విద్యామండలి సెక్రటరీ ఎన్ శ్రీనివాసరావు, అన్ని యూనివర్సిటీల నుంచి బోర్డ్ ఆఫ్ స్టడీస్, సబ్జెక్టు నిపుణులు పాల్గొన్నారు.

## దోస్త్ రిపోర్టింగ్‌కు గడువు రేపటి వరకు పొడిగింపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు డిగ్రీ కళాశాలల్లో ఆన్‌లైన్ రిపోర్టింగ్ (సెల్ఫ్ రిపోర్టింగ్) చేయడానికి సోమవారం వరకు (ఈ నెల 17 వరకు ) గడువు పొడిగించినట్టు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. తొలుత సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి శనివారం వరకు గడువు విధించామని.. కానీ కొందరు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఆన్‌లైన్ రిపోర్టింగ్‌కు గడువు పెంచినట్టు శనివారం మీడియాకు చెప్పారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రెండో దశ దోస్త్ సీట్ల కేటాయింపును 20న తెలియచేస్తామన్నారు.



# శాఖల విలీనానికి ఓకే

**ఎక్కడ పనిచేయడానికైనా ఉద్యోగులు సిద్ధమే**

**ప్రతి శాఖలో హెచ్‌వోడీ ఉండేలా చూడాలి**

**ముందే ఉద్యోగ సంఘాలతో చర్చించాలి ■ సీఎం కేసీఆర్ ఉద్యోగుల పక్షపాతి**

**ప్రభుత్వంతో స్నేహపూర్వక బంధం: ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి**



శనివారం టీఎన్జీవో భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి. చిత్రంలో జేఏసీ ప్రతినిధులు వీ మమత, మామిళ్ల రాజేందర్ తదితరులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పరిపాలనా సౌలభ్యం కోసం శాఖల విలీనం చేయాలనే నిర్ణయం తీసుకొంటే తమకేమీ అభ్యంతరంలేదని తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి తేల్చిచెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏ శాఖలోనైనా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఒకే శాఖలో పనిచేస్తామనే ఆలోచన తమకు లేదని స్పష్టంచేశారు. శనివారం టీఎన్జీవో భవన్‌లో జరిగిన ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. శాఖల విలీనంపై వస్తున్న అంశాలను సమర్థిస్తున్నామని చెప్పారు. ఉద్యోగులకు సర్వీసు విషయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ప్రతి శాఖకు హెచ్‌వోడీలను కొనసాగించాలని, ముందే ఉద్యోగ సంఘాలతో చర్చించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వల్ల కొన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నెలాఖరులోగా తీరుస్తారనే నమ్మకం ఉన్నదన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వంతో స్నేహపూర్వక వాతావరణం కొనసాగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగుల పక్షపాతని రవీందర్‌రెడ్డి చెప్పారు. ఇటీవలే డీఏ ప్రకటించిన సీఎం కేసీఆర్.. పీఆర్సీ, ఐఆర్ కూడా ఇస్తారనే నమ్మకం తమకు ఉన్నదని ఆశాభా వం వ్యక్తంచేశారు. ఐఆర్‌ను 43 శాతం మంజూరుచేయాలని ఆయన కోరారు.

### సమస్యలు తీరుతాయని విశ్వాసం

తెలంగాణను సస్యశ్యామలం చేసే కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రాజెక్టును పూర్తిచేసేందుకు అహర్నిశలు కృషి చేసిన ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, ఉద్యోగవర్గాలందరికీ కారం రవీందర్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విభజన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచకుండా ఉన్నాయని, ప్రస్తుతం ఏపీలో ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఉండటంతో సమస్యలన్నీ తీరుతాయనే నమ్మకం ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఆంధ్రాకు వెళ్లిన ఉద్యోగులను స్థానికత ఆధారంగా తెలంగాణకు తీసుకురావాలని, దాదాపు 800 మంది ఇంకా ఏపీలో పనిచేస్తున్నారని చెప్పారు. సీపీఎస్ విధానం రద్దుకు తెలంగాణ ప్రభుత్వం కూడా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### హామీల అమలుపై తీర్మానం

ఎన్నికల హామీ మేరకు పదవీ విరమణ వయసును 61 ఏండ్లకు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ అందించాలని, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేయాలని రవీందర్‌రెడ్డి కోరారు. టీచర్ల పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు అమలు చేయాలని జేఏసీ సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు. విద్యావిధానంలో హేతుబద్ధీకరణపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుతం బడిబాట ముగిశాక విద్యార్థులు లేని ప్రాంతాల్లో రేషనలైజేషన్ చేయాలని అన్నారు. ఉద్యోగుల హెల్త్ స్కీంలో కార్పొరేట్ దవాఖానలు వైద్యం చేయడంలేదని చెప్పారు. ఈహెచ్‌ఎస్‌లో ఉద్యోగులు కాంట్రిబ్యూషన్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీశాఖల ప్రక్షాళనను సమర్థిస్తున్నామని ఉద్యోగ సంఘాల జేఏసీ సెక్రటరీ జనరల్ వీ మమత చెప్పారు. ఉద్యోగుల ఆందోళనపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు మామిళ్ల రాజేందర్, ఏ సత్యనారాయణ, బీ రేచల్, గ్రూప్-1 అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి హనుమంత్‌నాయక్, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పద్మాచారి, కార్యదర్శి పవన్‌కుమా ర్, టీసీ టీజీవో అధ్యక్షుడు బీ వెంకటయ్య, రామినేని శ్రీనివాస్, ఎస్‌ఎం ముజీబ్, గండూరి వెంకటేశ్వర్లు, బీటీ ఎన్జీవో అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, బలరాం, ఆర్ ప్రతాప్, కొండల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, బలరాం, రాజమౌళి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### టీజీవో నేతలకు సన్మానం

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలిగా వీ మమత, ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ మూడోసారి ఎన్నికయ్యారు. టీజీవో హైదరాబాద్‌శాఖ అధ్యక్షుడు డాక్టర్ గండూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని టీజీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డితోపాటు మమత, సత్యనారాయణను సన్మానించారు.



సచివాలయంలో శనివారం జరిగిన రోడ్డు భద్రత మండలి ఐదో సమావేశంలో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

# ప్రమాదాల నివారణకు చర్యలు

**రోడ్డు భద్రతపై సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం**

**నిబంధనలు పాటించని 12 వేలమంది లైసెన్సులు రద్దు**

**రవాణాశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో రోడ్డు భద్రతకు సంబంధించిన మార్గదర్శకాలను పాటించాలని రవాణాశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సచివాలయంలో రోడ్డు భద్రత మండలి ఐదో సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్‌కు సీఎం కేసీఆర్ కన్వీనర్‌గా ఉన్నారు. సమావేశంలో రోడ్లు భవనాలు, రవాణా శాఖల అధికారులతోపాటు జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి ప్రశాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, జాతీయ రహదారులను మూడు (ఏ, బీ, సీ) క్యాటగిరీలుగా విభజించి పెట్రోలింగ్ వాహనాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ప్రతి 20 కి.మీ. దూరంలో ఓ అంబులెన్స్‌ను ఉంచాల్సిందిగా పబ్లిక్ ప్రైవేటు ప్రాజెక్టు (పీపీపీ) కాంట్రాక్టుల వారికి సూచించామన్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశాలకు అంబులెన్స్‌లు ఎంత సేపట్లో చేరుకుంటున్నాయి? బాధితులను ఎంతసేపట్లో దవాఖానలకు తరలిస్తున్నాయన్న విషయంపై నివేదిక తయారుచేస్తామన్నారు. అద్దంకి, నార్కెట్‌పల్లి ప్రాంతాల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, నివారణ కోసం చర్యలు చేపట్టడంతోపాటు రోడ్డు భద్రతపై లారీ, ఆటో డ్రైవర్లకు అవగాహన తరగతులు నిర్వహిస్తామన్నారు. హెల్మెట్లు, సీటుబెల్టులు ధరించకుండా వేగంగా వాహనాలు నడుపుతున్న 12 వేలమంది చోదకుల లైసెన్సులు రద్దుచేసి, వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని ఇది నిరంతరం కొనసాగుతుందన్నారు. హైదరాబాద్ ఔటర్‌రింగ్‌రోడ్డుపై చలాన్లు ఎక్కువగా వేస్తున్నా వేగం తగ్గడంలేదని, దీంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ నేతల తీరు దుర్మార్గం

**కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల కన్నీళ్లు తొలిగిస్తుంది**

**ప్రారంభోత్సవానికి జగన్‌ను రావద్దనడం ఆ పార్టీ కుటిలనీతికి నిదర్శనం**

**టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మండిపాటు**



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రైతుల కాళ్లు కడిగి.. కన్నీళ్లు తొలిగించే కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నేతల తీరు దుర్మార్గంగా ఉన్నదని, రాష్ట్ర ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ నేతలు ఆ నీటిని వాడుకోవద్దంటూ తమ కార్యకర్తలకు పిలుపునిస్తారా? అని సవాలుచేశారు. టీఆర్‌ఎస్ ఎల్పీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రారంభానికి ఏపీ సీఎం జగన్‌ను రావద్దంటున్న కాంగ్రెస్ నేతలు.. ప్రధాని మోదీ ప్రమాణస్వీకారానికి సోనియా, రాహుల్ హాజరుకావడాన్ని కూడా తప్పుపడుతారా? అని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ నేతల కుటిలనీతికి నిదర్శనమన్నారు. గతంలో మిషన్‌భగీరథ ప్రారంభానికి రావద్దంటూ ప్రధాని మోదీకి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ లేఖరాశారని గుర్తుచేశారు. కాళేశ్వరాన్ని స్వాగతించాల్సిందిపోయి కాంగ్రెస్‌నేతలు దుర్బుద్ధిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే కాళేశ్వరం అద్భుత ప్రాజెక్టు అని.. ప్రపంచంలో ఇంత తొందరగా పూర్తయిన ప్రాజెక్టు ఇదేనన్నారు. నిర్వాసితులకు చక్కని ప్యాకేజీ ఇచ్చినా.. ప్రాజెక్టులపై కాంగ్రెస్ కోర్టులకువెళ్లిందని మండిపడ్డారు. శ్రీశైలం నిర్వాసితులు కాంగ్రెస్ హయాంలో న్యాయం జరుగక ఇప్పటికీ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు టీఆర్‌ఎస్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చినా.. కాంగ్రెస్ నేతలు వక్రబుద్ధిని మానడంలేదని దుయ్యబట్టారు.

# కాంగ్రెస్ పనైపోయింది

**12 మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నా కాపాడుకోలేకపోయింది**

**కుంతియా, ఉత్తమ్ తీరుతో పార్టీకి తీరని నష్టం జరుగుతున్నది**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు**



**నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కునారిల్లిపోయిందని.. రాష్ట్ర నాయకత్వం తీరే ఇందుకు కారణమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ను వీడివెళ్తున్నా వారిని రాష్ట్ర నాయకత్వం ఆపలేకపోయిందని, దీనిపై జాతీయ నాయకత్వం కూడా స్పందించలేదని విమర్శించారు. నల్లగొండలోని మనోరమా హోటల్‌లో శనివారం ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కుంతియా, పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పనితీరుతో రాష్ట్రంలో పార్టీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నదన్నారు. ఏపీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ప్రజల మధ్య ఉండి పోరాడి విజయం సాధిస్తే.. తెలంగాణలో పీసీసీ చీఫ్ మాత్రం గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్లకే పరిమితమయ్యారని, ఇప్పుడు ఆ ఫలితాన్ని అనుభవిస్తున్నామని నిప్పులు చెరిగారు. ఈ నాయకత్వంతో నష్టమేతప్ప లాభం లేదని గతంలోనే చెప్పినా అధిష్ఠానం వినిపించుకోలేదన్నారు. ఇప్పటికే పార్టీకి తీరని నష్టం జరిగిందని, ఇదే విధానం కొనసాగితే కేసీఆర్ నాయకత్వంలోని బలమైన టీఆర్‌ఎస్‌ను ఎదుర్కోలేమని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో టీఆర్‌ఎస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన తనకు లేదని, దీనిపై భవిష్యత్తులో కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఈ వ్యాఖ్యలతో కోమటిరెడ్డి బ్రదర్స్ బీజేపీవైపు చూస్తున్నారనే ప్రచారం ఊపందుకున్నది.

# 20 నుంచి డీఈఈ సెట్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని డీఈడీ కళాశాలల్లో సీట్ల భర్తీ కోసం ఈ నెల 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించి షెడ్యూల్ జారీ చేశారు. ఈ నెల 20 నుంచి 22 వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్ కేంద్రాల్లో ర్యాంకులు పొందిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లు పరిశీలించుకోవాలని డైట్ సెట్ కన్వీనర్ ఏ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సర్టిఫికెట్లు పరిశీలన పూర్తయిన విద్యార్థులు ఈ నెల 23 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం http://deecet.cdse.telangana.gov.in అనే వెబ్‌సైట్‌కు లాగిన్ కావాలని డైట్ సెట్ కన్వీనర్ తెలిపారు.

# ప్రాజెక్టుల దిక్సూచి కాళేశ్వరం

**మూడేండ్లలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం ■ గతంలో దశాబ్దాలపాటు కొనసాగిన నిర్మాణాలు**

**ఎన్నికల ప్రచార అస్త్రాలుగా మిగిలిన ప్రాజెక్టులు ■ ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఇవే అనుభవాలు**

**కొత్త ఆచరణతో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ**

సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు.. నాగార్జునసాగర్ ప్రారంభోత్సవ సందర్భంగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలివి. కాలానుగుణంగా ఈ ఆధునిక దేవాలయాలే రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రచారాస్త్రాలుగా రూపాంతరం చెందాయి. సముద్రంలోకిపోయే నదీజలాల్ని ఒడిసిపట్టి బీడు భూముల్లో సిరులు పండించాల్సిన సాగునీటి ప్రాజెక్టులు రాజకీయ నాయకులకు ఓట్లు రాల్చే నిర్మాణాలుగా మారాయి. అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ చూసినా ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తికావాలంటే కనీసంగా మూడు-నాలుగు ఎన్నికలు గడిచిపోవాల్సిందే! కానీ ఇదంతా గతం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసి వాటి గతిని మార్చి చూపించారు. ఆధునిక దేవాలయాలంటే ఎన్నికల అస్త్రాలు కావని, రైతుల జీవితాల్లో వెలుగును నింపే నిర్మాణాలని రుజువు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కేవలం మూడేండ్లలో పూర్తిచేసి తెలంగాణ సర్కారు చిత్తశుద్ధిని చాటిచెప్పారు. ఈ ప్రాజెక్టుతో ఏకంగా 13 జిల్లాల్లోని బీడుభూములకు జీవం పోయడమనేది తెలంగాణ ఆర్థిక, సామాజిక ముఖచిత్రాన్ని మార్చేవిధంగా ఉన్నదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా 2-3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టే ప్రాజెక్టులే దశాబ్దాల తరబడి కొనసాగి నత్తకు నడక నేర్పేలా ఉంటే.. స్థిరీకరణసహా దాదాపు 45 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే సామర్థ్యమున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడేండ్లలోనే నీటి విడుదలకు సిద్ధమవడం దేశ సాగునీటి రంగంలోనే అరుదైన రికార్డని నిపుణులే నిర్ధారిస్తున్నారు.



కన్నెపల్లి పంప్‌హౌస్ (ఫైల్)

### తక్కువ సమయం.. బహుముఖ ప్రయోజనం

ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో భాగంగా రూపొందిన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన మూడేండ్లలోనే నీటి విడుదలకు సిద్ధం చేయడం వెనుక బహుముఖ ప్రయోజనం దాగి ఉన్నది. ఏటా సముద్రంలో కలుస్తున్న వేల టీఎంసీల గోదావరి జలాల్ని బీడుభూముల్లోకి మళ్లించడం ద్వారా దశాబ్దాలుగా గోస తీస్తున్న తెలంగాణ రైతాంగానికి శాశ్వత ఉపశమనం కలిగించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. 2015లో ప్రారంభమైన ప్రాణహిత- చేవెళ్ల రీడిజైనింగ్ ప్రక్రియ.. ఆధునిక లైడార్ సర్వే తర్వాత 2016లో ఓ కొలిక్కి వచ్చింది. మేడిగడ్డ వద్ద ప్రధాన బరాజ్ సహా వరుస బరాజ్‌లతో గోదావరి జలాలను తరలించేలా కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ రూపొందించారు. 2016 మే 2న సీఎం కేసీఆర్ ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ వెంటనే కార్యాచరణ మొదలుపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు పనుల్ని మొదలుపెట్టడంతోపాటు మరోవైపు కీలకమైన అంతర్రాష్ట్ర ఒప్పందంపైనా చకాచకా పావులు కదపడం.. ముఖ్యంగా సీఎం కేసీఆర్ తన రాజనీతిజ్ఞతతో మహారాష్ట్ర ప్రభుత్వంతో నెరిపిన సంప్రదింపులు జలదౌత్యాన్ని విజయవంతం చేశాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఈ నెల 21న నీటిని విడుదల చేయనుండటం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోనున్నది.

**పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల శంకుస్థాపన - ప్రారంభం, వాటి నిర్మాణ వ్యవధి వివరాలు**

| ప్రాజెక్టు | శంకుస్థాపన సంవత్సరం | ప్రారంభమైన సంవత్సరం | నిర్మాణ వ్యవధి |
|---|---|---|---|
| ధవళేశ్వరం | 1847 | 1852 | 5 ఏండ్లు |
| నాగార్జునసాగర్ | 1955 | 1967 | 12 ఏండ్లు |
| శ్రీశైలం | 1960 | 1981 | 21 ఏండ్లు |
| శ్రీరాంసాగర్ | 1963 | 1977 | 14 ఏండ్లు |
| మిడ్ మానేరు డ్యాం | 2005 | 2018 | 13 ఏండ్లు |
| లోయర్ మానేరు డ్యాం | 1974 | 1985 | 11 ఏండ్లు |
| కాళేశ్వరం | 2016 | 2019 | 3 ఏండ్లు |

# త్వరలో కొత్త స్టాంపుల చట్టం!

**ఇప్పటికీ కొనసాగుతున్న 1899, 1908 నాటి చట్టాలు**

**అక్రమార్కులకు ఆయుధంగా చట్టంలోని లొసుగులు**

**సమగ్ర చట్టానికి ముసాయిదా రూపొందించిన అధికారులు**

**మూలనపడిన ముసాయిదా దుమ్ము దులుపాలని నిర్ణయం**

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** కాలంచెల్లిన రెవెన్యూ చట్టాలను మార్చి ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త చట్టాల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఈ క్రమంలో బ్రిటిష్ వారసత్వంగా వచ్చిన స్టాంపుల చట్టంపై రిజిస్ట్రేషన్‌శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తున్నారు. పాత చట్టాల్లోని లోపాలను సవరించి సమగ్ర చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉన్నదని అధికారులు గుర్తించారు. 1899లో రూపుదిద్దుకున్న ఇండియన్ స్టాంప్స్ యాక్ట్, 1908 రిజిస్ట్రేషన్ యాక్ట్‌ను అనుసరించే ఇప్పటికీ డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఈ చట్టంలోని లోపాలను ఆసరా చేసుకుని కొందరు ప్రభుత్వ భూములను కూడా రిజిస్ట్రేషన్ చేసి అవినీతికి పాల్పడుతున్నారు. కూకట్‌పల్లి, మియాపూర్, బాలానగర్‌లో భారీఎత్తున వెలుగుచూసిన అక్రమాలు ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. మార్కెట్ విలువలను మదింపుచేయడంలో రిజిస్ట్రేషన్ అధికారులకు ఉన్న విచక్షణాధికారం వల్ల బడాబాబులు బాగుపడి సర్కార్ ఖజానాకు గండిపడుతున్నది. మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలు ఇప్పటికే కొత్త చట్టాలను రూపొందించుకొన్నాయి.

### కొత్త చట్టం ప్రతిపాదనపై దృష్టి

పాత చట్టంలోని లోపాలను సవరించి సమగ్ర చట్టాన్ని రూపొందించాలని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తొలినాళ్లలోనే సర్కార్ నిర్ణయించింది. ప్రస్తుత జాయింట్ కమిషనర్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలోని కమిటీ రూపొందించిన కొత్త చట్టం ముసాయిదాలో అక్రమాల నివారణకు కొన్ని కఠిన నిబంధనలను చేర్చారు. స్టాంప్ డ్యూటీని తగ్గించేందుకు విలువను తక్కువ చేసి చూపడం, బ్యాంకు రుణం కోసం ఎక్కువ చేసి చూపడానికి ఉన్నతాధికారులు తమ విచక్షణ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. దీన్ని నివారించేందుకు బ్యాంకుల సహకారం తీసుకోవాలని ముసాయిదాలో ప్రతిపాదించారు. మార్టిగేజ్ డీడ్, టైటిల్ డీడ్, గిఫ్ట్ డీడ్, పార్టిషన్ డీడ్, రిజిస్ట్రేషన్లపై రకరకాలుగా ఉన్న ఫీజులను హేతుబద్ధం చేయాలని, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జీపీఏ, డెవలప్‌మెంట్ ఆఫ్ అగ్రిమెంట్ కమ్ జీపీఏ వంటి విధానాల్లో మార్పులు తేవాలని నిర్ణయించారు. ఆడిటర్ జనరల్ నిబంధనల్లోని అయోమయాన్ని తొలగించడం వంటి పలు అంశాలకు కొత్త చట్టంలో చోటిచ్చారు. గతంలో ఈ దిశగా కొంత ప్రయత్నం జరిగినా ఉన్నతాధికారులు చట్టాన్ని ప్రభుత్వ ఆమోదానికి పంపకపోవడంతో ముసాయిదా మూలన పడింది. ఏడాదిపాటు శ్రమించి తెలంగాణ స్టాంపుల ముసాయిదా చట్టంను సిద్ధంచేసినా.. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా అది చట్ట రూపం దాల్చలేదు. పూర్తిస్థాయి కమిషనర్, ఐజీగా బాధ్యతలు చేపట్టిన టీ చిరంజీవులు.. రిజిస్ట్రేషన్ శాఖలో సంస్కరణలను చేపట్టి పకడ్బందీగా అమలుచేసేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకొంటున్నారు. ఈ క్రమంలో కొత్త చట్టం ప్రతిపాదనకు రూపమివ్వడంపై కూడా దృష్టి సారించినట్టు తెలిసింది.

## చేపపిల్లల కొనుగోలు టెండర్ రద్దు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వంద శాతం రాయితీ చేపపిల్లల సరఫరా కోసం జిల్లా కొనుగోలు కమిటీల ద్వారా చేపట్టిన టెండరు ప్రక్రియ నోటీసును రద్దు చేస్తున్నట్టు మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ జిల్లాల్లో సగటు మార్కెట్ ధర కన్నా తక్కువ మొత్తంలో బిడ్లు దాఖలు పరచడం.. ప్రతిపాదించిన ధరల మధ్య వ్యత్యాసం జిల్లా జిల్లాకు చాలా ఎక్కువగా ఉండటమే కారణమని పేర్కొన్నారు. దాఖలు పరిచిన ధరలను యథాతథంగా ఆమోదించి ఆర్డర్లు ఇస్తే నాణ్యత లేని చేపపిల్లలు సరఫరా చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆశించిన ధరలో చేపపిల్లలు లభించడం లేదన్న కారణంతో సరఫరా ప్రక్రియ నుంచి మధ్యంతరంగా తొలగిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ఈ కారణాల వల్ల టెండర్లను రద్దు చేస్తున్నామని.. త్వరలోనే మరో టెండర్ ప్రకటన వెలువరిస్తామని చెప్పారు.

ఆదివారం
16•6•2019
కరీంనగర్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




# 350 లక్షల కోట్ల ఆర్థికశక్తి

ఐదేండ్లలో సాధించాలి.. సవాలైనా సాధ్యమే

పేదరికం, నిరుద్యోగం, కరువు, అవినీతిపై సమిష్టి పోరు

మూడేండ్లలో రైతు ఆదాయం రెట్టింపు: ప్రధాని నరేంద్రమోదీ



శనివారం ఢిల్లీలో నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ. చిత్రంలో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్‌కుమార్ కూడా ఉన్నారు.

- నక్సల్స్ హింసను దీటుగా ఎదుర్కొంటాం
- సబ్‌కాసాత్, సబ్‌కావికాస్, సబ్‌కావిశ్వాస్ లక్ష్య సాధనలో నీతి ఆయోగ్ కీలకపాత్ర
- ఐదో పాలకమండలి సమావేశంలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, జూన్ 15:**

వచ్చే ఐదేండ్లలో దేశాన్ని 5 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.350 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. ఇది సవాలుతో కూడుకున్నదైనప్పటికీ కచ్చితంగా సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాలు కీలక వనరులపై దృష్టిపెట్టాలని, జిల్లాస్థాయి నుంచి స్థూల దేశీయోత్పత్తిని (జీడీపీని) పెంచే దిశగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. శనివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన నీతి ఆయోగ్ ఐదో పాలకమండలి సమావేశానికి హాజరైన ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, దేశంలో వివిధ ప్రాంతాల్లో కరువును అధిగమించేందుకు సమర్థనీయమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**2022 నాటికి నవభారత నిర్మాణం..**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియ అయిన లోక్‌సభ ఎన్నికల సమరం ముగిసిందని, ఇక అందరం దేశాభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. పేదరికం, నిరుద్యోగం, కరువు, వరదలు, కాలుష్యం, అవినీతి, హింసకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాటం సాగించాలన్నారు. 2022 నాటికి నవభారతాన్ని నిర్మించడం ఉమ్మడి లక్ష్యమని చెప్పారు. స్వచ్ఛభారత్, పీఎం ఆవాస్ యోజన

మిగతా 7వ పేజీలో




# గురుకుల విద్యతో బడుగుల ప్రగతి

**రేపు ఒకేసారి 119 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రారంభోత్సవాలు**

- పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం కేసీఆర్ తపన
- సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడి



గురుకులాల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్యను ప్రభుత్వమే ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గురుకుల విద్యాలయాలను ఏర్పాటుచేసేందుకు సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున కొత్తగా మంజూరుచేసిన 119 మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయాలను సోమవారంనాడు ప్రారంభిస్తునట్టు తెలిపారు. శనివారం ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా గురుకుల పాఠశాలల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నామన్నారు. డైట్‌చార్జీలను పెంచడంతోపాటు యూనిఫామ్, కాస్మొటిక్స్, షూస్ అందజేస్తామని వివరించారు. గురుకులాల్లో సీట్ల కోసం విద్యార్థులు పోటీపడుతున్నారని, ఫలితాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించామని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో కేవలం 19 గురుకులాలు మాత్రమే ఉండేవని.. ఇప్పుడు

మిగతా 4వ పేజీలో

# హక్కున్నా విరాసత్ చేస్తలేరు

**ధర్మగంట**

- భర్త కష్టార్జితాన్ని భార్యకు కాకుండా చేస్తున్నారు
- మామ మాయాజాలం.. కోడలికి శాపం
- ధర్మగంటను ఆశ్రయించిన వరంగల్ అర్బన్ జిల్లా రెవెన్యూ బాధితురాలు

5



బాధితురాలు పద్మ

## సర్పంచ్, ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్

గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

రేపటినుంచి అమల్లోకి కొత్త సెక్షన్లు

4



## కిడ్నాపులపై వదంతులు నమ్మొద్దు

పూర్తి అప్రమత్తంగా పోలీసులు

తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు

డీజీపీ మహేందర్‌రెడ్డి

4



## భారత్, పాక్ మహా సంగ్రామం

నేడు ఇరు జట్ల మధ్య ప్రపంచకప్ పోరు

**ప్రతిష్ఠాత్మక** ప్రపంచకప్ టోర్నీలో ఉద్విగ్న సమరానికి రంగం సిద్ధమైంది. మాంచెస్టర్‌లో ఆదివారం చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ కదనరంగంలో కత్తులు దూసుకునేందుకు సర్వశక్తులతో సమాయత్తమయ్యాయి. సమవుజ్జీలుగా కనిపిస్తున్నప్పటికీ పాక్‌పై టీమ్‌ఇండియాదే అజేయ రికార్డు. ప్రపంచకప్‌లో తలపడ్డ ఆరుసార్లు మనదే జయకేతనం. దిగ్విజయ రికార్డును కొనసాగించేందుకు కోహ్లీసేన కసితో ఉంటే.. నయా చరిత్రకు నాంది పలుకాలని పాక్ తహతహలాడుతున్నది.

వివరాలు ఆటలో








శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలిసి ఉస్మానియా విశ్వవిద్యాలయం 80వ స్నాతకోత్సవానికి ఆహ్వానిస్తున్న ఓయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ రామచంద్రం

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కొత్త క్వార్టర్స్ ప్రారంభం రేపు

- ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- భవనాలను పరిశీలించిన స్పీకర్ పోచారం, మంత్రి ప్రశాంత్‌రెడ్డి
- 120 మంది ప్రజాప్రతినిధులకు నివాస సౌకర్యం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల నివాస సముదాయాలు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 17వ తేదీ (సోమవారం) ఉదయం 11 గంటలకు వీటిని ప్రారంభించనున్నారు. అంతకుముందు ఆర్ అండ్‌బీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పూజలు చేస్తారు. హైదర్‌గూడలో నిర్మించిన ఈ భవనాలను శనివారం పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులు పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, ఈఎన్సీ గణపతిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల నివాసానికి అనువుగా 4 ఎకరాల 26 గుంటల స్థలంలో రూ.166 కోట్ల అంచనా వ్యయంతో అన్నిరకాల సౌకర్యాలతో ఈ క్వార్టర్స్‌ను నిర్మించారు. ఒక్కో అంతస్తులో 10 క్వార్టర్స్ చొప్పున 12 అంతస్తుల్లో మొత్తం 6 లక్షల చదరపు అడుగుల్లో ఈ భవన సముదాయాన్ని తీర్చిదిద్దారు. మొత్తం 120 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రతి క్వార్టర్‌ను 3 బెడ్ రూంలతో 2500 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించారు. ఒక్కో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రెండు కార్లకు అవసరమైన పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. ఆరు లిఫ్టులు ఏర్పాటు చేశారు. కొత్త క్వార్టర్లను త్వరలో చట్టసభల ప్రజాప్రతినిధులకు కేటాయించనున్నారు. దీనికోసం అసెంబ్లీ స్పీకర్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. సభ్యుల వినతులకు అనుగుణంగా సభ్యులకు కేటాయిస్తారు. ఈ భవన సముదాయానికి అనుబంధంగా 325 చదరపు అడుగులతో 120 సర్వెంట్ క్వార్టర్స్‌ను, సిబ్బందికి 36 క్వార్టర్స్‌ను నిర్మించారు. మొత్తం విస్తీర్ణం 34వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణాలు జరిగాయి.



హైదర్‌గూడలో నిర్మించిన శాసనసభ్యుల నివాస సముదాయాన్ని పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కూడా ఉన్నారు.





శనివారం రామానాయుడు స్టూడియోలో 'మల్లేశం' సినిమా ప్రత్యేక షో సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు. చిత్రంలో నిర్మాత సురేశ్‌బాబు, రాజ్, ప్రియదర్శి, అనన్య, లక్ష్మణ్ ఏలె, బీ నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

# అజ్ఞాతసూర్యులకు ప్రేరణ మల్లేశం

- ప్రతి తల్లికి స్ఫూర్తినిస్తుంది
- సినిమాకు ప్రభుత్వపరంగా సహాయం చేస్తాం
- 'మల్లేశం' ప్రత్యేక షో వీక్షించిన అనంతరం కేటీఆర్ ప్రశంసలు

**సినిమా డెస్క్, నమస్తే తెలంగాణ:** ఆసు యంత్రానికి రూపకల్పన చేసి.. చేనేతరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన పద్మశ్రీ చింతకింది మల్లేశం జీవితకథ ఆధారంగా రూపొందించిన 'మల్లేశం' చిత్రానికి ప్రభుత్వం తరపున సహకారం అందించడానికి కృషిచేస్తానని టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి, సినిమాటోగ్రఫీశాఖ మంత్రితో చర్చించి.. పన్ను మినహాయింపు లభించేలా చూస్తానన్నారు. ఈ నెల 21వ తేదీన విడుదలచేయనున్న నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని రామానాయుడు ప్రివ్యూ థియేటర్‌లో కేటీఆర్ ప్రత్యేకంగా వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవీయ స్పృహతో సమస్త ఉద్వేగాలను హృద్యంగా ఒడిసిపట్టి మల్లేశం చిత్రాన్ని అద్భుతంగా రూపొందించారని చిత్ర బృందాన్ని అభినందించారు. 'ఆ చల్లని సముద్రగర్భం దాచిన బడబానలమెంతో.. ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో.. గాయపడిన కవి గుండెలలో రాయబడని కావ్యాలెన్నో..' అనే కవితాపంక్తులు ఈ సినిమాలోని భావోద్వేగాలను, ఉద్వేగభరితఘట్టాలను, ఓ సామాన్యుడి స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని మానవీయ కోణంలో ఆవిష్కరించాయని కొనియాడారు. చేనేతరంగం దేశవ్యాప్తంగా మరుగునపడిపోతున్న తరుణంలో చేనేత కళాకారుల నైపుణ్యానికి పెద్దపీట వేస్తూ వారి కష్టనష్టాలను ఈ సినిమాలో చూపించడం అభినందనీయమన్నారు.

### ప్రతి తల్లికి స్ఫూర్తినిచ్చే చిత్రం

నవీన ఆవిష్కరణ చేయాలంటే ఓ వ్యక్తికి ఎదురైన అవరోధాలు, వాటిని అధిగమించి ఎలా విజయం సాధించాడనే అంశాన్ని మల్లేశం సినిమాలో సందేశాత్మకంగా దృశ్యమానం చేశారని కేటీఆర్ ప్రశంసించారు. ఈ సినిమాలో 'నెస్సెస్సిటీ ఈజ్ ది మదర్ ఆఫ్ ఇన్వెన్షన్' (అవసరమే ఆవిష్కరణకు ఆద్యం) అనే సామెతను తిరగరాసి.. 'మదర్ ఈజ్ ది నెస్సెస్సిటీ ఆఫ్ ఇన్వెన్షన్' అని చూపించారని కొనియాడారు. ఎలాంటి భాషా పరిజ్ఞానం, విషయ పరిజ్ఞానం లేకపోయినా.. తల్లి కష్టాలను చూసి చలించిన మల్లేశం ఎంతో శోధనతో, పట్టుదలతో ఆసు యంత్రాన్ని కనిపెట్టాడన్నారు. ఇది ప్రతి తల్లికి స్ఫూర్తినిచ్చే చిత్రమని.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ ఆవిష్కర్తలకు, అజ్ఞాతసూర్యులకు ప్రేరణనిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదనే అంశాన్ని బలంగా చెప్పారని అభినందించారు. ఎంతో ప్రతిభావంతుడైన రచయిత పెద్దింటి అశోక్‌కుమార్.. తెలంగాణ యాసలోని మాధుర్యాన్ని ఈ సినిమాలో అద్భుతంగా ఆవిష్కరించారని ప్రశంసించారు.

### చేనేత కళాకారులకు ప్రోత్సాహం అందించాలి

దేశంలో ఎక్కడా లేని విధంగా గత ఐదేండ్లలో చేనేత కళాకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. చింతకింది మల్లేశం కొత్త యూనిట్ పెట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే రూ.కోటి ఆర్థిక సహాయం అందజేసిందని గుర్తుచేశారు. చేనేత, జౌళిశాఖకు కేవలం రూ.70 కోట్లు ఉన్న బడ్జెట్‌ను రూ.1270 కోట్లకు పెంచామని.. సీఎం కేసీఆర్ కృషివల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. చేనేత ప్రచారాన్ని చాలామంది ఓ చారిటీ కార్యక్రమంలా చూస్తున్నారని.. ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించాలన్న కార్యక్రమం కొంత సఫలమైందని.. చేనేత కళాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రముఖ దర్శక నిర్మాత బీ నర్సింగరావు మాట్లాడుతూ.. సహజత్వానికి పెద్దపీట వేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత డీ సురేశ్‌బాబు, చిత్ర దర్శకుడు రాజ్ ఆర్, కథానాయకుడు ప్రియదర్శి, కథానాయిక అనన్య, రచయిత పెద్దింటి అశోక్‌కుమార్, ప్రొడక్షన్ డిజైనర్ లక్ష్మణ్ ఏలెతో పాటు చిత్రబృందమంతా పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఎదగాలి

- కల్తీలేని ఆహారాల కోసం ఆహార శుద్ధి కేంద్రాలు
- మహిళా సంఘాలకు ఐదేండ్లలో రూ.27,092 కోట్ల రుణాలు
- రైతులకు సకాలంలో రుణాలిచ్చి బ్యాంకులు ఆదుకోవాలి
- సెర్ప్ వార్షిక రుణ ప్రణాళిక విడుదలలో మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని మహిళా సంఘాలు రుణాలు తీసుకోవడం, వాటిని వినియోగించుకుని ఆర్థిక ప్రగతి సాధించడంలో దేశవ్యాప్త కీర్తికెక్కాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో ఆర్థికంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ వార్షిక రుణప్రణాళికను శనివారం టూరిజం ప్లాజాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్యాంకర్లు, జిల్లాలవారీగా అందించిన రుణప్రణాళిక లక్ష్యాలను మంత్రి వివరించారు. మహిళా సంఘాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6 వేల కోట్లు రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకొన్నామన్నారు. సంఘాలు తాము తీసుకొన్న రుణాల్లో 75 శాతం తగ్గకుండా ఆదాయాభివృద్ధికి వినియోగించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కల్తీలేని ఆహార వస్తువులను అందించేందుకు సీఎం కేసీఆర్ ఆహారశుద్ధి కేంద్రాల ఏర్పాటుకు హామీఇచ్చిన మేరకు ప్రతి నియోజకవర్గంలో యూనిట్లు ఏర్పాటుకావాలని సూచించారు. సేంద్రియ కూరగాయల సాగు, అమ్మకం వంటివి కూడా చేపట్టడం ద్వారా ఆర్థికంగా బలపడాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి బ్యాంకుల ద్వారా రూ.27,092 కోట్లను ఎస్‌హెచ్‌జీలకు రుణాలుగా పంపిణీ చేసినట్టు తెలిపారు.



సెర్ప్ ఉద్యోగికి ట్యాబ్ బహూకరిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

### వడ్డీలేని రుణాలు

వడ్డీభారం నుంచి ఉపశమనం కలిగించేందుకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని, దీనిలో భాగంగా గతేడాది రూ.1,600 కోట్ల వడ్డీ చెల్లించామని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. గతేడాది రూ.2,184 కోట్ల రుణాలను వడ్డీలేని రుణాలుగా ఇచ్చినట్టు చెప్పారు. జూన్‌నుంచి సెప్టెంబర్ వరకు రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చి ఆదుకోవాలని సూచించారు. అనంతరం సెర్ప్ సిబ్బందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, సెర్ప్ సీఈవో పౌసుమీబసు, నాబార్డు సీజీఎం విజయ్‌కుమార్, ఎస్సెల్‌బీసీ చీఫ్ ఓపీ మిశ్రా, ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ సుబ్రతాదాస్ పాల్గొన్నారు.

### మహిళా సంఘాల రుణ లక్ష్యం 6,584 కోట్లు

**రాష్ట్రంలోని** మహిళా సంఘాలకు ఈ ఏడాది రూ.6,584.13 కోట్లు రుణాలుగా ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధంచేశారు. హోటల్ హరితప్లాజాలో జరిగిన సమావేశంలో వార్షిక నివేదికను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివేదికను విడుదల చేశారు. నాలుగు విడుతల్లో 26 బ్యాంకుల ద్వారా 3,44,353 మహిళా సంఘాలకు ఈ రుణాలివ్వనున్నారు. ఈ ఏడాది కొత్తగా ఏర్పాటైన 12,025 సంఘాలకు రూ.50 వేల చొప్పున రూ.120.25 కోట్ల రుణాలిచ్చేందుకు ప్రణాళిక సిద్ధంచేశారు. మరోవైపు గత ఏడాది ఇచ్చిన రుణాల్లో 28.7 శాతం సొమ్మును మహిళా సంఘాల సభ్యులు వ్యవసాయ రంగానికి వినియోగించినట్టు బ్యాంకుల వార్షిక ప్రగతిలో పేర్కొన్నారు. రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లించిన 3,32,328 సంఘాలకు రూ.6,468.88 కోట్ల రుణాలు ఇచ్చేలా టార్గెట్ పెట్టుకొన్నారు. మహిళా సంఘాలు తీసుకొన్న రుణాలను వ్యవసాయ పనులకు వెచ్చించడం మరో రికార్డుగా నిలిచింది. సెర్ప్ నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. తొలి ఏడాది వ్యవసాయ పనుల కోసం రూ.1,561.86 కోట్లు వినియోగించగా.. గత ఆర్థిక సంవత్సరంలో 28.7 శాతం అనగా రూ.807.49 కోట్లు ఖర్చుపెట్టారు. తీసుకున్న రుణాలను క్రమంతప్పకుండా చెల్లించడంలో రాష్ట్రంలోని మహిళా సంఘాలు ముందున్నాయి. 98.7 శాతం రుణాల తిరిగి చెల్లింపులు జరుగుతున్నాయి. గడువు మీరిన ఒకట్రెండురోజుల తర్వాత మిగిలిన కొద్ది శాతం వాయిదాలు కూడా చెల్లిస్తున్నారు.

# వైద్యకళాశాలల్లో ప్రవేశాలకు త్వరలో నోటిఫికేషన్

- నీట్‌లో వెయ్యి ర్యాంకుల్లోపు 43 మంది తెలంగాణవారే
- కాళోజీ వర్సిటీ వీసీ కరుణాకర్

**పోచమ్మమైదాన్ (వరంగల్ అర్బన్):** రాష్ట్రంలోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో ప్రవేశాలకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని వరంగల్ కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే యూనివర్సిటీ తరపున విద్యార్థుల జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ రిజర్వ్‌డ్ కోటా కింద ఆంధ్రప్రాంత విద్యార్థులు అర్హులు కావడం వల్ల ప్రస్తుత జాబితాలో వారిని చేర్చుతామని పేర్కొన్నారు. దీంతో ర్యాంకుల్లో మార్పు వస్తుందని, ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అనంతరం పూర్తిస్థాయి మెరిట్ జాబితా ప్రకటిస్తామని వెల్లడించారు. నీట్-2019 ఫలితాల్లో ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారని, నిరుడితో పోలిస్తే మార్కుల శాతంతోపాటు క్వాలిఫైడ్ విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్ రాసిన తెలంగాణ అభ్యర్థుల మార్కుల వివరాలను ఆయన వెల్లడించారు. మొదటి వెయ్యి ర్యాంకులోపు 43 మంది విద్యార్థులు తెలంగాణవారే ఉన్నారని తెలిపారు. రెండువేల ర్యాంకులోపు 69 మంది, ఐదువేల ర్యాంకులోపు 149 మంది, 10 వేల ర్యాంకులోపు 289 మంది, 20 వేల ర్యాంకులోపు 600 మంది, 25 వేల ర్యాంకులోపు 793 మంది, 30 వేల ర్యాంకులోపు 967 మంది, 35 వేల ర్యాంకులోపు 1,148 మంది, 40 వేల ర్యాంకు లోపు 1,331 మంది తెలంగాణ రాష్ట్రానికి చెందినవారున్నారని వివరించారు.

### ముహూర్తం



సూర్యోదయం: 5.46 గంటలకు



సూర్యాస్తమయం: 6.48 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం చతుర్దశి మధ్యాహ్నం 2.04 వరకు, తదుపరి పూర్ణిమ, నక్షత్రం: అనురాధ ఉదయం 10.08 వరకు, తదుపరి జ్యేష్ఠ, అమృత ఘడియలు: లేవు, రాహుకాలం: సాయంత్రం 5.10 నుంచి 6.48 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 5.04 నుంచి 5.56 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 3.52 నుంచి 5.28 వరకు.

### లోకం పోకడ




అడిగినంత సుంకం చెల్లించాల్సిందే.. లేకుంటే, మీ పప్పులు మా దగ్గర ఉడకవ్ మిస్టర్ ట్రంప్!

# వాట్సాప్‌లో వదంతులు

- ఫేక్ మెసేజ్‌లతో భయాందోళనలు
- మార్ఫింగ్ ఫొటోలతో ఆకతాయిల ఆటలు
- కిడ్నాప్‌గ్యాంగ్‌లు, నరహంతకులు వచ్చారంటూ అభూతకల్పనలు
- అసత్యాలు ప్రచారంచేస్తే కఠినచర్యలు: ట్విట్టర్‌లో డీజీపీ హెచ్చరిక

### కిడ్నాప్‌ల వదంతులను నమ్మొద్దు: డీజీపీ మహేందర్‌రెడ్డి ట్వీట్

**కిడ్నాప్‌లపై** వదంతులను నమ్మొద్దని.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో అదుపులో ఉన్నాయని డీజీపీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోకి కిడ్నాపర్లు, హంతకముఠాలు చొరబడ్డట్టు వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో వస్తున్న ఫొటోలు, వీడియోలు అవాస్తవమని స్పష్టంచేశారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్‌చేశారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా 100కు ఫోన్ చేయవచ్చని.. లేదంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలని సూచించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని.. ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, తప్పుడు వార్తలు ప్రచారంచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో ఏదైనా వార్త వచ్చినప్పుడు నిర్ధారించుకున్నాకే ఫార్వర్డ్‌చేయాలని కోరారు.



హర్యానాలో కట్నం వేధింపుల్లో గాయపడిన మహిళ (అసలు ఫొటో)

హైదరాబాద్ పాతబస్తీలో జైశ్రీరాం అన్నందుకు ముస్లింలు దాడిచేశారని సృష్టించిన ఫొటో (నకిలీ)

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తున్న ఫేక్‌మెసేజ్‌లు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయి. మార్ఫింగ్ ఫొటోలతో ఆకతాయిలు పెడుతున్న పోస్ట్‌లు అదంతా నిజమేనేమోనన్న భ్రాంతిని కలుగజేస్తున్నాయి. కిడ్నాప్ గ్యాంగ్‌లు, నరహంతకముఠాలు రాష్ట్రంలో చొరబడ్డాయంటూ సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారం అబద్ధమని.. అలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నవారిపై కఠినచర్యలు తప్పవని డీజీపీ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. 'ఒడిశా నుంచి ఈ రోజే అందిన సమాచారం.. బీహార్ నుంచి జార్ఖండ్ మధ్యలో బిచ్చగాళ్ల వేషంలో 500 మంది బయలుదేరారు.. ఒంటరిగా దొరికినవాళ్లను చంపి కిడ్నీల దందాలకు సరఫరాచేస్తున్నారు. వీరిలో ఏడుగురు పట్టుబడ్డారు. వాళ్లను విచారిస్తే.. 500 మంది ముఠా ఉన్నట్టు ఒప్పుకున్నారు. ఎంతవీలైతే అంతమందికి ఈ మెసేజ్‌ను వాట్సాప్ ద్వారా చేరవేయగలరు'- ఇది శనివారం వాట్సాప్‌లో వైరల్‌గా మారిన మెసేజ్. వాస్తవానికి ఇలాంటి ముఠాలేవీ లేవు. ఎవరో ఆకతాయిలు సృష్టించిన ఈ సందేశం ఇప్పుడు ఎంతోమందిని కలవరానికి గురిచేస్తున్నది. పిచ్చివాళ్లు, బిచ్చగాళ్లపై అనుమానంతో దాడులుచేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వీటిని సీరియస్‌గా తీసుకున్న పోలీస్‌శాఖ ఇలాంటి వదంతులు వ్యాప్తిచేసేవారిపై దృష్టిపెట్టింది.

### తప్పుడు పోస్టులతో రాజకీయాలు

ఎక్కడో జరిగిన ఘటనలను మనదగ్గరే జరిగినట్టు మార్ఫింగ్‌చేసి జనంపైకి కొందరు వదులుతున్నారు. ప్రభుత్వాన్ని, పోలీసులను బద్నాంచేయాలనే ఇలా చేస్తున్నారన్న చర్చ సోషల్‌మీడియాలో జోరుగా జరుగుతున్నది. తాజా ఉదాహరణ చూస్తే.. హర్యానాలో అత్తింటి వేధింపులతో గాయపడిన మహిళ ఫొటోలను మార్ఫింగ్‌చేసి, పాతబస్తీలో జైశ్రీరాం అన్నందుకు ఒక యువతిపై ముస్లిం యువకులు దాడిచేశారంటూ తెలంగాణ ఆంధ్ర ట్రెండింగ్ అప్‌డేట్స్ అనే ఫేస్‌బుక్ పేజ్‌లో పెట్టిన పోస్టుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### పెరిగిన సోషల్ మీడియా వాడకంతోనూ అనర్థాలు

తప్పుడు వార్తలు ప్రచారం కావడానికి ఒకరకంగా టెక్నాలజీ కూడా కారణమవుతున్నది. వాట్సాప్ చాటింగ్‌లు, ఫేస్‌బుక్ పోస్టింగ్‌లు, లైక్‌లు, కామెంట్లు రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. తమకు వచ్చిన పోస్టింగ్‌ల్లో ఏది నిజం.. ఏది తప్పు అన్నది నిర్ధారించకుండానే ఫార్వర్డ్ చేస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నది. దొంగలు, కిడ్నాపర్లు, హంతకముఠాలు వంటి మెసేజ్‌లు చూసిన వెంటనే వాటిని ఫార్వర్డ్ చేస్తుండటంతో అవి వైరల్‌గా మారుతున్నాయి. ఆరునెలల క్రితం కూడా ఇదే తరహా మెసేజ్‌లు హల్‌చల్‌చేశాయి. కొత్తవాళ్లు కనిపిస్తే దాడులు చేసిన ఘటనలు నమోదయ్యాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఫేక్ వార్తలను నమ్మవద్దని, ఏదైనా అనుమానాలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్

- గెజిట్ నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రేపటినుంచి అమల్లోకి కొత్త సెక్షన్లు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్‌ను కల్పించింది. ఈ మేరకు శనివారం రాత్రి గెజిట్ విడుదల చేసింది. ఇది సోమవారం నుంచి అమల్లోకి రానున్నది. కొత్త చట్టం అమల్లోకి వచ్చినా.. సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్‌పై ఇటీవలి వరకు నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ చట్టం- 2018లో చెక్‌పవర్‌కు సంబంధించిన సెక్షన్లను నోటిఫై చేస్తూ, కొన్ని సెక్షన్లను చేర్చి ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. చట్టంలోని 6(10), 34, 37(6), 43(10), 47(4), 70(4), 113(4), 114(2), 141 సెక్షన్లపై నోటిఫై చేస్తూ గెజిట్ ఇచ్చింది. దీని ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయిం ట్ చెక్ పవర్‌ను కల్పించినట్టు సర్కారు తెలిపింది. గ్రామపంచాయతీల్లో ఆడిటింగ్ బాధ్యతలను సర్పంచ్‌తోపాటు పంచాయతీ కార్యదర్శులకు అప్పగించింది. కొత్త చట్టం ప్రకారం గ్రామ సభ కోసం కోరం, సమావేశాలపై నిర్ణయాలతోపాటు పలు అంశాలను పేర్కొంటూ గెజిట్ విడుదల చేసింది. ఈ కొత్త సెక్షన్లన్నీ సోమవారం (ఈ నెల 17వ తేదీ ) నుంచి అమల్లోకి వస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.



శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

# గురుకుల విద్యతో బడుగుల ప్రగతి

మూడోపేజీ తరువాయి...

వాటి సంఖ్య 281కి పెరిగిందని వివరించారు. నాడు విద్యార్థుల సంఖ్య 8,282 మంది మాత్రమే ఉండగా నేడు 91,680 మందికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా, వారిని విద్యాపరంగా ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. సమావేశంలో బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, అడిషనల్ సెక్రటరీ సైదా, బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శి మల్లయ్య బట్టు తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంఘాల హర్షం

బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఒకేసారి 119 బీసీ గురుకులాలు ప్రారంభిస్తుండటం పట్ల ఎనిమిది బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేశారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో బీసీ గురుకులాలు ప్రథమస్థానంలో నిలిచాయని, మరింత దృష్టిసారించి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలపాలని కోరారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపినవారిలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎంబీసీ సంఘం అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కనకల శ్యాంనంద, యూనివర్సిటీ విద్యార్థి ఫోరం అధ్యక్షుడు లింగంగౌడ్, బీసీ ప్రజాసేన అధ్యక్షుడు సింగం నగేశ్, బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈ నిరంజన్, బీసీ రచయితల సంఘం అధ్యక్షుడు బైరు శేఖర్, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సీ లక్ష్మి ఉన్నారు.

# రెండ్రోజులు వడగాడ్పులు

- రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండల తీవ్రత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతున్నది. చాలాచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగానే నమోదవుతున్నాయి. ఉత్తర, తూర్పు తెలంగాణలో రెండ్రోజులు వడగాడ్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు చెప్పారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని చాలాచోట్ల వడగాడ్పులు వీయొచ్చని పేర్కొన్నారు. కోస్తాంధ్ర తీరానికి దగ్గరలో పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, నాలుగైదు రోజుల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని చెప్పారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల మూడ్రోజుల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురువొచ్చని వెల్లడించారు. శనివారం పగటి ఉష్ణోగ్రతలు కొన్నిచోట్ల సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలో అత్యధికంగా 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, ఆదిలాబాద్‌లో 42.9 డిగ్రీలు, మహబూబాబాద్‌లో 42.8 డిగ్రీలు, కరీంనగర్‌లో 42.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 38.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం రాష్ట్రంలో వడదెబ్బతో ఏడుగురు మృతిచెందారు.

### గ్రేటర్ హైదరాబాద్‌లో ఐదారురోజుల్లో వానలు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షాలు కురువడానికి మరో ఐదు లేదా ఆరురోజులు పట్టొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. తుఫాను ప్రభావంతో గాలిలో తేమ అరేబియా వైపు వెళ్లడంతో రుతుపవనాల కదలికలో మందగమనం ఏర్పడిందని చెప్పారు. ఈ నెల 20 తర్వాతే నగరంలో నైరుతి వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు. మరోవైపు గాలిలో తేమ తగ్గడంతో ఎండ తీవ్రత లేనప్పటికీ ఉక్కపోత ఏర్పడుతున్నది. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 38.4డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలు, గాలిలో తేమ 29 శాతంగా నమోదైందని అధికారులు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ

# ధర్మగంట

మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిన చిరునామాలు

ధర్మగంట
నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9
రోడ్డు నంబర్ 10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
పై అడ్రస్‌కు పోస్టుద్వారా పంపించండి.

Whatsapp No.
9346979997

dharmaganta@ntnews.com
అడ్రస్‌కు ఈ-మెయిల్ చేయండి.

స్థానిక నమస్తే తెలంగాణ కార్యాలయంలో వివరాలు అందించండి.

/NTDAILYONLINE




# హక్కున్నా విరాసత్ చేస్తలేరు

- భర్త కష్టార్జితాన్ని భార్యకు కాకుండా చేస్తున్నారు
- మామ మాయాజాలం.. కోడలికి శాపం
- ధర్మగంటను ఆశ్రయించిన వరంగల్ అర్బన్ జిల్లా రెవెన్యూ బాధితురాలు

**వరంగల్ ప్రధాన ప్రతినిధి-నమస్తే తెలంగాణ:** వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తికి చెందిన బిట్ల పద్మకు ఆమె భర్త కొన్న భూమిని విరాసత్ చేయడానికి రెవెన్యూ అధికారులు మూడేండ్ల నుంచి ముప్పుతిప్పలు పెడ్తున్నారు. తన మామ(లింగయ్య) మాట విని తన భూమిని తనకు కాకుండా చేస్తున్నారని పద్మ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వరంగల్ అర్బన్ జిల్లా ఎల్కతుర్తి మండలం శివారులోని సర్వే నంబర్ 725/1లో 1.14 ఎకరాలు, 725/సీలో 1.14 ఎకరాలు, 725/ఈ లో మూడు గుంటలు, 725/ఎఫ్‌లో మూడు గుంటలు, 725/జీ లో 0.27 గుంటలు, 725/బీ లో 0.27 గుంటలు, సర్వే నంబర్ 725/డీ1/ఎలో మూడు గుంటలు చొప్పున మొత్తం 4.11 ఎకరాల వ్యవసాయభూమిని ఎల్కతుర్తికి చెందిన బిట్ల వెంకటేశర్లు కొనుగోలు (రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబర్ 1411/2015, తేదీ 1-2-2015, 4729/2015 తేదీ: 22-09-2015) చేశారు. ఆ తరువాత రెవెన్యూ అధికారులు అన్నీ సక్రమంగా ఉన్నాయని పట్టాదారు పాస్‌పుస్తకం నంబర్ 571847, పట్టానంబర్ 1759 జారీచేశారు. బిట్ల వెంకటేశ్వర్లు జూలై 1, 2016లో విద్యుదాఘాతంతో మరణించారు. అనంతరం ఆయన భార్య బిట్ల పద్మ తన భర్త కొన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ ఎల్కతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొన్నది. 2017 నుంచి తాసిల్దార్ చుట్టూ తిరుగుతున్నా అధికారులు పనిచేయడంలేదని ఆమె వాపోతున్నారు. పసివాళ్లయిన తన ఇద్దరు పిల్లలకోసమైనా భూమి ఇప్పించాలని వేడుకొంటున్నారు.



పాత పాస్ పుస్తకంతో బాధితురాలు పద్మ, ఆమె ఇద్దరు పిల్లలు

### మూడేండ్లుగా తిప్పుతున్నారు

నవంబర్ 19, 2009న మా పెండ్లి జరిగింది. ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేసే నా భర్త (వెంకటేశ్వర్లు) విద్యుత్‌షాక్‌కు గురై చనిపోయారు. మా పెండ్లయిన ఆరేండ్లకు ఈ భూమిని కొన్నం. రిజిస్ట్రేషన్ పూర్తికాగానే ఎల్కతుర్తి తాసిల్దార్ పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీచేశారు. నా భర్త ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తున్న క్రమంలో అసహజ మరణం చెందడంతో ఎల్ఐసీ నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వచ్చినా నాకు కాకుండా చేశారు. తీరా నా భర్త పేర అదీ తన కష్టార్జితంతో కొనుగోలు చేసిన భూమిని నా ఇద్దరు పిల్లల మొహం చూసైనా విరాసత్ చేయాలని కోరుతుంటే అధికారులు తిప్పుకుంటున్నారే కానీ చేయట్లేదు. నీ పిల్లలు మైనర్లు కాబట్టి వారి పేరునచేయడానికి ఒప్పుకోబోమని రెవెన్యూ అధికారులు చెప్పారు. కనీసం వారిపేరుతో చేస్తూ నన్ను గార్డియన్‌గా పెట్టి చేయమన్నా చేయడంలేదు. భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఇద్దరు పిల్లలతో ఎల్కతుర్తి కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో అప్పటి జిల్లా కలెక్టర్ అమ్రపాలికి మొరపెట్టుకుంటే అన్ని రికార్డులు పరిశీలించి పద్మ పేరుమీద విరాసత్‌చేయాలని ఆమె స్వయంగా తాసిల్దార్ మల్లేశం (ఇటీవలే రిటయ్యారు)ను కలెక్టరేట్‌కు పిలిపించి హెచ్చరిస్తే 'తప్పకుండా చేస్తాను' అని ఆమె ముందు చెప్పి.. ఆ తర్వాత కలెక్టరే చేసిస్తారు పో అంటూ నాపై కోపానికి వచ్చాడు. తర్వాత ఆర్డీవో వెంకారెడ్డి సారు దగ్గరికి వెళితే ఆయన కూడా 'మీకు న్యాయంగా రావాల్సిన భూమే. నేను చేయిస్తా.. అని చెప్పినా తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఒకరిద్దరు అధికారులు మా మామ (బిట్ల లింగయ్య) మాటలు విని, నాకు చేయకుండా చేస్తున్నారు. చిన్నతనంలో పెండ్లి అయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి కనీసం మంచి విద్యాబుద్ధులు అయినా చెప్పించాలని ఎంత ప్రాధేయపడినా నా సమస్య పరిష్కారం కావడంలేదు. ఇప్పటికి మూడేండ్లు అవుతుంది. అన్నీ సక్రమంగా ఉన్నా, నిజమైన హక్కుదారులం మేమే అయినా రెవెన్యూ అధికారులు మాత్రం మా మొర ఆలకించడంలేదు.. మా మామ సన్నిహితుడైన బొల్లు శ్రీనివాస్ పేరుతో లీగల్ నోటీస్ పంపించారు. బొల్లు శ్రీనివాస్ దగ్గర నా భర్త (వెంకటేశ్వర్లు) అప్పు తీసుకున్నాడని ఓ ప్రామిసరీ నోటు సృష్టించారు. ఆ ప్రామిసరీ నోటు మీదున్న సంతకం నా భర్తది కానే కాదు. దొంగ సంతకం పెట్టించి ఆ భూమిని కాజేయాలని చూస్తున్నారు. మరోవైపు ఎల్కతుర్తి తాసిల్దార్ 'నీ పేరు మీద పట్టా చేయను. మీ మామ పేరుమీద చేస్తాను. అవసరం అయితే కోర్టు కేసు కూడా తీసి వేయిస్తాను' అని బెదిరించారు. అందరూ కూడ బలుక్కొని నా భర్త కష్టార్జితాన్ని, నా పిల్లల భవిష్యత్‌ను నా నుంచి దూరం చేయడానికి కుట్ర పన్నారని అర్థమయింది. నా మొహం చూడకపోయినా ఫర్వాలేదు కానీ నా పిల్లల మొహం చూసైనా (కన్నీళ్లు తుడుచుకుంటూ) మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నా.

**- బిట్ల పద్మ , ఎల్కతుర్తి**

### సమస్యల్లేని భూమిని ఆన్‌లైన్‌లో నమోదుచేశాం

బిట్ల పద్మ, ఆమె మామ లింగయ్య, మరో వ్యక్తి మధ్య భూ తగాదా కేసు కోర్టులో నడుస్తున్నది. ఎలాంటి సమస్యలేని సర్వే నంబర్ 725/ఇ లో 3 గుంటలు, 725/బీ1లో 27 గుంటల భూమికి గతంలో ఉన్న తాసిల్దార్ ప్రొసీడింగ్ ఇవ్వగా, ఇటీవలే ఆన్‌లైన్‌లో సైతం పద్మ పేరిట ఆ భూమిని నమోదుచేశాం. కోర్టులో కేసు ఉన్న కారణంతోనే మేము మిగతా భూమి విషయంలో జోక్యం చేసుకోవడం లేదు.

**- వెంకటరమణ, తాసిల్దార్, ఎల్కతుర్తి**

## తిరిగి తిరిగి విసిగిపోయా



మాది మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామం. వారసత్వంగా వచ్చిన 1.30 ఎకరాల భూమిని మా అన్న, నేను పంచుకున్నాం. భూరికార్డుల ప్రక్షాళన తర్వాత అధికారులు ఎకరానికి మాత్రమే కొత్త పాస్‌పుస్తకం ఇచ్చారు. మిగిలిన 30 గుంటలకు ఎందుకు పట్టా ఇవ్వలేదని వీఆర్వోను అడిగితే కంప్యూటర్‌లో తప్పుగా నమోదైందని, నెల రోజుల్లో సరిచేస్తామని చెప్పి ఏడాది గడుస్తున్నది. వీఆర్వో చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయాం.

**- మార్గం గంగరాజు, కల్వల**

## దొంగపట్టా నిజమే

- తల్లిదండ్రుల భూమిని కాజేసిన కొడుకు
- ఎమ్మార్వై విచారణలో తేలిన నిజం
- 'కన్నవారి భూమిని కాజేశాడు' కథనానికి స్పందన



కల్వకోలు గ్రామపంచాయతీలో విచారణ జరుపుతున్న ఎమ్మార్వై బలరాంనాయక్

**కొల్లాపూర్, నమస్తే తెలంగాణ:** 'కన్నవారి భూమిని కాజేశాడు' శీర్షికతో శనివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. శనివారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాంనాయక్ కల్వకోలు గ్రామానికి వచ్చి విచారణచేశారు. ఎమ్మార్వై సూచనమేరకు గ్రామ సేవకులు.. బాధిత రైతు కుటుంబీకులు, ఆక్రమణదారుడితోపాటు ఆ వ్యవసాయ పొలాల సరిహద్దులో ఉన్న రైతులను గ్రామపంచాయతీలో నిర్వహించిన విచారణకు తీసుకొచ్చారు. బాధితురాలైన గడ్డమీది బిచ్చమ్మ పేరు మీద పట్టా ఉన్న భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాన్ని ఎమ్మార్వై బలరాంనాయక్ పరిశీలించారు. ఈ సర్వే నంబర్ 155లో 5.14 ఎకరాల భూమి విస్తీర్ణానికి 2.27 ఎకరాల భూమిని అందులో నుంచి ఆమె పెద్దకొడుకు గడ్డమీది కుర్మయ్య దొంగ పట్టాచేసుకున్నాడని విచారణలో తేల్చారు. సదరు భూమిలో కాస్తులో ఎవరున్నారని పక్క పొలం రైతు బాలస్వామిని అడిగితే బిచ్చమ్మనే ఉన్నట్టు చెప్పారు. కుర్మయ్య తండ్రి గడ్డమీది కృష్ణయ్యకు చెందిన సర్వే నంబర్ 71లో 13 గుంటలు, మరో సర్వే నంబర్ 88 లో 12 గుంటల భూమిని కూడా పెద్ద కొడుకు కుర్మయ్య దొంగపట్టా చేసుకున్నట్టు విచారణలో తేలింది. తోబుట్టువులైన చెన్నమ్మ, ఎల్లమ్మకు సర్వే నంబర్ 93లో 2.15 ఎకరాల భూమి ఉండగా, అందులో నుంచి 1.15 ఎకరాల భూమిని కూడా కుర్మయ్య దొంగతనంగా పట్టా చేసుకున్నట్టు ఎమ్మార్వై బలరాంనాయక్ గ్రామస్థుల సమక్షంలో ప్రకటించారు. గడ్డమీది కుర్మయ్య.. తన కుటుంబ సభ్యులకు చెందిన 4.27 ఎకరాల భూమిని అక్రమంగా పట్టాచేసుకొన్నట్టు తెలిపారు. విచారణ నివేదికను తాసిల్దార్‌కు అందజేయనున్నట్టు ఎమ్మార్వై చెప్పారు. ఈ విచారణలో గ్రామపెద్దలు గొల్ల వెంకటస్వామి యాదవ్, జంపయ్య, గిరిప్రసాద్, పూజారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్‌బుక్ ఇస్తలేరు

ధర్మగంటను ఆశ్రయించిన నిజామాబాద్ జిల్లా మాదాపూర్ రైతు

**మాక్లూర్:** మాదాపూర్ గ్రామానికి చెందిన మేము ముగ్గురు అన్నదమ్ములం. నాతోపాటు, మా అన్న కొడుకు రాంచందర్‌రావు, మరో సోదరుడు సత్యనారాయణరావుకు కలిపి 658 సర్వే నంబర్‌లో 5.10 ఎకరాల భూమి ఉంటే.. ముగ్గురం 1.30 చొప్పున సమానంగా పంచుకొన్నం. మా అన్న కొడుకు రాంచందర్‌రావు భూమికి పట్టా ఇచ్చిన అధికారులు.. నా భూమిని మరో రైతు పేరిట ఎక్కించిండ్రు. అతనికి రైతుబంధు చెక్ కూడా ఇచ్చిండ్రు. విషయం తెలుసుకొని స్థానిక వీఆర్వోను కలిసి ఫిర్యాదు చేశాను. రెండు పేర్లూ ఒకటిగా ఉండటంతో పొరపాటు జరిగిందని, రికార్డుల్లో నుంచి ఆ రైతు పేరును తొలిగించారు. అతనికి ఇచ్చిన రైతుబంధును కూడా వెనక్కి తీసుకొని నాకు ఇప్పించారు. ఆ తర్వాత నా భూమిని నా పేరిట మళ్లీ రికార్డుల్లోకి ఎక్కించి కొత్త పట్టాదారు పాస్‌బుక్ ఇప్పించాలని ఎన్నిసార్లు తిరిగినా చేయటం లేదు. పైగా 'గిఫ్టు' ఇస్తేనే పనవుతుందని వీఆర్వో మొహమాటం లేకుండా చెప్తున్నారు. గిఫ్టు ఇస్తానని చెప్పినా పనిచేయడంలేదు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నా.



**- అల్వాల్ నర్సింగ్‌రావు, రైతు, మాదాపూర్ గ్రామం, నిజామాబాద్ జిల్లా**

### గిఫ్టులు, డబ్బులు అడుగలేదు

ఆల్వాల్ నర్సింగ్‌రావుకు 658 సర్వే నంబర్‌లో 1.30 ఎకరాలు ఉన్నది వాస్తవమే. గతంలో తప్పిదంతో ఆయన భూమి వేరే రైతు పేరు మీదికి మార్పిడిచేశారు.ఆయన ఫిర్యాదు మేరకు పొరపాటు తెలుసుకొని దాన్ని వేరే రైతు పాస్‌బుక్‌లోనుంచి తొలిగించి. రైతుబందు డబ్బులు కూడా ఇప్పించాను. కొత్త పాస్‌బుక్‌కు సంబంధించి డిజిటల్ సంతకంతోపాటు, సాంకేతిక లోపం వల్ల ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. త్వరలోనే ఆయన పేరు మీద నమోదుచేసి కొత్త పాస్‌బుక్ ఇస్తాం. గిఫ్టులు కానీ, డబ్బులు గానీ అడగలేదు. అది అవాస్తవం. సాంకేతిక కారణాలు ఆన్‌లైన్ వల్లన ఆలస్యం జరిగింది.

**- ఆజయ్, వీఆర్వో మాదాపూర్**

# ఖాతా నంబర్ సరిచేస్తలేరు

- ఏడాదిగా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్న
- జనగామ జిల్లా పల్లగుట్టవాసి ఏసిరెడ్డి రాంరెడ్డి ఆవేదన



**చిలుపూర్:** పట్టాదారు పాస్‌పుస్తకంలో ఖాతా నంబర్ సరిచేయాలని రెవెన్యూ అధికారుల చుట్టూ ఏడాదిగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా చిలుపూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన రైతు ఏసిరెడ్డి రాంరెడ్డి ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వారుచేసిన తప్పిదాన్నే సరిచేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రైతుబంధు సాయం అందడం లేదని వాపోయారు. అధికారులు పట్టించుకోకపోవడంతో చివరకు 'ధర్మగంట'ను ఆశ్రయించి తన గోడును వెళ్లబోసుకున్నారు. పల్లగుట్టకు చెందిన ఏసిరెడ్డి రాంరెడ్డి వ్యవసాయం చేసుకొని జీవిస్తుంటారు. ఊరిలో సరైన ఉపాధి లేకపోవడంతో అతని కుమారుడు వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉంటున్నారు. రాంరెడ్డికి పల్లగుట్ట శివారులో సర్వే నంబర్లు 475/ఈలో 37 గుంటలు, 476లో 2.22 ఎకరాలు మొత్తం 3.19 ఎకరాల భూమి పాత పాస్‌పుస్తకంలో ఖాతా నంబర్ 174తో ఉన్నది. కొత్త పాస్‌పుస్తకం అందించే క్రమంలో ఈ నంబర్‌ను మార్చి ఖాతా నంబర్ 285తో కేటాయించారు. దీంతో ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధుతోపాటు కేంద్ర పథకం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 1బీలో ఖాతా నంబర్ 174 రావాల్సి ఉండగా, పాస్‌పుస్తకంలో 285 చూపడంతో రైతు సంక్షేమ పథకాలన్నింటికీ అనర్హుడిగా చూపుతున్నట్టు తెలిపారు. కొత్త పాస్‌పుస్తకం కూడా తనకు అందలేదని, ఖాతా నంబర్‌ను సరిచేయాలని కోరుతూ అప్పటి చిలుపూర్ తాసిల్దార్ గంగా భవాణికి, ప్రస్తుత తాసిల్దార్ శ్రీలక్ష్మికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కేవలం ఖాతా నంబర్‌ను సరిచేసేందుకు ఏడాదిగా కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిప్పించుకుంటున్నారని వాపోయారు.

# పాస్‌పుస్తకం ఇప్పించండి

- రెండేండ్లుగా తిరుగుతున్నా కనికరించడంలేదు
- వరంగల్ రూరల్ జిల్లా ఈర్యతండా రైతు బానోతు బాల్యా

**చెన్నారావుపేట:** పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పించండి సారూ.. అంటూ వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాకు చెందిన గిరిజన రైతు బానోతు బాల్యా వేడుకుంటున్నారు. పాస్‌పుస్తకం కోసం రెండేండ్లుగా తాసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా కనికరించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈర్యతండాలోని సర్వే నంబర్లు 386లో 1.16 ఎకరాలు, 387/అలో 21 గుంటలు, 390/386/ అలో 1.32 ఎకరాలు, 386/అలో 35.5 గుంటలు, 382/అలో 1.2 ఎకరాలు.. మొత్తం 5.27 ఎకరాల భూమి ఉన్నది. ఈ భూములకు సంబంధించిన కొనుగోలు కాగితాలు (స్టాంప్ పత్రాలు) కూడా ఉన్నాయి. సాదాబైనామాలోని తన భూములను పహాణీలో ఎక్కించి పాస్‌పుస్తకం అందించాలని దరఖాస్తుచేసినా ఇప్పటివరకు పహాణీలో పేరు ఎక్కించలేదని, పాస్‌పుస్తకం కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గతేడాది సర్వేయర్ తన భూమిని సర్వే కూడా చేశారని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు పహాణీలో పేరు ఎక్కలేదని, పాస్‌పుస్తకం రాలేదని వాపోతున్నారు. రెండేండ్లుగా తాసిల్దార్, వీఆర్వో వద్దకు వెళ్తున్నా రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారే తప్ప పని మాత్రంచేయడం లేదని రైతు బానోతు బాల్యా ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే రెవెన్యూ ఉన్నతాధికారులు కనికరించి తనకు పాస్‌పుస్తకం ఇప్పించి రైతుబంధు సాయం అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై తాసిల్దార్ సదానందంను వివరణ కోరగా.. రెండు రోజుల్లో రైతు బానోతు బాల్యాకు సంబంధించిన భూముల కాగితాలను పరిశీలించి పాస్‌పుస్తకం అందిస్తామని చెప్పారు.



# సర్వేకోసం ఫీజ్ కట్టమంటున్నారు



నా పేరు గంట నర్సింహారెడ్డి. మాది మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామం. మా తండ్రికి వారసత్వంగా వచ్చిన 4.12 ఎకరాల భూమి ఉన్నది. సాదాబైనామాతోపాటు భూరికార్డులను ప్రక్షాళనచేసి కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఆదేశిస్తే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నూతనంగా ఇచ్చిన పాస్‌పుస్తకంలో 4.12 ఎకరాలకు బదులుగా 3.26 ఎకరాలు మాత్రమే నమోదుచేశారు. దీనిపై వీఆర్వోను పలుమార్లు కలిస్తే.. వస్తది, ఇస్తం అంటూ నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకున్నారు. నిలదీసి గట్టిగా అడిగితే నీకు భూమి ఉందో లేదో తెలియాలంటే ఎంసీకి ఫీజ్‌చెల్లిస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలుస్తారు.. అప్పుడు పాస్‌పుస్తకం ఇస్తాం అంటున్నారు. వారసత్వంగా వస్తున్న నా భూమికి నాకు పట్టా ఇవ్వడానికి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను రైతులు వినియోగించుకొనేలా చూడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం. మాకు న్యాయం జరిగేదెట్లా.

**- గంట నర్సింహారెడ్డి, కల్వల రైతు**


**GOVERNMENT OF INDIA**
**Ministry Of Skill Development & Entrepreneurship**
**DIRECTORATE GENERAL OF TRAINING**
**NATIONAL SKILL TRAINING INSTITUTE FOR WOMEN**
**Vidyanagar, Shivam Road, Hyderabad – 500 007.**

**ADMISSION NOTICE**

The National Skill Training Institute for Women, Government of India, Ministry of Skill Development & Entrepreneurship, Shivam Road, Vidyanagar, Hyderabad is conducting New age course of CTS Training Scheme for Women under the aegis of NCVT and the session will commences from 1st August, 2019 in the following course:-

| Sl.No. | Name of Trade | Duration of course | NSQF Level |
|---|---|---|---|
| 1 | Soil Testing and Crop Technician | One Year | 4 |

1. **Entry Qualification** : 10th class pass under 10+2 system of education with science and Mathematics.
2. **Issue of application forms for admission:** 17th June, 2019.
3. **Last date for submission of application form :** 05th July, 2019.
4. **Selection Mode:** Selection of candidates shall be on the basis of merit 10th class marks for the above course and reservation as per Government policy.
5. Only women candidates are eligible to apply for the above course

**How to apply:**
Candidates desiring to take admission may obtain the application form and other details from the Institute and may also be downloaded from www.atihyderabad@nic.in . The registration fee of Rs 50/- has to be paid through Demand Draft /Cash only, in favor of DDO NSTI W, Hyderabad, Duly filled-in application may be submitted to Regional Director, NSTI W Hyderabad-07 (No registration fee for SC / ST/PH candidates).

**Application should be addressed to:**
THE REGIONAL DIRECTOR,
NATIONAL SKILL TRAINING INSTITUTE For WOMEN,
D.G.T., MINISTRY OF SKILL DEVELOPMENT & ENTREPRENEURSHIP,
GOVERNMENT OF INDIA,
SHIVAM ROAD, VIDYANAGAR, HYDERABAD – 500 007 (T.S.)
For other queries contact: 8073564929,9945707654,8368248090

REGIONAL DIRECTOR
RDSDE, HYDERABAD

**Government of India**
**Ministry of Skill Development & Entrepreneurship**
**DIRECTORATE GENERAL OF TRAINING**
**NATIONAL SKILL TRAINING INSTITUTE (R)**
**(formerly Advanced Training Institute for Electronics and Process Instrumentation)**
**Ramanthapur, Uppal Road, Hyderabad – 500 013**

**ADMISSION NOTICE**

The National Skill Training Institute, Ramanthapur campus, Hyderabad is conducting New Age trades of Craftsmen Training Scheme (CTS) under the aegis of NCVT and the session will commences from 1st August 2019 in the following trades:-

| Sl.No. | Name of Trade | Duration of course | NSQF Level |
|---|---|---|---|
| 1 | IoT Technician (Smart Health Care) | One Year | Level – 4 |
| 2 | Remotely Piloted Aircraft – Drone Pilot | 6 Months | Level - 4 |

1. **Entry Qualification:** 10th Class pass under 10+2 system of education or its equivalent.
2. Age Limit: Sl.No.2 needs minimum of 18 years of age.
3. **Issue of application forms for admission:** 17th June, 2019.
4. **Last date for submission of application form :** 05th July, 2019.
5. **Selection Mode:** Selection of candidates shall be on the basis of merit 10th Class marks for the above trades and reservation as per Government policy

**How to apply:**
Candidates desiring to take admission may obtain the application form and other details from the institute on payment of Rs.25/- in cash and may also be downloaded from www.atihyderabad.gov.in. The registration fee of Rs.50/- has to be paid through Demand Draft / Cash only, in favour of DDO, NSTI(R), Hyderabad. Duly filled-in application may be submitted to Regional Director, NSTI (R), Hyderabad – 500013 (No registration fee for SC/ST/PH candidates).

**Application should be addressed to:**
THE REGIONAL DIRECTOR
NATIONAL SKILL TRAINING INSTITUTE (R)
DIRECTORATE GENERAL OF TRAINING
GOVT. OF INDIA
MINISTRY OF SKILL DEVELOPMENT & ENTREPRENEURSHIP
RAMANTHAPUR, HYDERABAD – 500 013. TELANGANA
**For other queries contact: Office No. 040 – 27037266 / Mobile No.8121849346**

REGIONAL DIRECTOR
RDSDE, HYDERABAD

**Government of India**
**Ministry of Skill Development & Entrepreneurship**
**DIRECTORATE GENERAL OF TRAINING**
**NATIONAL SKILL TRAINING INSTITUTE**
**( Formerly Advanced Training Institute )**
**Vidyanagar, Shivam Road, Hyderabad – 500 007.**

**ADMISSION NOTICE**

The National Skill Training Institute (V), Government of India, Ministry of Skill Development & Entrepreneurship, Shivam Road, Vidyanagar, Hyderabad is conducting New age and Expensive trades of CTS Training Scheme under the aegis of NCVT and the session will commences from 1st August, 2019 in the following trades:-

| Sl.No. | Name of Trade | Duration of course | NSQF Level |
|---|---|---|---|
| 1 | Solar Technician | One Year | 4 |
| 2 | Geo-informatics Assistant | One Year | 5 |
| 3 | Machinist | Two Year | 5 |

1. **Entry Qualification :**
   i. 10th class pass under 10+2 system of education or its equivalent for courses at serial number 01 & 03.
   ii. Passed 12 class examination under 10+2 system of education with Mathematics in matriculation for courses at serial number 02.
2. **Issue of application forms for admission:** 17th June, 2019.
3. **Last date for submission of application form :** 05th July, 2019.
4. **Selection Mode:**
   i. Selection of candidates shall be on the basis of merit 10th class marks for courses at SL. No.1 & 3 and reservation as per Government policy..
   ii. Selection of candidates shall be on the basis of merit 10+2 class marks for courses at SL no 2 and reservation as per Government policy

**How to apply:**
Candidates desiring to take admission may obtain the application form and other details from the Institute on payment of Rs.25/- in cash and may also be downloaded from www.atihyderabad@nic.in . The registration fee of Rs 50/- has to be paid through Demand Draft /Cash only, in favor of DDO NSTI (V), Hyderabad, Duly filled-in application may be submitted to Regional Director, NSTI (V) Hyderabad-07 (No registration fee for SC / ST candidates).

**Application should be addressed to:**
THE REGIONAL DIRECTOR,
NATIONAL SKILL TRAINING INSTITUTE(V),
D.G.T., MINISTRY OF SKILL DEVELOPMENT & ENTREPRENEURSHIP,
GOVERNMENT OF INDIA,
SHIVAM ROAD, VIDYANAGAR, HYDERABAD – 500 007 (T.S.)
**For other queries contact: 040-27428058, 09550601583, and 9985013302**

REGIONAL DIRECTOR
RDSDE, HYDERABAD

**CIPET: సెంటర్ ఫర్ స్కిల్లింగ్ & టెక్నికల్ సపోర్ట్ (CSTS)**
(కెమికల్స్ & పెట్రోకెమికల్స్ డిపార్ట్‌మెంట్, కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ISO 9001: 2015 సర్టిఫైడ్ ఆర్గనైజేషన్
IDA, ఫేజ్-II, చర్లపల్లి, హైదరాబాద్ -500 051
ఫోన్: 040-27263750, 27263615, ఫ్యాక్స్:91-40-27264051
ఇ-మెయిల్: cipethyderabad@yahoo.co.in, వెబ్: www.cipet.gov.in

**SC యువత కొరకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం (రెసిడెన్షియల్)**

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (CIPET), ప్లాస్టిక్స్ మరియు అనుబంధ పరిశ్రమలలో సాంకేతిక మానవ శక్తి యొక్క అభివృద్ధి కొరకు నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సహకార సేవలు, విద్య మరియు పరిశోధనకు (STAR) అంకితమైన భారత ప్రభుత్వం యొక్క ఒక ప్రధాన జాతీయ సంస్థ. ఇందునిమిత్తం CIPET-హైదరాబాద్ వారు దిగువ తెలిపిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు.

| క్ర. సం | కోర్సు పేరు | కాలవ్యవధి | కనీస విద్యార్హత | వయస్సు |
|---|---|---|---|---|
| 1. | మెషీన్ ఆపరేటర్ అసిస్టెంట్ – ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ | 03 నెలలు | 8వ తరగతి & ఆపైన | 18 నుండి 35 సంవత్సరాలు |
| 2. | మెషీన్ ఆపరేటర్ అసిస్టెంట్ – ప్లాస్టిక్స్ ఎక్స్‌ట్రూషన్ | | | |

స్పాన్సర్ చేస్తున్నవారు
**M/s. సెక్యూరిటీ ప్రింటింగ్ & మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (SPMCIL)**
**CSR ప్రోగ్రామ్ క్రింద**
**NSFDC, న్యూ ఢిల్లీ ద్వారా**

- **శిక్షణ, వసతి & ఆహారం:** ఉచితంగా ఏర్పాటు చేయబడుతుంది.
- **ప్లేస్‌మెంట్స్ :** విజయవంతంగా శిక్షణపూర్తి అయ్యాక ప్రముఖ ప్లాస్టిక్స్ & అనుబంధ పరిశ్రమలలో ప్లేస్‌మెంట్స్ ఏర్పాటు చేయబడును.
- **దరఖాస్తుని దాఖలు చేయుట :** ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యుమెంట్లన్నింటితో పాటుగా అనగా మార్క్‌షీట్,క్యాస్ట్ సర్టిఫికెట్, ఇటీవలి ఆదాయ సర్టిఫికెట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ యొక్క ఫొటోకాపీలతో మరియు 01 కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో తమ బయోడేటాని **తేది 22-06-2019న లేదా ఆలోగా** చేరు విధంగా పై చిరునామాకు పంపవచ్చు లేదా ఇ-మెయిల్ ID: **cipethydstc2@gmail.com**కు మెయిల్ ద్వారా పంపవచ్చు.
- వ్యక్తిగత ఇంటర్వ్యూ మరియు ఎంపిక తేది: **25-06-2019**

**తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు సంప్రదించండి:**
శ్రీ బి. అంజి నాయక్ : 7893586494
శ్రీ డి.వి. సాయి సురేంద్ర : 9959333418
శ్రీ పి. విజయ కుమార్ : 9849599133
శ్రీ ఎం. మల్లికార్జున రెడ్డి : 9959164237

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం, 16 జూన్ 2019
WWW.NTNEWS.COM

జాతీయం



అపూర్వానంద్

# బెంగాల్ మండుతుంటే.. మౌనమేల?

హింస లేకుండా బెంగాల్‌లో రాజకీయం నడుపలేమని చెప్పడం అక్కడి ప్రజలను అవమానించడమే. ఈ నిరంతర హింసా చక్రం నుంచి శాంతి బాట పట్టేందుకు రాజకీయ నాయకులు, మనందరం గొంతెత్తవలసిన సమయం ఇది.

మనందరం.. రవీంద్ర సంగీత్ అంటే ఇష్టపడే వారం.సత్యజిత్ రాయ్, రిత్విక్ ఘటక్, మృణాల్ సేన్, అపర్ణా సేన్ మొదలైన వారి గురించి మాట్లాడుకునే వారం. సుకాంత భట్టాచార్య, కాజీ నజ్రుల్ ఇస్లామ్ గురించి మాట్లాడుకోకుండా ఉండలేని వారం. రాజారామ్ మోహన్ రాయ్ సతీ సహగమనాన్ని నిర్మూలించడానికి తన ప్రజలపైనే పోరాటం చేసిన విషయం మన తరతరాలు చెప్పుకుంటూ ఉంటాం. బెంగాల్ వారసత్వం గురించి అంతగా తెలిసిన మనం.. అంతగా మాట్లాడుకునే మనం.. అక్కడ బెంగాల్ రక్తమోడుతుంటే, మారణహోమం జరుగుతుంటే.. చేతులు ముడుచుకొని కూర్చుందామా?

రాజకీయపక్షాల నైరాశ్య క్రీడలో బెంగాల్ నాశనమైపోతున్నది. ఎవరికి దొరికినంత వారు బొక్కుదామనుకునే స్థితిలో ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ మహా సంబురంగా ఉన్నది. తృణమూల్ కాంగ్రెస్– తన మూర్ఖత్వం, తల బిరుసుతనం మూలంగా రాష్ట్రాన్ని కాషాయ పార్టీకి అప్పగిస్తున్నది. తాను ఒక పార్టీకి మాత్రమే నాయకురాలిని కాదనీ, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అని మమతా బెనర్జీ గ్రహించాలె. 'వారి' పార్టీ (బీజేపీ) కార్యకర్తల కన్నా 'మా పార్టీ' వారే ఎక్కువగా మరణించారని మాట్లాడటం ముఖ్యమంత్రి స్థాయికి తగదు. బాధితులంతా బెంగాల్ ప్రజలే. ఆ ప్రజలకు భద్రత కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ బాధ్యత. ఆమె తన పార్టీ వారి గురించే మాట్లాడకూడదు. కానీ ఆమె ఆ విధంగా వ్యవహరిస్తున్నారు. క్రమంగా ఆమె ఒక పక్షం వహిస్తున్నట్టు కనిపిస్తున్నారు. ఆమె బెంగాల్ సంస్కృతిని కాపాడమంటూ చేసిన విజ్ఞప్తి ఏదో వెలితిగా ఉన్నది. ఏ మాత్రం మెప్పించేదిగా లేదు.

తమ పార్టీ వారే బీజేపీలోకి భారీగా వలసపోతున్నారనేది మమతా బెనర్జీకి తెలువదా? బెంగాల్‌లో హింసను ప్రేరేపించాలని, నిరంతరం రగిలించాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నదనేది స్పష్టం. బెంగాల్‌లో అధికారంలోకి రావడానికి ఇదొక్కటే మార్గమని బీజేపీ నమ్ముతున్నది. హింసాకాండలో మరణించిన వారి మృతదేహాలను కోల్‌కతాకు తీసుకపోవాలని బీజేపీ అంటున్నది. అంటే 2011లో తృణమూల్ కాంగ్రెస్ వ్యూహాన్నే అనుసరిస్తున్నది. ఆనాడు అధికారంలో ఉన్న వామపక్షాలు దీనిని గ్రహించలేకపోయాయి.

ఏది ఏమైనా మమతా బెనర్జీ మాత్రం పార్టీ నాయకురాలిగా కాకుండా, ప్రజానాయకురాలిగా వ్యవహరించాలె. ఎన్‌ఆర్‌ఎస్ వైద్య కళాశాల దవాఖానలో ఒక రోగి మరణించడంతో, ఆ రోగి బంధువులు వైద్యుడిపై దాడి చేశారు. ఈ దాడి పట్ల మమతా బెనర్జీ స్పందన ఏ మాత్రం పట్టింపులేకుండా ఉన్నది. వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని, లేకపోతే శిక్ష పడుతుందని ఆమె హెచ్చరించడం వారిని మరింత ఆగ్రహానికి గురి చేసింది. ఒక విగ్రహం ధ్వంసమైతే వెంటనే అక్కడికి పరుగులు పెట్టిన మమతా బెనర్జీ, మనుషులపై దాడి జరిగితే మాత్రం తన కార్యాలయం నుంచి కదలలేదని ప్రజలు అనుకుంటున్నారు. మతం రంగు పులిమారన్నంత మాత్రాన సరిపోదు. దాడికి గురై విషమ పరిస్థితిలో ఉన్న వైద్యుడు హిందువు కాగా దాడి చేసింది ముస్లింలు. దాడి చేశారనే అపవాదు మొత్తం మతస్తులకు అంటించారు. బీజేపీ వెంటనే రంగంలోకి దిగి మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలను కాపాడుతున్నదని ఆరోపించింది. వైద్యుల పట్ల కనికరం చూపకపోవడంతో బీజేపీ వాదనకు బలం చేకూర్చినట్టయింది. మమతా బెనర్జీ అల్పమైన ప్రవర్తనకు ఆ మతస్తులు మూల్యం చెల్లించుకోవలసి వస్తున్నది. కోల్‌కతాలో జరిగింది చాలాచోట్ల జరుగుతున్నదే. ఒక రోగి మరణించాడు. ఎంతో పనిభారంతో ఉన్న వైద్యుడిపై రోగి బంధువులు నిర్లక్ష్యం వహించావంటూ దాడిచేశారు. దీంతో విరక్తి చెందిన వైద్యులు విధులను బహిష్కరించారు. కానీ మత కారణాల వల్ల దాడి జరిగినట్టు ఎక్కడైనా విన్నామా? చాలా కేసుల్లో హింసను ప్రేరేపించిన వారికి శిక్ష పడదు. తమకు భద్రత కల్పించాలన్న వైద్యుల డిమాండ్–డిమాండ్‌గానే మిగిలిపోతుంది. బీజేపీ వంటి పార్టీ దాడి చేసిన వారి మతాన్ని ఎత్తిచూపింది. దీనినొక హిందు ముస్లిం అంశంగా మార్చింది. కానీ ఒక వైద్యపరమైన అంశాన్ని మత అజెండాగా మారనిద్దామా?



హింస లేకుండా బెంగాల్‌లో రాజకీయం నడుపలేమని చెప్పడం అక్కడి ప్రజలను అవమానించడమే. ప్రేమ శక్తిని గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, సీతారాం ఏచూరి, బెంగాల్‌లో రెండవ పునరుజ్జీవనం కోరుకుంటున్న మమతా బెనర్జీ అందరూ ఈ పరిస్థితికి తగినట్టుగా ఎదిగి రాష్ట్రాన్ని శాంతి బాట పట్టించలేరా? కవులు, రచయితలు, పాత్రికేయులు, నటులు, సినీ జనాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు నాగరిక సమాజమంతా తమ ప్రియమైన బెంగాల్ తమ కండ్ల ముందే కుప్పకూలిపోతుంటే చూస్తూ ఉండిపోతారా?

బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ బెంగాల్‌లో ఇటీవల సాగిన హింసను గురించి మాట్లాడుతూ– ఒక మతానికి చెందిన నలభై ఏడు శాతం ప్రజలు సంఘ విద్రోహులని అన్నాడు. ఈ మతస్తులను బీజేపీపై దాడి చేయడానికి సమీకరిస్తున్నారని ఆరోపించాడు. 'తాము ఏమి చేసినా ఏమి కాదని 'వారికి' తెలుసు. వారిని ఎవరూ ముట్టుకోరు. పోలీసు భద్రతతో వారు ఏమైనా చేయవచ్చు. వారికి ఎప్పుడూ శిక్ష పడదు' అని కూడా దిలీప్‌ఘోష్ అన్నారు. ఆ మతస్తులు ఎక్కువగా ఉన్న చోట గొడవలు అవుతాయని ఈయన 2017లో ఒక ఇంటర్వ్యూలో అన్నాడు. బీజేపీ ఆ విధంగా వ్యవహరించడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ మిగతావారి సంగతేమిటి? మిగతా రాజకీయ పక్షాలు ప్రజల ముందుకు వెళ్ళి హింసకు వ్యతిరేకంగా మాట్లాడాలె కదా? హింస బెంగాల్ రాజకీయ సంస్కృతి అనీ, ఇందుకు ఏమీ చేయలేమని వారు భావిస్తున్నారా? సీపీఎం సాగించే హింస గురించి ప్రకాశ్ కరత్‌ను అడిగినప్పుడు నిస్సహాయతను వ్యక్తం చేశారు. అది ఆ రాష్ట్రంలోని రాజకీయ సంస్కృతి అన్నారు. ప్రత్యర్థులపై తృణమూల్ కాంగ్రెస్ హింసను ప్రయోగిస్తున్నది. ఈ నిరంతర హింసను తాము సాగించే హింసను సమర్థించుకోవడానికి ఉపయోగించుకుంటున్నారు. ఇప్పుడు బీజేపీ అదే వ్యూహాన్ని అనుసరిస్తున్నది. హింస మరింత హింసకు దారి తీస్తుంది. ప్రతి హింస ప్రతి హింసకు సమర్థింపుగా మారుతుంది. వామపక్ష హింస కన్నా, 'ప్రజాస్వామ్య' హింస కన్నా మతవాదుల హింస చెడ్డగా ఏమీ కనిపించదు. మత హింస ప్రజలలో శాశ్వత విభజన తీసుకువస్తుందని మనకు తెలుసు. ఒక మతస్తులను మరొకరు అనుమానించే పరిస్థితిని సృష్టిస్తుంది. మతతత్వ రాజకీయాలు పోటీపడే స్థితి ఏర్పడుతుంది.

వామపక్షాలను కూలదోసి అధికారానికి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ సీపీఎం కార్యాలయాలను తగుల బెట్టడం మొదలుపెట్టింది. ఒకప్పుడు వామపక్షాల హింసాకాండను వ్యతిరేకించిన మా వంటి వాళ్ళం ఆందోళన చెంది సీపీఎంపై హింసను విమర్శిస్తూ ప్రకటన తయారుచేశాం. ఈ ప్రకటనపై సంతకాలు చేయించడంలో భాగంగా బెంగాల్‌లోని సాంస్కృతిక రంగ ప్రముఖురాలు ఒకరితో మాట్లాడాను. ఆమె గతంలో సీపీఎం సాగిస్తున్న హింసాకాండను వ్యతిరేకించడంలో ముందున్నారు. కానీ సీపీఎంపై సాగుతున్న హింసాకాండను వ్యతిరేకిస్తూ సంతకం చేయడానికి ఆమె నిరాకరించడం మరీ అనూహ్యం కానప్పటికీ, కొంత ఆశ్చర్యం కలిగించింది.

హింస లేకుండా బెంగాల్‌లో రాజకీయం నడుపలేమని చెప్పడం అక్కడి ప్రజలను అవమానించడమే. ప్రేమ శక్తిని గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, సీతారాం ఏచూరి, బెంగాల్‌లో రెండవ పునరుజ్జీవనం కోరుకుంటున్న మమతా బెనర్జీ– అందరూ ఈ పరిస్థితికి తగినట్టుగా ఎదిగి రాష్ట్రాన్ని శాంతి బాట పట్టించలేరా? కవులు, రచయితలు, పాత్రికేయులు, నటులు, సినీ జనాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాగరిక సమాజమంతా.. తమ ప్రియమైన బెంగాల్ తమ కండ్ల ముందే కుప్పకూలిపోతుంటే చూస్తూ ఉండిపోతారా?

(రచయిత ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఆచార్యులు)

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

న్యాయం



కె. శివచరణ్

అంతర్జాతీయ న్యాయశాస్త్రం పరిధి చాలా విస్తృతమైనది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రస్తుతం సంభవిస్తున్న మార్పులను క్రమబద్ధీకరిస్తూ దేశాల మధ్య నెలకొన్న సామాజిక, ఆర్థిక, భద్రతాపరమైన సమస్యలకు అంతర్జాతీయ న్యాయశాస్త్రం పరిష్కార మార్గాలను సూచిస్తుంది. అంతర్జాతీయ న్యాయశాస్త్రం ముఖ్యంగా యుద్ధ సమయంలో పాటించాల్సిన నియమాలను, యుద్ధ పరిస్థితులలో శాంతిని నెలకొల్పే సూచనలను, దౌత్యపరమైన సంప్రదింపులను, దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య లావాదేవీల సంబంధిత అంశాల గురించి సలహాదారుగా, మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. అంతరిక్ష న్యాయ విషయాలపై, మానవహక్కులు, విధులు, బాధ్యతలపై విసృతంగా చర్చిస్తుంది. దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగించడంలో అంతర్జాతీయ న్యాయశాస్త్రం ముఖ్య భూమిక పోషిస్తుంది.

అంతర్జాతీయ ఒప్పందాలు, దేశాల మధ్య సరైన ప్రమాణాలు గల నియమాలను పరస్పరం దేశాలు, వాటి భాగస్వాములు తూచా తప్పకుండా పాటించేవిధంగా రూపుదిద్దుకున్నాయి. ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందిన శాస్త్ర, సాంకేతిక రంగాల ద్వారా ఊహించని మార్పులు ప్రస్తుతం మనం గమనించవచ్చు. అమెరికాలో ఆర్థిక విపత్తులు, సంక్షోభాలు వచ్చి వాటి ప్రభావం ఆసియాలోని భారత్, చైనా తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలపై పడుతున్నది. అలాగే దేశ సరిహద్దులు, భద్రతా విషయాలు, ఉగ్రవాద నిర్మూలన, దేశ సార్వభౌమత్వ అధికారాలు, ప్రకృతి, పర్యావరణ సమతుల్యత, అంతరిక్ష సంబంధిత విషయాలు తదితరాలన్నీ అంతర్జాతీయ న్యాయశాస్త్ర పరిధిలోనివే.

ప్రస్తుతం ఉగ్రవాదం ఒక ప్రాంతం, దేశానికే పరిమితం కాదు. ఇది విశ్వవ్యాప్తంగా దావానంలా వ్యాపిస్తూ ప్రపంచ దేశాలకు తీవ్ర అశాంతిని కలిగిస్తున్నది. ఇరాక్, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ లాంటి దేశాలలో టెర్రరిస్టులు జీవం పోసుకుని సామూహిక హింసకు పాల్పడుతున్నారు. తద్వారా ప్రపంచ శాంతి దెబ్బతింటున్నది. యూరోపోల్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆధారంగా 2012 నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు తీవ్రంగా జరుగుతున్నాయి. దీనికి ఫ్రాన్స్, బల్గేరియా తదితర దేశాల్లో ఇంటర్‌నెట్‌ను వినియోగించి దుశ్చర్యలకు పాల్పడిన ఉదంతాలున్నాయి. జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మౌలానా మసూద్‌ను అజర్ అంతర్జాతీ య ఉగ్రవాదిగా ప్రకటించే విషయంలో భారత దౌత్యం కీలకంగా పనిచేసింది. జైషే మొహమ్మద్ సంస్థ అధినేత, పుల్వా మా దాడి సూత్రధారి సయ్యద్ మసూద్ అజార్‌ను ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించడంపై యావత్ దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. ఎన్నో ఏండ్లుగా భారత్ తదితర దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని తాత్సారం చేస్తూ వచ్చిన చైనా చివరికి అంతర్జాతీయ ఒత్తిడిలకు తలొగ్గింది. ఐక్యరాజ్య సమితి తీసుకున్న ఈ కీలక నిర్ణయం వల్ల ఉగ్రవాదుల కార్యకలాపాలకు ముఖ్యంగా ఆర్థికపరంగా, ఆయుధాల సమీకరణలపై తీవ్ర ప్రభావం పడి ఉగ్రవాదం తగ్గుముఖం పడుతుంది.

జెనీవా ఒప్పందాన్ని పాకిస్థాన్ ఎంత వరకు గౌరవించింది? నాటి కార్గిల్ యుద్ధం నుంచి నేటి పుల్వామా ఉగ్రవాద దాడులను గమనించాలి. 1999లో భారత పైలె ట్ నచికేత విడుదలకు ఎనిమిది రోజుల తాత్సారం ఎందు కు జరిగింది? ఆ ఎనిమిది రోజులు వారి కుటుంబ సభ్యు లు, యావత్ దేశం ఎంత మనోవేదనకు గురైంది. అలాగే నచికేతను విచారించాల్సిన ఆవశ్యకత ఏమిటి? పాకిస్థాన్ ఆర్మీ నచికేతను ఎన్నోరకాలుగా చిత్రహింసలకు గురిచేసింది. అప్పటి ప్రధాని వాజపేయి అంతర్జాతీయ దౌత్యపరమైన సంప్రదింపులు జరిపారు. ఆ తర్వాత నచికేతను ప్రాణాలతో క్షేమంగా భారత్‌కు తీసుకుని రాగలిగాం. ప్రస్తుతం అభినందన్‌కు సంబంధించిన విషయాలనూ పరిశీలిస్తే ఆయనకు అయిన గాయాలను చూస్తే వారు అతన్ని ఎన్ని చిత్రహింసలకు గురిచేశారో అర్థమౌతుంది.

అదేవిధంగా పాకిస్థాన్ ఆర్మీ తాను చేసిన తప్పిదాలను ఎంత వ్యూహాత్మకంగా కప్పిపుచ్చుకున్నదో కొట్టొచ్చినట్టు తెలుస్తున్నది. జెనీవా ఒప్పందం ప్రకారం పట్టుబడిన వ్యక్తి పేరు, ర్యాంక్, పుట్టినతేదీ, సీరియల్ నంబర్ అడిగితే పాకిస్థాన్ ఆర్మీ అత్యుత్సాహం ప్రదర్శించింది. జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించింది. మీరు ఏ ప్రాంతం వారు అని, అభినందన్ వివాహితుడా? కాదా అనే విషయం, ఏ యుద్ధ విమానంలో ప్రయాణించారని,ఆయన ఏ ఉద్దేశంతో పాక్ భూభాగంలోకి వచ్చారని, వారికి అప్పగించిన పని గురించి, తదితర విషయాల గురించి విచారించటం జెనీవా ఒప్పందాల ఉల్లంఘన కిందికే వస్తుంది.

తీవ్రవాదానికి ముఖ్య కారణాలు సరైన నిఘా వ్యవస్థ లేకపోవడంగా చెప్పుకోవచ్చు. పేదరికం, నిరక్షరాస్యత, ధనిక పేదవర్గాల మధ్య వ్యత్యాసం పొరుగుదేశాల మధ్య చక్కటి సత్సంబంధాలు లేకపోవడం తదితర విషయాలు తీవ్రవాదానికి మూలాలుగా ఉంటున్నవి. తీవ్రవాదం ముఖ్యంగా జాతీయవాద ఉగ్రవాదం, మతపరమైన ఉగ్రవాదం, దేశాలు ప్రోత్సహిస్తున్న కుడి, ఎడమ విభాగాలకు సంబంధించిన తీవ్రవాదం విషయాల చుట్టూ తిరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి, ఇంటర్‌పోల్, సీఐఏ, ఎఫ్‌బీఐ, రా లాంటి వ్యవస్థలు ఉన్నప్పటికీ తీవ్రవాద మూలాలు ఎందుకు నిర్వీర్యం కావడం లేదో విశ్లేషించుకోవాలి. టెర్రరిజానికి మూలాలెక్కడ ఉన్నాయో తెలుసుకోవాలి.

> తీవ్రవాదాన్ని కట్టడి చేసేందుకు భద్రతాపరంగా తగిన చర్యలు తీసుకోవాలి. దక్షిణాసియాలోని దేశాలు పరస్పర సహాయ సహకారాలతో సమన్వయంతో పనిచేయాలి. ప్రాంతీయ భద్రత పేరుతో రూపొందించుకున్న చట్టాలను, నియమాలను ఉల్లంఘించకూడదు. విమానాశ్రయాలలో భద్రతాపరమైన చర్యలను పటిష్టపరుచాలి. అత్యవసర సమయాలలో ప్రయాణికులు ఎలా సహకరించాలో, ఉండాలో తెలిపే విధంగా మీడియా ప్రజలను చైతన్యపరిచే బాధ్యతను స్వీక రించాలి. తద్వారా ప్రజల్లో సామాజిక శాంతి పట్ల నిబద్ధ తను పెంచే విధంగా కృషి చేయాలి.

తీవ్రవాదాన్ని కట్టడి చేసేందుకు భద్రతాపరంగా తగిన చర్యలు తీసుకోవాలి. దక్షిణాసియాలోని దేశాలు పరస్పర సహాయ సహకారాలతో సమన్వయంతో పనిచేయాలి. ప్రాంతీయ భద్రత పేరుతో రూపొందించుకున్న చట్టాలను, నియమాలను ఉల్లంఘించకూడదు. విమానాశ్రయాలలో భద్రతాపరమైన చర్యలను పటిష్టపరుచాలి. అత్యవసర సమయాలలో ప్రయాణికులు ఎలా సహకరించాలో, ఉండాలో తెలిపే విధంగా మీడియా ప్రజలను చైతన్యపరిచే బాధ్యతను స్వీక రించాలి. తద్వారా ప్రజల్లో సామాజిక శాంతి పట్ల నిబద్ధ తను పెంచే విధంగా కృషి చేయాలి.

విలువలతో కూడిన విద్యను ప్రాథమికస్థాయి నుంచి అన్ని వర్గాల వారికి కచ్చితంగా అందించాలి. సామాజిక స్పృహ సామాజిక అవగాహన కలిగించే పాఠ్యాంశాలుప్రవేశపెట్టాలి. పాఠశాల స్థాయి నుంచే సామాజిక విషయాలు, సమస్యల పట్ల విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచాలి. కేవలం అక్షరాస్యత పెంచటంతోనే సరిపోదు. సామాజిక అవగాహనను పెంచటంతోనే విద్యా ర్థుల్లో సామాజిక బాధ్యత పెరుగుతుంది. అలాంటి పరిస్థితుల్లోనే ప్రతి విద్యార్థి, యువత సామాజిక శాంతి కోసం కట్టబడి పనిచేస్తారు. ఈ క్రమంలోనే మనిషిలో సత్ప్రవర్తన, ఉత్తమగుణాలు ఏర్పడుతాయి. ఇవి లేకపోతే ఎన్నిచట్టాలు, నియమాలున్నా నిష్ప్రయోజనం.

(వ్యాసకర్త: న్యాయవాది, న్యాయశాస్త్ర పరిశోధన నిపుణులు, నల్సార్ విశ్వవిద్యాలయం )



భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని 'నీతి ఆయోగ్' ప్రతిబింబిస్తున్నది. స్వచ్ఛభారత్, పీఎం ఆవాస్ యోజన పథకాలలో కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే అద్భుత ఫలితాలు వస్తున్నాయి. ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించి నవ భారతాన్ని నిర్మిద్దాం.

**నరేంద్రమోదీ**



ప్రపంచంలోనే అత్యుత్తమ సేవలందిస్తున్న మన వైద్యులకు నా మద్దతు. అనుకూల పరిస్థితులు, చాలినన్ని వైద్య పరికరాలు, మందులులేని సందర్భాల్లోనూ వైద్యులు అవిశ్రాంతంగా రోగులకు సేవలందిస్తున్నారు. అయినా వారిపై బెదిరింపులు, దాడులు జరుగుతున్నాయి. వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించబడాలి.

**చేతన్ భగత్**



బెంగాల్‌లో వైద్యులు చేస్తున్న సమ్మెకు నా మద్దతు. కానీ వారు సీఎం మమతాబెనర్జీ చర్చల కోసం ఆహ్వానం పలికినా తిరస్కరించటం ఆశ్చర్యపర్చింది. వారికి సమాజంలోని అన్నివైపుల నుంచి మద్దతున్నది. ఈ పోరాటం ఆధిపత్య ప్రదర్శనగా కాకూడదు. ఇది రాజకీయాలకు అతీతంగా నడుస్తున్న ఉద్యమం. దాన్ని అలాగే ఉండనీయండి.

**రాజ్‌దీప్ సర్దేశాయ్**



మహిళా శ్రామికుల పరిస్థితుల విషయంలో భారత్ ప్రపంచంలో పదవ స్థానంలో నిలిచింది. గత ఐదేండ్ల కాలంలో మరింతగా పరిస్థితులు దిగజారాయి. బీహార్ ఒక దేశంగా ఉంటే ప్రపంచంలో చివరి స్థానంలో నిలుస్తుంది.

**అభిషేక్ సింఘ్వీ**

# అవినీతి నియంత్రణ సాధ్యమే

విశ్లేషణ



రావులపాటి సీతారాం రావు

'అవినీతి అంతం, కేసీఆర్ పంతం' అనే స్లోగన్ ఎంతమందిని ఆకర్షించిందో కానీ, తెలంగాణలో రెండవసారి అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ అవినీతి అంతానికి పూనుకున్నారనేది సర్వత్రా వినిపిస్తున్న విషయం. కేసీఆర్ ఆ మధ్య (ఏప్రిల్‌లో) ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల సమావేశంలో తన దృఢ సంకల్పాన్ని తెలియపర్చటమే గాకుండా, దానికి తగ్గ రీతిలో మార్గదర్శక సూత్రాలను గూడా విడమర్చి వెల్లడించారని మీడియా ప్రజలకు తెలియపర్చింది. ఆ సమావేశంలో ఏసీబీ అధికారులు గూడా ఉన్నారని మీడియా యే బహిర్గతపర్చింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖలో పైస్థాయిలోని వివిధ హోదాల్లో మూడునాలుగు సార్లు పనిచేసే అవకాశం నాకు కలిగింది. హైదరాబాద్ రేంజి డీఐజీగా పని చేస్తున్న నన్ను అనుకోకుండా, అకారణంగా మళ్లీ ఏసీబీకి ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు అప్పటి సీఎంను అరమరికలు లేకుండా 'అదేమిటి సార్! మళ్లీ నేను వచ్చిన చోటికే పంపిస్తున్నారు! నాకేం అభ్యంతరం లేదు. కానీ ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కాని కేసుల ఫైళ్లలో నిక్షిప్తమైన నా సంతకంలోని మార్పులను చూసుకోటానికే వీలు కలుగుతుంది. కానీ నిర్దిష్టమైన రీతిలో త్వరితగతిన కేసుల పరిష్కారానికి మార్గాలు వెతకకుండా, అక్కడ పనిచేస్తున్న వారి పనితీరును మెరుగుపర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నంత కాలం అధికారుల ఈ మ్యూజికల్ చైర్ ఆట వల్ల ప్రజలకు ప్రయోజనం ఆశించిన రీతిలో ఉండదు' అని చెప్పగలిగాను. నేను ఉటంకించిన మార్పుల సంగతి ఎలా ఉన్నా, నన్ను మరోచోటికి మార్చటం జరిగింది. శాఖాపరంగా మార్పులు తేవటం కన్నా నాలాంటి అధికారులను మార్చటం తేలికని ప్రభుత్వాలు అనుకోవటంలో తప్పులేదు. ఈ వ్యక్తిగత విషయాన్ని ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే, తెలంగాణ ముఖ్యమంత్రి ప్రస్తుత పరిస్థితుల్లో అవినీతి భరతం పట్టడానికి పూనుకోవటం, దానికి తగ్గట్లు లొసుగులతో కూడిన కొన్ని ప్రభుత్వ శాఖలను ప్రస్ఫుటంగా గుర్తించటం, కొంత ఆశను రేకెత్తించింది.

అవినీతి అంటు కొద్యం లాంటిది. చాపకింది నీరులా సమాజం అంతా విస్తరిస్తుంది. సమయానికి తగ్గ చర్యలు ప్రభుత్వాలు తీసుకోకపోతే చాపలే గావు ప్రజానీకం అంతా మునిగిపోతుంది. అభివృద్ధి కూడా కొట్టుకొనిపోతుంది. చిన్న వయసులో హైదరాబాద్ నగరంలో ఏసీపీగా పనిచేస్తున్న నన్ను రికార్డు బాగుందన్న పేరుతో అప్పటి పోలీసు శాఖాధిపతి ఏసీబీకి పంపారు. ఆ గుర్తింపు నాకు సంతోషం వేసింది. కానీ తర్వాత తెలిసింది ఆ ఏసీపీ పోస్టు తనకు ఇష్టమైన అధికారం కోసం ఇవ్వడానికని! అదీ ఒక రకమైన 'కరప్షన్' అని ఎవరైనా అనుకుంటే నేను ఏమీ అనలేను. 'అవినీతి' అనేది షేప్ కోల్పోయిన టోపీ లాంటిది. పెట్టుకొనే వాడి అవసరాన్ని బట్టి ఆ టోపికి పేరు పెట్టొచ్చు. 'ట్రాప్' ఆదాయానికి మించిన అవినీతి ఆస్తులు క్విడ్ ప్రో కో 'మానసిక అవినీతి' అవసరం వరకే అవినీతి , రాజకీయ అవినీతి–ఇలా ఏ పేరున్న తలకైనా ఆ టోపి సరిపోతుంది. భగవంతుడికి అవినీతికి సామీప్యత ఉందేమో అని చెప్పడం విడ్డూరంగా ఉంటుంది. కానీ అలనాడు ప్రహ్లాదుడు తండ్రితో చెప్పినట్టు–'ఇందుగలడు అందులేడు అన్న సందేహం వలదు' అన్న అద్భుత ఉవాచ దేవుని పట్ల ఎలా వర్తిస్తుందో–ఎందెందు వెతికినా అందందే కనపడే శక్తిగా అవినీతిని వర్తింపచేస్తూ అభివర్ణించవచ్చు.

రాజకీయ అవినీతిని అంతమొందిస్తేనే ప్రభుత్వంలోని ఉద్యోగుల అవినీతిని అంతమొందిచవచ్చు అనే చర్చ చాలా పెద్దది. ఒక పట్టాన తెగేది కాదు. ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లోని అవినీతిని అంతమొందించగలవా ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అనేంత వరకే పరిమితమవటం మంచిదేమో! కేసీఆర్ కొన్ని శాఖలను అంటే రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ లాంటి శాఖలను ఫోకస్‌లో పెట్టుకొని చర్యలు తీసుకోవాల్సిందిగా అవినీతి నిరోధక శాఖను అడిగినట్లు పేపర్లో వచ్చింది. ఎలక్ట్రానిక్ మీడియా కూడా బాగా హైలెట్ చేసింది. లోకల్ బాడీల పనితీరును కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా నిర్దేశించటమే గాకుండా తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ యాక్ట్‌ను కూడా పాస్ చేసే విషయాన్ని ఆలోచిస్తున్నదని భోగట్టా. అదేవిధంగా రెవెన్యూ శాఖలోని లోపాలను పూర్తిగా గుర్తించటమే గాకుండా భూ వ్యవహారాలలో రిజిస్ట్రేషన్ శాఖ వారి లింక్‌లను కూడా దృష్టిలో పెట్టుకొని సమగ్ర మార్పులను తెచ్చే ప్రయత్నంలో ఉండటం గమనార్హం.

తెలంగాణ ఏసీబీ బహుశా ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలను దృష్టిలో పెట్టుకొని ఈ శాఖలకు సంబంధించిన పెద్ద పెద్ద తిమింగలాలను కూడా గుట్టుచప్పుడు కాకుండా పట్టుకొని, కేసులను పెట్టడం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. చిత్తశుద్ధి ఉన్న అధికారులు అవినీతి నిరోధక శాఖలో ఉండటంతో పాటు, ప్రభుత్వ అండదండలు కూడా ఉన్నాయనే సంకేతం ఇచ్చినప్పుడే ప్రజల్లో విశ్వాసం వస్తుంది. కంటితుడుపు చర్యగా, ప్రభుత్వ చర్యలు ఉంటే మాత్రం, మొత్తం ప్రయోగం వికటించడటమే గాకుండా ప్రజల్లో ఏదో గిమ్మిక్కులే అనే అభిప్రాయం ఏర్పడే ప్రమాదం కూడా ఉంది.

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏసీబీని బలోపేతం చేయటానికి ప్రయత్నించారు. ట్రాప్ చేయటానికి శాఖాధిపతికే పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరించే వీలును కల్పించారు. స్వయంప్రతిపత్తిని చెప్పకనే చెప్పినట్లుగా కల్పించారు. అందుకే ఒక మంత్రిని ఏసీబీ నియంత్రించే సాహసం అప్పట్లో జరిగింది. రాజకీయ అవినీతిని కొంచెంలో కొంచెం అరికట్టొచ్చు అనే అభిప్రాయం ప్రజల్లో కలిగింది. ఆ తర్వాత ఏర్పడ్డ కొద్ది మార్పులూ అటకెక్కాయి. అవినీతి నిరోధక శాఖను బలపరిస్తే ప్రభుత్వ ఉద్యోగుల నైతిక స్థైర్యం దెబ్బతింటుందని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాల మీదికి ఒత్తిడి తెచ్చి ఏసీబీ చర్యలను కొంతలో కొంత నియంత్రించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత, విభజన ఇబ్బందులు చక్కపడ్డాయి అనుకున్న తరుణంలో బహుశా సీఎం ప్రభుత్వ పరంగా ఉండే అవినీతిని కంట్రోల్ చేసే పనిపై దృష్టి పెట్టి ఉండొచ్చు. అవినీతిని నియంత్రించినప్పుడే అభివృద్ధి సాధ్యం అన్న మూల సిద్ధాంతం కేసీఆర్ నమ్మటం వల్ల కాబోలు ప్రభుత్వ చర్యలు గమనంలో ఉన్నాయి.

జిల్లా జడ్జి స్థాయిలో ఉన్న వారితో పాటు ప్రాసిక్యూటర్లను కూడా తెలంగాణ ఏసీబీ అవినీతి కేసుల్లో పట్టుకోవటం నిజంగా సాహసమే. జ్యుడిషియరీ స్వతంత్రంగా వ్యవహరించే వ్యవస్థ. ఏసీబీ చర్యలకు జ్యుడిషియరీ ఆమోదం ఉందోలేదో తెలియదు. కానీ ఈ స్థాయిలో న్యాయవ్యవస్థలోని అవినీతిని కూడా ఏసీబీ వెలికి తీస్తున్నదంటే ఆశ్చర్యకరమైన, ఆమోదయోగ్యమైన పరిణామంగా భావించక తప్పదు.

> ఎన్ని అవినీతి నిరోధక చర్యలు తలపెట్టినా, చాణక్యుడు చెప్పిన ఒక మాట జ్ఞప్తికి వస్తుంది. చేపకు నీరు ఎంత అవసరమో అవినీతి ఉద్యోగికి అంత అవసరం అని! అది పాత కాలం నాటి మాట అని నిరూపించే సమయం ఆసన్నమైంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అభివృద్ధి కోసం ఉద్యోగుస్థులు తమ వంతు ప్రయత్నం చేస్తున్న తరుణంలో, అధినేత కనుసన్నల్లో అవినీతి నియంత్రణ తప్పక సాధ్యపడుతుందనే నమ్మకం ఏర్పడుతున్నది. నమ్మకం వమ్ము కాకుండా ఉండాలి

అవినీతి అంతం అనే స్లోగన్ ప్రోత్సహించటానికి స్ఫూర్తినిస్తుంది. కానీ అంతం అనేది సాధ్యపడదని అందరికీ తెలుసు. అయితే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఏసీబీని దూసుకొని పొమ్మని ప్రోత్సహిస్తే చాలు బలమైన నియంత్రణ సాధ్యపడుతుందని ఘంటాపథంగా చెప్పొచ్చు. అవినీతి మీద సీఎం కేసీఆర్ దృష్టి సారించటం వల్ల ప్రభుత్వ పనితీరులో మార్పు సాధ్యపడుతుందనే ఆశ చాలామందికి కలుగుతున్నది.

ప్రభుత్వం ముఖ్యంగా అధినేత ఏసీబీ పనితీరులో ప్రభుత్వ జోక్యం ఉండదన్న సంకేతం ప్రభుత్వంలోని పెద్దలకూ, అధికారులకు చేరేటట్లు చేస్తే చాలు, జరిగే అవినీతిలో సగ భాగం నియంత్రించబడుతుంది. ఆ శాఖలో పనిచేసే వారికి సౌకర్యాలు పెంచటంతో పాటు, ఇంటర్నల్ విజిలెన్స్ మెకానిజం డెవలప్ చేస్తే ఏసీబీ కూడా తప్పులు చేయకుండా కంట్రోల్‌లో ఉంటుంది. కేసులను సత్వరం పరిష్కరించే మార్గాలను కనుగొనటంతో పాటు కోర్టులను పెంచే చర్య కూడా సత్వరం తీసుకోవాలి. సంవత్సర కాలంలో పెట్టిన ప్రతి కేసూ పరిష్కరించబడిన నాడు కొంత అవినీతికి అడ్డు వేసినట్టే. శాఖల్లోనే కాదు ఏసీబీలో కూడా ఆలస్యం అమృతాన్ని విషంగా మారుస్తుంది. అందుకే 'రెడ్ టేపిజం' కనుమరుగు అయ్యే చర్యలు తలపెట్టక తప్పదు.

ఎన్ని అవినీతి నిరోధక చర్యలు తలపెట్టినా, చాణక్యుడు చెప్పిన ఒక మాట జ్ఞప్తికి వస్తుంది. చేపకు నీరు ఎంత అవసరమో అవినీతి ఉద్యోగికి అంత అవసరం అని! అది పాత కాలం నాటి మాట అని నిరూపించే సమయం ఆసన్నమైంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అభివృద్ధి కోసం ఉద్యోగుస్థులు తమ వంతు ప్రయత్నం చేస్తున్న తరుణంలో, అధినేత కనుసన్నల్లో అవినీతి నియంత్రణ తప్పక సాధ్యపడుతుందనే నమ్మకం ఏర్పడుతున్నది. నమ్మకం వమ్ము కాకుండా ఉండాలి.

(వ్యాసకర్త: రిటైర్డ్ ఐపీఎస్ అధికారి)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

# మీ చెత్త మాకొద్దు బాబోయ్!

## చెత్త నిండిన ఐదు కంటైనర్లు అమెరికాకు తిప్పి పంపిన ఇండోనేషియా



**జకార్తా:** తమ దేశాన్ని చెత్త కుప్పగా మార్చేందుకు ఏ మాత్రమూ అంగీకరించబోమని ఇండోనేషియా తెగేసి చెప్పింది. కేవలం మాటలతో సరిపుచ్చకుండా తమ దేశానికి వచ్చిన చెత్త నిండిన ఐదు కంటైనర్లను అమెరికాకు తిప్పిపంపి ఘాటు సందేశాన్నిచ్చింది. అమెరికాలోని సీటెల్ నౌకాశ్రయం నుంచి పేపర్ వేస్టేజ్ అని పేర్కొంటూ ఐదు కంటైనర్లు ఇండోనేషియాలోని సురబయా నగరానికి గత మార్చిలో వచ్చాయి. కస్టమ్స్ డాక్యుమెంట్లలో పేపర్ వేస్టేజ్ అని స్పష్టంగా పేర్కొన్నా.. వాటిలో బాటిళ్లు, ప్లాస్టిక్ చెత్త, డైపర్లు నిండి ఉండటాన్ని గుర్తించారు. 'మా దేశాన్ని చెత్త కుప్పగా మార్చేందుకు అంగీకరించం. కస్టమ్స్ పత్రాల్లో ఒకటి చెప్పి మరొకటి పంపడం సరికాదు. అందుకే ఆ చెత్తను అమెరికాకు తిప్పిపంపాలని నిర్ణయించాం' అని ఇండోనేషియా పర్యావరణ శాఖ ఉన్నతాధికారి సయిద్ ముహధర్ చెప్పారు. ఇండోనేషియా తిప్పిపంపుతున్న ఐదు కంటైనర్లు కెనడా కంపెనీవి. ఇప్పటికే ఫిలిప్పీన్స్ తమ దేశానికి వచ్చిన టన్నుల కొద్ది వ్యర్థాలను కెనడాకు తిప్పిపంపింది. ఇటీవలి వరకు చైనా ప్రపంచవ్యాప్తంగా భారీగా చెత్తను దిగుమతి చేసుకొనేది. తమ దేశంలో పర్యావరణాన్ని సంరక్షించుకోవాలన్న నిర్ణయంతో ఇకపై చెత్త తీసుకోకూడదంటూ చైనా తలుపులు మూసేసింది.

# వాన నీటిని ఒడిసి పట్టండి

## నీరు వృథా కాకుండా చర్యలు చేపట్టండి

## సర్పంచులకు ప్రధాని మోదీ లేఖలు



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ గ్రామాల సర్పంచ్‌లకు లేఖలురాశారు. వానాకాలం సమీపించడంతో వర్షం నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. వర్షం నీరు వృథా కాకుండా చర్యలు చేపట్టి గ్రామాల్లో నీటి సమస్యను నివారించాలని కోరారు. జిల్లా కలెక్టర్ల ద్వారా ఈ లేఖలు ఆయా గ్రామ సర్పంచ్‌లకు చేరాయి. మోదీ స్థానమైన వారణాసి పరిధిలోని 637 మంది సర్పంచ్‌లకు ఈ లేఖలు అందినట్లు తెలుస్తున్నది. ప్రధాని మోదీ ఈ లేఖలను హిందీలో రాశారు. 'ప్రియమైన సర్పంచ్ గారికి, నమస్కారం. పంచాయతీలోని సోదర, సోదరీమణులు ఆరోగ్యంగా ఉన్నారని ఆశిస్తున్నాను. మరికొన్ని రోజుల్లో వానాకాలం ప్రారంభంకానుంది. మనకు సరిపడా నీరిచ్చిన దేవుడికి కృతజ్ఞత చెప్పుకోవాలి. వాన నీరు వృథా కాకుండా తగిన చర్యలు చేపట్టాలి. గ్రామ సభలు జరిపి ప్రజలకు నా సందేశాన్ని వినిపించండి. వర్షం నీటిని ఎలా సంరక్షించాలి అన్న దానిపై అంతా చర్చించండి' అని పేర్కొన్నారు. ప్రతి వర్షపు నీటిబొట్టు ఒడిసి పట్టేందుకు తగిన చర్యలు చేపడతారన్న నమ్మకం ఉందన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, చెరువులు, ఇంకుడు గుంతలు తవ్వకంతో వర్షం నీటిని సంరక్షించుకోవచ్చని సర్పంచులకు మోదీ సూచించారు.

# రైళ్లల్లో నో మసాజ్

## రైల్వే శాఖ ప్రతిపాదన ఉపసంహరణ

న్యూఢిల్లీ: ప్రయాణికులకు రైళ్లల్లోనే మసాజ్ చేయాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు రైల్వే శాఖ శనివారం తెలిపింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి మొదలయ్యే 39 రైళ్లల్లో మసాజ్ సేవలను అందుబాటులోకి తేవాలని కొందరు అధికారులు ప్రతిపాదించారని, తల, మెడ, కాళ్లకు మసాజ్ చేయించుకుంటే, ప్రయాణికులు డబ్బులు చెల్లించాలని ప్రతిపాదించినట్లు వెల్లడించింది. ఈ ప్రతిపాదనపై ప్రయాణికులతోపాటు ప్రజా ప్రతినిధుల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రైళ్లల్లో మహిళల ముందు మసాజ్ చేయించుకోవడం భారత సంస్కృతికి విరుద్ధమని వాళ్లు చెప్పారని తెలిపింది. దీంతో ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది.

# సమానత్వం ప్రాతిపదికన చర్చలు

## భారత్‌తో తాము కోరుకునేది ఇదేనన్న పాక్ మంత్రి ఖురేషీ



**బిష్‌కెక్:** సమానత్వం, సమ గౌరవం ప్రాతిపదికన భారత్‌తో చర్చలు జరుగాలని తాము కోరుకుంటున్నామని, దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది భారతేనని పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి షా మహ్మద్ ఖురేషీ చెప్పారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్‌కెక్‌లో జరుగుతున్న షాంఘై కో ఆపరేషన్ సదస్సు (ఎస్సీవో)లో పాల్గొనడానికి వచ్చిన ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకోవడానికి పాక్‌తో చర్చలు జరుపాలా? వద్దా? అన్న విషయాన్ని భారత్ తేల్చుకోవాలని, ఇప్పుడు బంతి భారత్ కోర్టులోనే ఉన్నదన్నారు. చర్చల కోసం పాక్ పదేపదే భారత్‌కు ఎందుకు విజ్ఞప్తి చేస్తున్నదని విలేకరులు ప్రశ్నించగా.. పొరుగు దేశం ఎన్నికల మైండ్‌సెట్‌తో వ్యవహరిస్తున్నదని, కానీ తాము మాత్రం సమస్యల పరిష్కారాన్ని కోరుకుంటున్నామని, అందుకే చర్చల కోసం భారత్‌కు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చర్చల కోసం రెండు వారాల కిందట కూడా భారత్‌కు లేఖ రాశానన్నారు. కాగా 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్ర దాడి జరిగినప్పటి నుంచి భారత్, పాక్ మధ్య మాటలు లేవు. తర్వాత పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చర్చలు జరుపుదామని పలుసార్లు భారత్‌కు ప్రతిపాదించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తేనే చర్చలకు అంగీకరిస్తామని తేల్చి చెప్పారు.



# విషవాయువుకు ఏడుగురు బలి

## ఒకరిని రక్షించబోయి మిగతావారంతా మృతి

## గుజరాత్‌లో ఘటన

**వడోదర:** సెప్టిక్‌ట్యాంకును శుభ్రం చేస్తుండగా వెలువడిన విషవాయువుతో ఏడుగురు మరణించారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి తర్వాత గుజరాత్ వడోదర జిల్లా ఫార్తికుయి గ్రామ హోటల్‌లో జరిగింది. 'సెప్టిక్ ట్యాంకును శుభ్రం చేసేందుకు ముందుగా ఓ పారిశుద్ధ్య కార్మికుడు అందులోకి దిగాడు. ఎంతకీ బయటకు రాకపోవడంతో



అతని కోసం మరో ముగ్గు రు పారిశుద్ధ్య కార్మికులు, ఆ వెంటనే ముగ్గురు హోటల్ సిబ్బంది వెళ్లి.. ఆ విషవాయువుతో ఊపిరాడక వాళ్లంతా చనిపోయారు' అని వడోదర ఇంచార్జి కలెక్టర్ కిరణ్ జవేరి తెలిపారు. విషయం తెలియగానే తాము మున్సిపల్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర సహాయ సిబ్బంది అక్కడకు చేరుకుని, 3 గంటల పాటు శ్రమించి మృతదేహాలను వెలికితీశామన్నారు. హోట ల్ యజమాని హసన్ అబ్బాస్ అస్మాయిల్ బొరానియా పరారీలో ఉన్నాడన్నారు. గుజరాత్ ప్రభుత్వం ఒక్కో మృతుడి కుటుంబానికి 4 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని ప్రకటించింది. హోటల్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

## రాజకీయ హింసపై

# నివేదిక పంపండి

## బెంగాల్ సర్కార్‌కు కేంద్ర హోంశాఖ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు చేపట్టిన సమ్మె.. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ హింసపైనా వేర్వేరు నివేదికలు పంపాలని మమతా బెనర్జీ ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ నోటీసులు జారీచేసింది. దవాఖానల వద్ద పటిష్ఠ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె శనివారానికి ఐదో రోజుకు చేరుకున్నది. గత నాలుగేండ్లలో కొనసాగిన రాజకీయ హింసతో 160 మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర హోంశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. 2016 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ హింసతో పశ్చిమబెంగాల్‌లోని అధికార యంత్రాంగం, పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజలకు భద్రత కల్పించడంలో విఫలమయ్యారని కేంద్రం పేర్కొంది. ఏండ్ల తరబడి సాగుతున్న రాజకీయ హింస తీవ్ర ఆందోళనకరం అని పేర్కొంది. 2016-19 మధ్య ఎన్నికల సంబంధ రాజకీయ హింస పెరిగిందని గుర్తు చేసింది. 2019లో ఇప్పటివరకు 773 హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపింది.




కోల్‌కతాలోని ఎన్ఆర్ఎస్ దవాఖానలో జూడాల ఆందోళన

### ముగ్గురు టీఎంసీ కార్యకర్తల హతం

ముర్షిదాబాద్ జిల్లాలో శనివారం ముగ్గురు తృణమూల్ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. అందరూ ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ముందు వీరి బంధువు అల్తాఫ్ హుస్సేన్ కూడా హత్యకు గురయ్యారు.




మెదడువాపు వ్యాధితో బాధపడుతున్న తన బంధువును రిక్షాపై కోల్‌కతాలోని ప్రభుత్వ దవాఖానకు తోడ్కొని వచ్చిన ఓ వ్యక్తి

## కొనసాగుతున్న

# వైద్యుల సమ్మె

## ఆందోళన విరమించాలన్న సీఎం విజ్ఞప్తిని తోసిపుచ్చిన జూడాలు




- ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపణ
- అన్ని డిమాండ్లకు సమ్మతిస్తున్నట్లు సీఎం మమతాబెనర్జీ వెల్లడి
- తక్షణమే విధుల్లో చేరాలని వైద్యులకు విజ్ఞప్తి
- ఎస్మా ప్రయోగించబోమని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 15:** పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్ల (జూడాల) సమ్మె ఐదో రోజుకు చేరుకున్నది. వారికి మద్దతుగా ఢిల్లీలోని పలు దవాఖానలకు చెందిన వైద్యులు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నారు. రాష్ట్ర సచివాలయంలో చర్చలకు రావాలని సీఎం మమతా బెనర్జీ ఇచ్చిన పిలుపును వైద్యులు తిరస్కరించారు. తమ భద్రతపై భయాందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య సేవలు స్తంభించిపోయిన నేపథ్యంలో వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అన్ని డిమాండ్లకు సమ్మతించిందని చెప్పారు. మరోవైపు వైద్యుల సమ్మెపై నివేదిక ఇవ్వాలని కేంద్ర హోం శాఖ రాష్ట్రానికి అడ్వైజరీని జారీచేసింది. దీనిపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొన్నేండ్లుగా హత్యలు నమోదవుతున్న ఉత్తర్‌ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు అడ్వైజరీని జారీచేయాలని దీటుగా బదులిచ్చారు. కాగా వైద్యుల రక్షణకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ గవర్నర్ కేసరీనాథ్ త్రిపాఠి ముఖ్యమంత్రికి లేఖరాశారు. ప్రతిష్టంభనను తొలిగించేందుకు పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని కోరారు. గవర్నర్‌తో తాను మాట్లాడడని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ఆయనకు వివరించానని అనంతరం సీఎం తెలిపారు. సమ్మెలో పాల్గొంటున్న వైద్యులపై తమ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించబోదని ఆమె స్పష్టం చేశారు. చర్చలకు జూడాలు రాకపోవడంతో శనివారం సాయంత్రం 5 గంటలకు ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మాకు చట్టాలు ఉన్నాయి. అయితే వాటిని ఉపయోగించడం లేదు. జూనియర్ డాక్టర్లపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోం. వారి భవిష్యత్తును ఇబ్బందులపాలు చేయం' అని ఆమె చెప్పారు. నీల్ రతన్ సర్కార్ మెడికల్ కాలేజ్, దవాఖాన(ఎన్ఆర్ఎస్ఎంసీహెచ్)లో సోమవారం రాత్రి వైద్యులపై ఓ రోగి బంధువులు దాడి చేసిన విషయం తెలిసిందే. దీన్ని నిరసిస్తూ జూడాలు ఆందోళన బాట పట్టారు. 'జూడాల కోసం శుక్రవారం ఐదు గంటలు వేచిచూశా. ఈరోజు (శనివారం) అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకున్నా. రాజ్యాంగ వ్యవస్థ పట్ల మీరు కొంచెం గౌరవం చూపాలి' అని మమత పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యుల సామూహిక రాజీనామాలపై ఆమె స్పందిస్తూ.. అవి చట్టపరంగా చెల్లుబాటు కావని చెప్పారు. 'తాను సమర్థురాలిని కాదని జూడాలు భావిస్తే.. వారు గవర్నర్ లేదా ప్రధాన కార్యదర్శి, పోలీస్ కమిషనర్‌తో మాట్లాడుకోవచ్చు' అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

**బహిరంగ చర్చకైతేనే వస్తాం**

అంతకుముందు సచివాలయంలో చర్చకు రావాలన్న మమత పిలుపును వైద్యులు తిరస్కరించారు. తమకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయానికి బదులుగా ఎన్ఆర్ఎస్ మెడికల్ కళాశాల, దవాఖానలో బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రతిష్టంభనను తొలిగించేందుకు సీఎం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. 'మేం విధుల్లో చేరేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నాం, అయితే సమస్య పరిష్కారానికి సీఎం వైపు నుంచి నిజాయితీతో కూడిన ప్రయత్నాలు జరుగడం లేదు' అని జూనియర్ డాక్టర్స్ జాయింట్ ఫోరమ్ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. తనను కలిసేందుకు కొందరు ప్రతినిధులు వచ్చారని సీఎం పేర్కొనడాన్ని జూడాలు ఖండించారు. తమ ప్రతినిధులు ఎవ్వరూ సీఎంను కలవడానికి వెళ్లలేదని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం తీరుపై ప్రతిపక్షాలు మండిపడ్డారు. వైద్యుల సమ్మె పట్ల ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ధ్వజమెత్తాయి. మమత తన ఇగోను పక్కనబెట్టి, సమస్యను పరిష్కరించాలని స్పష్టం చేశాయి.

**మమతకు 48 గంటల అల్టిమేటం**

జూనియర్ డాక్టర్ల డిమాండ్లను 48 గంటల్లోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరవధిక దీక్షకు దిగుతామని మమత సర్కారుకు ఢిల్లీలోని ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ దవాఖానలకు చెందిన రెసిడెంట్ డాక్టర్లు అల్టిమేటం జారీ చేశారు. కోల్‌కతాలో సహచర వైద్యులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం విధులను బాయ్‌కాట్ చేసిన ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్(ఆర్డీఏ) వైద్యులు శనివారం ఆందోళనలకు విరామమిచ్చారు. మరోవైపు జూడాలపై దాడికి నిరసనగా ఢిల్లీలోని పలు దవాఖానలకు చెందిన వైద్యులు శనివారం కూడా ఆందోళన కొనసాగించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీ, దవాఖాన, ఆర్ఎంఎల్ దవాఖాన, ఢిల్లీ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాలైన జీటీబీ దవాఖాన, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దవాఖాన, సంజయ్ గాంధీ మెమోరియల్ హాస్పిటల్, డీడీయూ వైద్యశాలకు చెందిన వైద్యులు ఆందోళనల్లో పాల్గొన్నారు. అయితే ఈ దవాఖానల్లో అత్యవసర సేవలు మాత్రం కొనసాగాయి. నిరసనకు సంకేతంగా హెల్మెట్లు, బ్యాండేజీలతో విధులకు హాజరుకావడాన్ని కొనసాగించాలని వైద్యులు నిర్ణయించారు.

### వైద్యులపై దాడికి పాల్పడితే కఠిన శిక్షలు



వైద్యులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చే విషయాన్ని పరిశీలించాలని కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ శనివారం అన్ని రాష్ట్రాలను కోరారు. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. ఐఎంఏ సమర్పించిన ముసాయిదా చట్టాన్ని కూడా అందుకు జతపరిచారు. అలాగే వైద్యులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు ఐఎంఏ నిరసనలకు పిలుపునిచ్చిన మరునాడే ఆయన ఈ మేరకు లేఖ రాయడం గమనార్హం. వైద్యులపై దాడులకు చెక్ పెట్టేలా కేంద్ర చట్టాలను సవరించాలని ఐఎంఏ శుక్రవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెకు కూడా ఐఎంఏ పిలుపునిచ్చింది.

# మహిళా పోలీసు సజీవదహనం

- ముందు కత్తితో పొడిచి ఆపై పెట్రోల్ పోసి దారుణంగా హత్య
- నిందితుడు కూడా పోలీసే; కేరళలో ఘటన



**మవలిక్కర (కేరళ), జూన్ 15:** కేరళలో ఓ మహిళా కానిస్టేబుల్ (సీవోపీ)ను మరో కానిస్టేబుల్ దారుణంగా హత్య చేశాడు. కత్తితో పొడిచి అనంతరం పెట్రోల్ పోసి నిప్పుపెట్టాడు. అలప్పుజ జిల్లాలోని వళ్లికున్నం ప్రాంతానికి చెందిన సౌమ్య పుష్పకరన్ పౌర పోలీసు అధికారి (సీవోపీ)గా పనిచేస్తున్నారు. శనివారం విధులు పూర్తయిన తర్వాత ఆమె తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎజాస్ అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆమెను కారులో వెంబడించి ఢీకొట్టడంతో ఆమె కిందపడిపోయారు. వెంటనే దుండగుడు పదునైన కత్తితో ఆమెపై దాడి చేశాడు. పరుగెత్తుతుండగా వెంటాడి పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మరణించారు. నిందితుడు ఎజాస్‌కు కూడా 40 శాతం కాలిన గాయాలయ్యాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని దవాఖానకు తరలించారు. ఎజాస్ ఎందుకు ఈ దారుణానికి పాల్పడ్డాడన్నది తెలియరాలేదు. మృతురాలు సౌమ్య పుష్పకరన్‌కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె భర్త విదేశాల్లో పనిచేస్తున్నాడు.

# మన్మోహనుడు లేని రాజ్యసభ

- ముగిసిన మాజీ ప్రధాని పదవీ కాలం
- 28 ఏండ్లపాటు అసోం నుంచి ఎగువ సభకు ప్రాతినిధ్యం
- 10 ఏండ్లు ప్రధానిగా.. ఆరేండ్లు విపక్ష నేతగా మన్మోహన్



**న్యూఢిల్లీ, జూన్ 15:** రాజ్యసభ పదవీ కాలం శుక్రవారం ముగియడంతో మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను పార్లమెంట్ మిస్ కానున్నది. 1991లో తొలిసారి అసోం నుంచి రాజ్యసభకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. నాటి నుంచి ఇప్పటివరకు ఆయన అసోం నుంచే రాజ్యసభకు ఎన్నికయ్యారు. నాడు సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన మన్మోహన్ సింగ్.. 2008 నాటి ఆర్థిక మాంద్యం ప్రభావం మనదేశంపై పడకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అసోంలో కాంగ్రెస్ పార్టీకి 25 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. రాజ్యసభకు ఎన్నికవ్వాలంటే 43 మంది సభ్యుల మద్దతు కావాలి. అఖిలభారత యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్)కు చెందిన 13 మంది ఎమ్మెల్యేలు మద్దతునిచ్చినా ఆయన ఎన్నికయ్యేందుకు అవసరమైన సంఖ్యాబలం కంటే ఐదు సీట్లు తక్కువ. ప్రస్తుతం రాజ్యసభ సీట్లు ఖాళీ అయిన రాష్ట్రాల నుంచి మన్మోహన్ సింగ్‌ను కాంగ్రెస్ ఎగువసభకు ఎన్నుకోలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ గుజరాత్ నుంచి మినహా రాజ్యసభకు సభ్యుడిని ఎన్నుకునే సంఖ్యా బలం లేదు. రెండుసార్లు దేశ ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్‌ను రాజ్యసభకు పంపాలంటే ప్రస్తుత సభ్యుడితో రాజీనామా చేయించాల్సి ఉంటుంది. కానీ ఆ ప్రతిపాదనను కూడా కాంగ్రెస్ పార్టీ పరిశీలించడం లేదు. 28 ఏండ్ల పాటు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్.. 2004-14 మధ్య పదేండ్ల పాటు సభా నాయకుడిగా, ఆరేండ్ల పాటు విపక్ష నేతగా ఉన్నారు. కాగా, మరో మాజీ ప్రధాని దేవెగౌడ లేకుండానే పార్లమెంట్ సమావేశాలు జరుగనున్నాయి. ఇటీవలి ఎన్నికల్లో దేవెగౌడ ఓటమిపాలయ్యారు.

# కులపోళ్లకు 'ముక్క' పెట్టాలంతే!

## అప్పటి వరకు కుల, గ్రామ బహిష్కరణే

## లైంగికదాడి బాధితురాలి తండ్రికి కులపెద్దల షరతు



**రాజ్‌గఢ్:** కులపోళ్లను పిలిచి మాంసాహార విందు ఇస్తేనే లైంగికదాడికి గురైన కుమార్తెకు శుద్ధి చేసినట్టు అవుతుందని మధ్యప్రదేశ్ రాజ్‌గఢ్ జిల్లాలోని ఓ గ్రామ పంచాయితీ పెద్దలు తీర్మానించారు. ఓ తక్కువ కులానికి చెందిన వ్యక్తి చేతిలో లైంగికదాడికి గురైందన్న కారణంతో బాధితురాలి తండ్రికి షరతులు విధించారు. ఈ ఏడాది జనవరిలో ఓ 16 ఏండ్ల బాలిక ఇంటికి వెళ్తుండగా ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడు. అప్పట్లోనే నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు జుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా పెద్దల పంచాయితీపై బాలిక కుటుంబసభ్యులు గురువారం మహిళా, శిశుసంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టామని, బాధితురాలి తండ్రి ఆరోపణల్లో వాస్తవంలేదని అధికారులు తేల్చిచెప్పారు.

# ఆసియాలో పెనుముప్పుగా ఉగ్రవాదం

## విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్

**దుశాంబే, జూన్ 15:** ఆసియాలో ఉగ్రవాదం పెనుముప్పుగా తయారైందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. ఉగ్రవాదాన్ని, బాధితుల్ని ఎప్పటికీ ఒక్కటిగా పరిగణించకూడదని తెలిపారు. శనివారం తజికిస్థాన్ రాజధాని దుశాంబేలో జరిగిన కాన్ఫరెన్స్ ఆన్ ఇంట్రాక్షన్, కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెజూర్స్ ఇన్ ఆసియా (సీఐసీఏ) సదస్సులో ఆయన మాట్లాడుతూ సీఐసీఏలోని దేశాలు కూడా ఉగ్రవాద బాధితులేనని తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటానికి సీఐసీఏ దేశాలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.

# రేపు తీరం దాటనున్న 'వాయు'

## గంటకు 125 కి.మీ. వేగంతో ఈదురుగాలులు

## అప్రమత్తంగా గుజరాత్ ప్రభుత్వం

**అహ్మదాబాద్, జూన్ 15:** అరేబియా సముద్రంలో ఏర్పడిన 'వాయు' తుఫాన్ అల్పపీడనంగా మారి సోమవారం సాయంత్రంలోగా మరింత బలహీన పడి ఉత్తర గుజరాత్ కోస్తా వద్ద తీరం దాటొచ్చునని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం తెలిపింది. తుఫాన్ పశ్చిమ నైరుతి పోర్‌బందర్‌కు 275 కిమీ, వెరవాల్‌కు పశ్చిమ నైరుతి దిశగా 330 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని, శనివారం ఉదయం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న 'వాయు' తుఫాన్ మరింత బలహీనపడి అల్పపీడనంగా మారి పశ్చిమ దిశగా ప్రయాణించవచ్చునని పేర్కొంది. 17వ తేదీ సాయంత్రానికి సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల మధ్య 'వాయు' తుఫాన్ తీరం దాటుతుందని పేర్కొంది. తుఫాన్ ప్రభావం ఇంకా తీవ్రంగానే ఉన్నదని, సౌరాష్ట్రలో భారీ వర్షపాతం నమోదైనట్లు ఆ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పంకజ్ కుమార్ తెలిపారు.



## బీహార్‌లో మరో పది మంది

# పిల్లలు మృతి

## 73కు చేరుకున్న చిన్నారుల మరణాలు

**పాట్నా/ముజాఫర్‌పూర్, జూన్ 15:** బీహార్‌లో మెదడువాపు వ్యాధితో శనివారం మరో పది మంది చిన్నారులు మరణించారు. దీంతో కేవలం 15 రోజుల్లో ఈ వ్యాధితో మరణించిన వారి సంఖ్య 73కు చేరుకుంది. మృతుల్లో ఎక్కువ మంది 10 ఏండ్లలోపు వారే ఉన్నారు. ఈ మరణాలన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీకృష్ణ మెడికల్ కాలేజ్, దవాఖాన.. ఓ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న కేజ్రీవాల్ దవాఖానలో చోటుచేసుకున్నాయి. మరోవైపు కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్ శనివారం నేరుగా శ్రీకృష్ణ మెడికల్ కాలేజ్, దవాఖానకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మరణాలకు కారణాన్ని తెలుసుకోవడానికి నార్వే నుంచి ఓ బృందం వచ్చిందని, శాంపిల్స్‌ను సేకరించి పుణెలోని ల్యాబొరేటరీకి పంపిందని పేర్కొన్నారు.

# 350 లక్షల కోట్ల ఆర్థికశక్తి

మూడో పేజీ తరువాయి...

పథకాలు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా సాధించిన విజయాలకు తార్కాణాలని పేర్కొన్నారు. సాధికారత, జీవన సౌలభ్యం ప్రతి భారతీయుడికీ కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్దేశించుకున్న లక్ష్యాలను అక్టోబర్ 2నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ చేరుకోవాలని, అలాగే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తికానున్న 2022 నాటికి సాధించాల్సిన లక్ష్యాలను చేరుకునేందుకు కార్యాచరణ త్వరగా ప్రారంభించాలని సూచించారు. దేశ ఎగుమతులు పెంచాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కరువును కట్టడి చేసేందుకు సమర్థ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 'పర్ డ్రాప్, మోర్ క్రాప్' వ్యూహాన్ని అమలుచేయాలని సూచించారు.

**రైతు పథకాలు సకాలంలో లబ్ధిదారులకు చేరాలి..**

2022నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. దీన్ని సాధించేందుకు మత్స్యశాఖ, పశు సంవర్ధక, ఉద్యానవనాలు, పండ్లు, కూరగాయలపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం కిసాన్ పథకంతోపాటు రైతుల కోసం చేపట్టిన ఇతర పథకాలు సకాలంలో లబ్ధిదారులకు చేరాలని స్పష్టం చేశారు. వ్యవసాయంలో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ పెట్టుబడులు పెంచాలని, లాజిస్టిక్స్‌ని బలోపేతం చేయాలని, సరైన మార్కెట్‌ను కల్పించాల్సి ఉన్నదని చెప్పారు. వామపక్ష తీవ్రవాదాన్ని ప్రస్తావిస్తూ.. నక్సల్ హింసకు వ్యతిరేకంగా పోరు ప్రస్తుతం నిర్ణయాత్మక దశలో ఉందని తెలిపారు. హింసను దీటుగా ఎదుర్కొంటూనే, అభివృద్ధిని కూడా వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.

**ఆయుష్మాన్ భారత్‌లో చేరండి..**

వైద్య రంగంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పలు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, 2022నాటికి వాటిని సాధించాలని స్పష్టం చేశారు. 2025 నాటికి టీబీని నిర్మూలించాల్సిన లక్ష్యాన్ని ప్రస్తావించారు. ఆయుష్మాన్ భారత్ కింద పీఎంజేఏవై పథకాన్ని ఇంకా అమలు చేయని రాష్ట్రాలు, త్వరగా ఆ పథకంలో చేరాలని కోరారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ లక్ష్య సాధనలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. వెనుకబడిన జిల్లాల్లో సుపరిపాలనపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పరిపాలన మెరుగవడం వల్ల ఈ జిల్లాల్లోని కొన్నింటిలో మంచి పురోగతి సాధ్యమైందని చెప్పారు. అభివృద్ధిలో వెనుకబడిన 115 జిల్లాల సత్వర పురోగతికి కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. కాగా పాలకమండలి సమావేశానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ సీఎం కే చంద్రశేఖర్‌రావు, పంజాబ్ సీఎం అమరీందర్ సింగ్ హాజరుకాలేదు. అనారోగ్య కారణాల వల్ల హాజరుకాలేకపోయిన అమరీందర్ సింగ్.. తనకు బదులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రిని పంపారు. ఈ సమావేశానికి హాజరుకాబోనని బెంగాల్ సీఎం మమత ఇదివరకే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆర్థిక అధికారాలు లేని నీతి ఆయోగ్‌తో రాష్ట్రాలకు ఎలాంటి ఉపయోగం లేదని, ఈ భేటీకి హాజరుకావడం వృథా అని ఆమె ఇంతకుముందు ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

**ఏపీకి 'జీవన రేఖ'ప్రత్యేక హోదా :జగన్**

ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాల్సిన అవసరం ఉన్నదని ఆ రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. శనివారం నీతి ఆయోగ్ సమావేశంలో జగన్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా కల్పిస్తామన్న హామీతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ఆదాయం ఉన్న హైదరాబాద్ తెలంగాణకు వెళ్లిందని, రాజధాని లేకుండానే నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటైందన్నారు. వ్యవసాయ ఆధారిత ఆంధ్రప్రదేశ్‌కు రెవెన్యూ లోటు ఉన్నదన్నారు. గత ప్రభుత్వ అవినీతి విధానాల వల్ల నిరుద్యోగం ప్రబలిపోయిందని, ఏపీకి పెట్టుబడులు రాక కొద్ది కాలంలోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీకి ప్రత్యేక హోదా జీవన రేఖ అని జగన్ నొక్కి చెప్పారు. ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తామని 2014 బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

**పాయింట్ల పట్టిక**

| స్థానం | జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే. | ర.రే | పా |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆస్ట్రేలియా | 5 | 4 | 1 | 0 | +0.81 | 8 |
| 2. | న్యూజిలాండ్ | 4 | 3 | 0 | 1 | +2.16 | 7 |
| 3. | ఇంగ్లండ్ | 4 | 3 | 1 | 0 | +1.55 | 6 |
| 4. | భారత్ | 3 | 2 | 0 | 1 | +0.53 | 5 |
| 5. | శ్రీలంక | 5 | 1 | 2 | 2 | -1.77 | 4 |
| 6. | వెస్టిండీస్ | 4 | 1 | 2 | 1 | +0.66 | 3 |
| 7. | దక్షిణాఫ్రికా | 5 | 1 | 3 | 1 | -0.20 | 3 |
| 8. | బంగ్లాదేశ్ | 4 | 1 | 2 | 1 | -0.71 | 3 |
| 9. | పాకిస్థాన్ | 4 | 1 | 2 | 1 | -1.79 | 3 |
| 10. | అఫ్ఘనిస్థాన్ | 4 | 0 | 4 | 0 | -1.63 | 0 |

ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ఫ.తే- ఫలితం తేలనివి, ర.రే - నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు,

వరల్డ్ కప్‌లో నేడు | భారత్ X పాకిస్థాన్ - 3 గం. | స్టార్ స్పోర్ట్స్‌లో

అత్యధిక పరుగులు **343** ఫించ్ (ఆస్ట్రేలియా)

అత్యధిక వికెట్లు **13** స్టార్క్ (ఆస్ట్రేలియా)

# భారత్-పాక్ సంగ్రామం

## విశ్వవేదికపై తలపడనున్న చిరకాల ప్రత్యర్థులు

### అజేయ రికార్డును కొనసాగించాలని కోహ్లీ..

### చరిత్ర తిరగ రాయాలని సర్ఫరాజ్ తహతహ

రోజు కూలీ నుంచి.. రాష్ట్రపతి వరకు, గల్లీ పోరగాళ్ల నుంచి.. ఢిల్లీ పౌరుల దాకా ఒళ్లంతా కండ్లు చేసుకొని ఎదురు చూసే మహాసంగ్రామానికి మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. ఓ వైపు వర్షాలు.. మరోవైపు ఏకపక్ష విజయాలతో చప్పగా సాగుతున్న ప్రపంచకప్‌నకు వన్నెతెచ్చే హై ఓల్టేజ్ మ్యాచ్.. భారత్, పాకిస్థాన్ సమరానికి రంగం సిద్ధమైంది. విశ్వకప్ వేదికగా చిరకాల ప్రత్యర్థిని ఎదురుపడ్డ ప్రతిసారి చిత్తు చేసిన చరిత్ర ఒకరిదైతే.. దాన్ని తిరగరాయడమే పనిగా పెట్టుకొని పావులు కదుపుతున్న కసి మరొకరిది. నరాలు తెగే ఉత్కంఠ సన్నివేశాలకు.. రోమాలు నిక్క బొడుచుకునే ఉద్వేగ భరిత దృశ్యాలకు దాయాదుల సమరం వేదిక కానుంది. ఇక్కడ గెలిచినోడు రాకింగ్.. ఓడినోడు బ్యాకింగ్, ఆడినోడు హీరో.. ఆడనోడు జీరో. గెలిపిస్తే పూల వర్షం.. ఓడగొడితే రాళ్ల వర్షం. కేవలం మ్యాచ్ మాత్రమే కాదు 22 గజాల పిచ్‌పై 22 మంది తలపడే మహాసంగ్రామం. యావత్ క్రికెట్ జగత్తు ఆసక్తిగా.. ఆత్రుతగా ఎదురుచూస్తున్న అసలు సిసలు సమరం. పైకి చూసేందుకు కేవలం మరో మ్యాచ్‌లానే కనిపిస్తున్నా.. కోట్ల మంది ఆశలను మోస్తున్న ఆటగాళ్లకు మాత్రం ఒత్తిడిలో ప్రపంచ యుద్ధానికి ఏమాత్రం తీసిపోదు. శతకోటి మంది ఆశీర్వచనాలు వెంట ఉన్న విరాట్ సేనను విజయం వరించాలని ఆశిద్దాం.






**మాంచెస్టర్:** విశ్వవేదికపై అత్యంత ఆసక్తికర సమరానికి సమయం ఆసన్నమైంది. ఆదివారం ఇక్కడి ఓల్డ్ ట్రాఫర్డ్ పిచ్‌పై చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. సామాజిక మాధ్యమాలు మోతెక్కిస్తున్నాయి. ప్రసార మాధ్యమాలు హోరెత్తిస్తున్నాయి. మాజీలు తమ జ్ఞాపకాలను తాజా చేసుకుంటుంటే.. విశ్లేషకులు భూతద్దాలు చేతబట్టి బలాబలాల గురించి పూసగుచ్చినట్లు వివరిస్తున్నారు. 'ప్రారంభించిన పదిహేను నిమిషాల్లోనే టికెట్లన్నీ అమ్ముడుపోయాయి. రికార్డు స్థాయిలో 4 లక్షల మంది ఈ మ్యాచ్ టికెట్ల కోసం అభ్యర్థనలు పంపారు'అని ఐసీసీ అధికారికంగా చెబుతున్నా ఆ సంఖ్య 4 కోట్లకు మించే ఉంటుందనేది సగటు అభిమాని ఆలోచన. 'ప్రపంచకప్ నెగ్గకపోయినా ఫర్వాలేదు.. భారత్‌పై గెలిస్తే అదే చాలని పాకిస్థానీలు భావిస్తున్నారు'ఇవి మీరో నేనో అన్న మాటలు కావు పాక్ సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఇంజమాముల్ హక్ నోటి నుంచి జాలువారిన ఆణిముత్యాలు. ఈ ఒక్క ఉదాహరణ చాలు పాకిస్థాన్‌లో ఈ మ్యాచ్‌కు ఉన్న క్రేజేంటో చెప్పడానికి. 'ఇది ఇరు దేశాల మధ్య యుద్ధం కాదు.. మామూలు మ్యాచ్‌లాగే చూడండి'అని పాక్ మాజీ కెప్టెన్ వకార్ యూనిస్ అంటున్నా.. వాస్తవం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నది. ప్రపంచకప్ వేదికగా పాకిస్థాన్ చేతిలో ఇంతవరకు ఒక్కసారి కూడా ఓడని భారత్ అదే రికార్డు కొనసాగించాలని చూస్తుంటే.. ఎలాగైనా చరిత్ర తిరగ రాయాలని సర్ఫరాజ్ సేన ఆకాంక్షిస్తున్నది. అసలు సిసలు పోరుకు వరుణుడు అడ్డంకి కలిగించొద్దని భారత్, పాక్‌తో పాటు యావత్ ప్రపం చ క్రికెట్ ప్రేమికులు కోరుకుంటున్నారు.



సుదీర్ఘంగా సాగే టోర్నీలో ఇంకా చాలా మ్యాచ్‌లు ఉన్నాయి. జట్టు సభ్యులెవరూ ఒత్తిడి దరిచేరనివ్వడం లేదు. ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. వాతావరణం ఎవరి చేతుల్లోనూ లేదు. దేనికైన మానసికంగా సిద్ధంగా ఉన్నాం. అభిమానులతో పోలిస్తే.. ఆటగాళ్ల ఆలోచన తీరు భిన్నంగా ఉంటుంది.

\- విరాట్ కోహ్లీ, భారత కెప్టెన్

**6-0**

ప్రపంచకప్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన ఆరు మ్యాచ్‌ల్లోనే భారత్ జయభేరి మోగించింది.

**పిచ్, వాతావరణం**

ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై పచ్చిక ఎక్కువగా లేదు. వికెట్ స్వింగ్, సీమ్‌కు అనుకూలించినా.. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. టాస్ గెలిచిన జట్టు లక్ష్యఛేదనకు మొగ్గు చూపనుంది. మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది.

## సై అంటున్న కోహ్లీ అండ్ కో..

బలమైన బ్యాటింగ్ ఆర్డర్, చక్కటి పేస్ బౌలింగ్, ఆల్‌రౌండర్ల అండదండలతో టీమ్‌ఇండియా పటిష్ఠంగా కనిపిస్తున్నది. ధవన్ గైర్హాజరీలో రోహిత్ శర్మతో పాటు ఓపెనర్‌గా రానున్న లోకేశ్ రాహుల్‌పై ఒత్తిడి అధికంగా ఉంటుందనడంలో సందేహం లేదు. గత ప్రపంచకప్‌లో పాక్‌పై సెంచరీతో అదరగొట్టిన కెప్టెన్ విరాట్ కోహ్లీ.. ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలువాల్సిన అవసరం ఉంది. నాలుగో స్థానంపై మళ్లీ సందిగ్ధత నెలకొంది. ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో సీనియర్ దినేశ్ కార్తీక్ వైపు మొగ్గుచూపుతారా.. లేక బౌలింగ్ చేయగలిగే విజయ్ శంకర్‌ను ఆడిస్తారా చూడాలి. మిడిలార్డర్‌లో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, హార్దిక్ పాండ్యా ఫామ్‌లో ఉండటం కలిసొచ్చే అంశం. పాక్‌పై మంచి బౌలింగ్ రికార్డు ఉన్న కేదార్ జాదవ్ బ్యాట్‌తోనూ రాణిస్తే భారత్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రానే కీలకం కానుండగా.. మణికట్టు మాయగాళ్లు కుల్దీప్, చహల్ ఎలా రాణిస్తారనేది కీలకం. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాక్ చేతిలో ఓడిన భారత్.. ఆ తర్వాత ఆఫ్ స్పిన్నర్లను పక్కన పెట్టి కుల్చా జోడీని రంగంలోకి దించింది. మధ్య ఓవర్లలో ప్రభావం చూపే వీరిద్దరూ ఈ మ్యాచ్‌లోనూ చెలరేగాలని భావిస్తున్నారు. పేస్‌కు సహకరించే పిచ్‌పై షమీని తుదిజట్టులోకి తీసుకునే అవకాశాలనూ కొట్టిపారేయలేం. భారత్, పాక్ మ్యాచ్ అనగానే టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు.. దాయాది బౌలింగ్‌కు మధ్య పోరు ఖాయం అనే అంచనాలు ఉంటాయి. ఈసారి కూడా పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. నిప్పులు చెరిగే బంతులతో అదరగొడుతున్న పాక్ పేసర్ మొహమ్మద్ ఆమిర్‌ను మనవాళ్లు ఎలా ఆడతారనేది అతిపెద్ద సమస్య. నాణ్యమైన పేస్‌ను ఎదుర్కోవడంలో తడబడే రోహిత్ శర్మ.. ఆమిర్‌పై ఎలాంటి గేమ్‌ప్లాన్ అమలు చేస్తాడో. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఓ సెంచరీ.. మరో అర్ధసెంచరీతో ఫామ్‌లో కనిపిస్తున్న హిట్‌మ్యాన్ మరోసారి హిట్టైతే.. పాక్‌కు కష్టాలు తప్పకపోవచ్చు. 'ఆమిర్‌పై దూకుడే మంత్రంగా బ్యాటింగ్ చేయండి'అని క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహా పాటిస్తే భారీ స్కోరు ఖాయమే.

## అనిశ్చితే అదనపు బలంగా..

తమదైన రోజున ఎంతటి జట్టునైనా మట్టికరిపించే పాకిస్థాన్.. నిలకడలేమే ప్రధాన బలంగా బరిలో దిగనుంది. గత 13 మ్యాచ్‌ల్లో పన్నెండింట ఓడిన పాక్ గెలిచిన ఆ ఒక్క మ్యాచ్ ప్రపంచకప్ హాట్ ఫేవరెట్, ఆతిథ్య ఇంగ్లండ్‌పై కావడం వారి అనిశ్చితికి నిదర్శనంగా నిలుస్తున్నది. ప్రతిసారి బౌలింగ్ ప్రధాన బలంగా బరిలో దిగే పాకిస్థాన్‌కు ఈసారి ఇమామ్, ఫఖర్, బాబర్, హఫీజ్, సర్ఫరాజ్, మాలిక్‌తో బ్యాటింగ్ కూడా పటిష్ఠంగా ఉంది. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని చెలరేగిపోవాలని ఆ దేశ మాజీలంతా సూచిస్తున్న వేళ పాక్ పరాక్రమం చూపాలని భావిస్తున్నది. టాపార్డర్‌లో 50కి పైగా సగటు ఉన్న ఇమామ్, ఫఖర్, బాబర్.. భారత పేస్ ప్రధానస్త్రం బుమ్రాను ఎదుర్కొనేదానిపైనే ఆ జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. ఇప్పటికే పాకిస్థాన్ కోహ్లీగా గుర్తింపు పొందిన బాబర్ ఆజమ్ టాపార్డర్‌లో కీలకం కానున్నాడు. యూట్యూబ్‌లో విరాట్ బ్యాటింగ్ వీడియోలు చూసి మెళకువలు నేర్చుకుంటున్నానంటున్న బాబర్ వాటిని ఏ మేరకు ఆచరణలో పెడతాడో చూడాలి. బౌలింగ్‌లో ఆమిర్ తురుపుముక్క కాగా.. వహాబ్ రియాజ్, షాహీన్ షా అఫ్రిది కూడా ప్రమాదకరమే.

**తుది జట్లు (అంచనా)**

**భారత్:** రోహిత్, రాహుల్, కోహ్లీ (కెప్టెన్), శంకర్/కార్తీక్, ధోనీ, జాదవ్, పాండ్యా, భువనేశ్వర్, కుల్దీప్, చహల్ /షమీ, బుమ్రా.

**పాకిస్థాన్:** ఇమామ్, ఫఖర్, బాబర్, హఫీజ్, సర్ఫరాజ్ (కెప్టెన్), సోహైల్, మాలిక్/ఇమాద్, షాదాబ్, రియాజ్, ఆమిర్, షాహీన్.

**1** ఇరు జట్ల మధ్య మాంచెస్టర్‌లో ఒకే మ్యాచ్ జరగ్గా అందులో టీమ్‌ఇండియానే విజయం వరించింది. 1999 ప్రపంచకప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో భారత్ 47 పరుగుల తేడాతో గెలిచింది.

ఫేవరెట్ మత్తులో బరిలో దిగితే భారత్‌కే ప్రమాదం. చాంపియన్స్ ట్రోఫీలో అదే కొంప ముంచింది. ఉదాసీనతకు తావులేకుండా జాగ్రత్తగా ఆడాలి. పాకిస్థాన్‌ను అంచనా వేయడం ఎప్పుడైనా కష్టమే.

\- సౌరభ్ గంగూలీ, భారత మాజీ కెప్టెన్




# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి



హైదరాబాద్

ఉన్నత విద్యా సంబంధ విషయాలపై తెలంగాణ ప్రభుత్వానికి సలహాలు అందించడానికి మరియు ఉన్నత విద్యా అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడుట కొరకు తెలంగాణ ఉన్నత విద్యా మండలిని ప్రభుత్వం 2014లో స్థాపించినది.

**ఉన్నత విద్యామండలి విధులు:**

1. ప్రణాళిక మరియు సమన్వయము, 2. విద్యకు సంబంధించిన విధులు, 3. సలహాలకు సంబంధించిన విధులు

**తెలంగాణలో ఉన్నత విద్య పరిస్థితి:**

రాష్ట్ర విభజన అనంతరం అత్యవసర పరిస్థితులలో రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి మరియు తెలంగాణ అడ్మిషన్స్ మరియు ఫి రెగ్యులేటరీ కమిటీ మరియు 11 విశ్వ విద్యాలయాలకు ఉప కులపతులను నియమించవలసిన అవసరం ఏర్పడినది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉన్నత విద్యా మండలి విశ్వ విద్యాలయాలకు సంబంధించిన ఉప కులపతులతో 6 సమావేశాలను నిర్వహించినది. ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశ్యం విశ్వ విద్యాలయాలలో విద్యా మరియు పరిశోధన కార్యక్రమాల అభివృద్ధి మరియు బయోమెట్రిక్ సిస్టమ్స్, సిసి కెమెరాల అవస్థాపన మరియు నిరంతర తనిఖీల ద్వారా విశ్వ విద్యాలయాలలో విద్యా, ఆర్థిక మరియు పరిపాలన క్రమశిక్షణ పెంపొందించుట. విశ్వ విద్యాలయాలలో ఉన్న 1551 భోదనా సిబ్బంది ఖాళీలను గుర్తించి అందులో 1061 ఖాళీలలో మొదటి దశలో నియమించుటకు మిగిలిన 490 ఖాళీలను తర్వాత పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది. 2017-18 సంవత్సరం బడ్జెట్‌లో విశ్వ విద్యాలయాలలో మౌలిక వసతులు, ప్రయోగశాలలు మరియు వసతి గృహాల అభివృద్ధి కొరకు 962 కోట్ల రూపాయలు కేటాయించింది. ప్రధానంగా 3 విశ్వ విద్యాలయాలు (ఉస్మానియా విశ్వ విద్యాలయం (A+), JNTU హైదరాబాద్, కాకతీయ విశ్వ విద్యాలయం (A) NAAC అక్రిడేషన్‌ను సెప్టెంబర్ 2017లో సాధించాయి. మిగిలిన విశ్వ విద్యాలయాలు కూడా NAAC అక్రిడేషన్ సాధించుటకు చర్యలు తీసుకొనబడుతున్నవి.

**ఉన్నత విద్యలో సంస్కరణలు:**

1. అన్ని డిగ్రీ కళాశాలలలో online ద్వారా ప్రవేశాలు చేపట్టడం- ప్రతిభావంతులైన విద్యార్థులు వారికి ఇష్టమైన కాలేజీలో ప్రవేశం పొందే అవకాశం కల్పించుట

2. CBCS (ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం) - అన్ని డిగ్రీ కోర్సులలో ప్రవేశపెట్టడం జరిగింది

**వర్కింగ్ కమిటీల ఏర్పాటు:**

1. విద్యార్థులు internships మరియు పరిశ్రమలతో interface కార్యకలాపాలు, 2. పాఠ్యంశాలు మరియు ఇతర సంస్కరణలు

3. విశ్వ విద్యాలయాలలో incubators ఏర్పాటు

**తెలంగాణ రాష్ట్రములో ఉన్నత విద్యా ప్రణాళిక:**

* ఉన్నత విద్యలో ఉద్భవిస్తున్న సమస్యలపై దృష్టి సాధించటం. * ఔచిత్యం, రూపకలప్ప మరియు పరిశోధన, * విద్యా విషయక ప్రమాణాలు, పరిశోధన మరియు విద్యాసంబంధమైన సంస్కృతిని మెరుగుపరచడానికి ప్రేరణ ఇవ్వడం, * విద్యాపరిపాలన మరియు ఉన్నత విద్య యొక్క పాలనను బలోపేతం చేయడం, * బోధనా ఆవిష్కరణలను ప్రోత్సహించడం, * నాణ్యత మరియు అక్రిడేషన్ వ్యవస్థను సులభతరం చేయడం, * ఇమ్మర్షన్ మేనేజ్మెంట్ మరియు సులభతరం కార్యక్రమాలు ప్రారంభించడం. * విశ్వ విద్యాలయాల మధ్య సమన్వయము. * విశ్వ విద్యాలయాలకు ప్రపంచీకరణలో భాగస్వామ్యం కల్పించటం. * ఆవిష్కరణ ప్రోత్సహించడం, పొదుగుదల మరియు వ్యవస్థాపకత. * పరిశ్రమలను విశ్వ విద్యాలయాలతో సమన్వయము చేయడం. * సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించుట. * విద్యా క్యాలెండర్ రూపొందించి, అనుసరించడం కట్టుబడి ఉండటం. * బయోమెట్రిక్ సిస్టమ్‌ను మరియు CC కెమెరాలను వ్యవస్థాపించడం. * బడ్జెట్‌ను ఉపయోగించుకొని సమర్థవంతంగా మౌలిక వసతులను కల్పించడం. * ప్రభుత్వంచే మంజూరు చేయబడ్డ పోస్టులలో అధ్యాపకుల నియామకాన్ని చేపట్టడం.* Ph.D ప్రవేశాలను క్రమబద్దీకరించడం. * అన్ని విభాగాలలో ఐ.సి.టి. మరియు ఐటీ సేవల వినియోగం పెరిగింది. * విద్యార్థులకు నియామకాలు మరియు మార్గనిర్దేశం చేయడం. * విశ్వ విద్యాలయాలలో వివిధ కన్సల్టెన్సీ సేవల ద్వారా నిధుల సమీకరణ, కొత్త కోర్సులు మరియు పరిశోధనా ప్రాజెక్టులు ప్రవేశపెట్టడం. *అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించడం. * ప్రతిభావంత అధ్యాపకులు మరియు పరిశోధకులకు పురస్కార యంత్రాంగం అభివృద్ధి పరచుట.

సం/- కార్యదర్శి,

తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, హైదరాబాద్


# ఎఫ్ఐహెచ్ సిరీస్ భారత్‌దే

### ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం

**భువనేశ్వర్:** ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్ టోర్నీ ఆసాంతం అద్భుతమైన ఆటతో అదరగొట్టిన భారత పురుషుల హాకీ జట్టు తుదిపోరులోనూ సత్తా చాటింది. శనివారం ఇక్కడి కళింగ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 5-1 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. వరుణ్ కుమార్(2ని.,49ని.), హర్మన్‌ప్రీత్ సింగ్(11ని., 25ని.) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, వివేక్ ప్రసాద్ (35ని.) ఓ గోల్ చేయడంతో టీమ్‌ఇండియా తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది. రిచర్డ్ పొట్జ్(53ని) దక్షిణాఫ్రికాకు ఏకైక గోల్ అందించాడు. మ్యాచ్ ప్రారంభమైన రెండో నిమిషంలోనే వచ్చిన తొలి పెనాల్టీ కార్నర్‌ను టీమ్‌ఇండియా ఆటగాడు వరుణ్ సద్వినియోగం చేసుకొని గోల్ చేశాడు. అప్పటి నుంచి ఏ దశలోనూ భారత్ దూకుడు తగ్గించలేదు. 11 నిమిషంలో వచ్చిన మరో పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచాడు. దీంతో తొలి క్వార్టర్‌లోనే భారత్ 2-0తో మెరుగైన ఆధిక్యాన్ని సాధించింది. అలాగే హాఫ్ టైమ్‌కు ఐదు నిమిషాల ముందు హర్మన్‌ప్రీత్ మరో గోల్‌తో చెలరేగాడు. అప్పటికే 3-0 ఆధిక్యంలో ఉండగా.. 35వ నిమిషంలో వివేక్ ప్రసాద్ గోల్ సాధించాడు. 49 నిమిషంలో దక్కిన పెనాల్టీకార్నర్ సాయంతో వరుణ్ కుమార్ తన రెండో గోల్ కొట్టాడు. దీంతో భారత్ 5-0తో మ్యాచ్ సొంతం చేసుకుంటుందని అనుకుంటుండగా.. 53న నిమిషంలో దక్షిణాఫ్రికా ఆటగాడు రిచర్డ్ పొట్జ్ గోల్ కొట్టాడు. ముగింపు కార్యక్రమానికి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌తో పాటు హాకీ ఇండియా చీఫ్ నరిందర్ బాత్రా హాజరయ్యారు. కాగా మహిళల ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్‌లో భారత్ 4-1తో ఉరుగ్వేపై భారీ విజయం సాధించింది.






# సురేఖకు రెండు కాంస్యాలు

### ఆర్చరీ ప్రపంచ చాంపియన్‌షిప్

**డెన్‌బాచ్(నెదర్లాండ్స్):** ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో తెలుగమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ మెరిసింది. శనివారం జరిగిన వేర్వేరు ఈవెంట్లలో తన అద్భుత ప్రదర్శనతో సురేఖ దేశానికి రెండు కాంస్య పతకాలు అందించింది. తొలుత కాంపౌండ్ మహిళల ఈవెంటు కాంస్య పతక పోరులో సురేఖ, ముస్కాన్ కిరార్, రాజ్ కౌర్ త్రయం 229-226 తేడాతో టర్కీ జట్టుపై విజయం సాధించింది. ఆది నుంచి తమదైన ఆధిపత్యం ప్రదర్శించిన భారత త్రయం.. టర్కీకి దీటైన పోటీనిచ్చింది. సాయంత్రం జరిగిన కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగం కాంస్య మ్యాచ్‌లో సురేఖ 10-9 తేడాతో ప్రపంచ నంబర్‌వన్ యెసిమ్ బోస్టన్(టర్కీ)పై అద్భుత విజయం సొంతం చేసుకుంది. ఇరువురు హోరాహోరీగా తలపడటంతో ఐదు రౌండ్లు ముగిసే సరికి స్కోరు 145-145తో సమమైంది. దీంతో విజేతను నిర్ణయించేందుకు జరిగిన షూటౌట్‌లో సురేఖ విజయం సాధించి కాంస్యాన్ని ముద్దాడింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రెండు కాంస్యాలు గెలువడం సంతోషంగా ఉందని గేమ్ అనంతరం సురేఖ పేర్కొంది. మరోవైపు ఆదివారం రికర్వ్ టీమ్ విభాగం ఫైనల్లో భారత పురుషుల జట్టు చైనాతో తలపడుతుంది. 2005లో రజతాన్ని చేజిక్కించుకున్న భారత్.. ఈసారి ఎలాగైనా స్వర్ణం కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.

# బోణీ కొట్టిన దక్షిణాఫ్రికా

**కార్డిఫ్:** ప్రపంచకప్‌లో పరాజయాల పరంపరకు దక్షిణాఫ్రికా ముగింపు పలికింది. నిలువాలంటే గెలువక తప్పనిసరి పరిస్థితుల్లో జూలు విదిల్చింది. శనివారం అఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీలు 9 వికెట్ల తేడా(డక్‌వర్త్ లూయిస్ పద్ధతి)తో ఘన విజయం సాధించి మెగాటోర్నీలో బోణీ కొట్టారు. అఫ్ఘన్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని ఒక వికెట్ కోల్పోయి 28.4 ఓవర్లలో 131 పరుగులు చేసింది. ఓపెనర్ డికాక్(72 బంతుల్లో 68, 8ఫోర్లు) అర్ధసెంచరీతో అదరగొట్టాడు. పసలేని అఫ్ఘన్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ ఆమ్లా(41 నాటౌట్)తో కలిసి జట్టు విజయంలో కీలకమయ్యాడు. ఆది నుంచే దూకుడు ప్రదర్శిస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అయితే కెప్టెన్ నైబ్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన డికాక్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత ఫెల్కువాయోతో కలిసి ఆమ్లా జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. అంతకుముందు వర్షం అంతరాయం కల్గించడంతో 48 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో అఫ్ఘన్ 34.1 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. సఫారీ బౌలర్లు ఇమ్రాన్ తాహిర్(4/29), మోరిస్(3/13) విజృంభించి అఫ్ఘన్‌ను కుప్పకూల్చారు. తాహిర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# ఫించ్ శతక్కొట్టుడు

**లండన్:** మెగాటోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా వరుస విజయాలతో దూసుకెళుతున్నది. ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు సొంతం చేసుకున్న కంగారూలు సెమీఫైనల్ బెర్తుకు చేరువయ్యారు. శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 335 పరుగుల లక్ష్యఛేదనలో లంక..స్టార్క్(4/55), రిచర్డ్‌సన్(3/47), కమ్మిన్స్(2/38) పేస్ ధాటికి 45.5 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు దిముత్ కరుణరత్నె(97), కుశాల్ పెరెరా(52) అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. వీరిద్దరి ఆట చూస్తే లక్ష్యాన్ని అలవోకగా అధిగమిస్తుందా అనిపించింది. కానీ పోరాటానికి పెట్టింది పేరైన ఆసీస్ పుంజుకుని పోటీలోకి వచ్చింది. ఓపెనర్లు మినహా ఆ తర్వాత బ్యాట్స్‌మెన్ ఎవరూ నిలదొక్కుకోకపోవడంతో లంక ఓటమి వైపు నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్..కెప్టెన్ ఫించ్(132 బంతుల్లో 153, 15ఫోర్లు, 5సిక్సులు) సూపర్ సెంచరీకి తోడు స్మిత్(59 బంతుల్లో 73, 7ఫోర్లు, సిక్స్) అర్ధసెంచరీతో ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో 334/7 స్కోరు చేసింది. ఉడాన(2/57), డిసిల్వా (2/40) రెండేసి వికెట్లు తీశారు. సెంచరీతో రాణించిన ఫించ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**సంక్షిప్త స్కోర్లు: ఆస్ట్రేలియా:** 50 ఓవర్లలో 334/7(ఫించ్ 153, స్మిత్ 73, ఉడాన 2/57, డిసిల్వా 2/40), **శ్రీలంక:** 45.5 ఓవర్లలో 247 ఆలౌట్(కరుణరత్నె 97, కుశాల్ పెరెరా 52, స్టార్క్ 4/55, రిచర్డ్‌సన్ 3/47)

### ఖని, కొత్తగూడెంలో సింగరేణి నర్సింగ్ కళాశాలలు

**గోదావరిఖని, నమస్తే తెలంగాణ:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, భద్రాద్రి కొత్తగూడెంలో బీఎస్సీ నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ డిమాండ్ మేరకు యాజమాన్యం కోల్‌బెల్ట్ ఏరియా పరిధి లో రెండుచోట్ల నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో ఒకటి గోదావరిఖనిలో, మరొకటి కొత్తగూడెంలో ఏర్పాటు చేయనున్నట్టు శుక్రవారం టీబీజీకేఎస్‌తో జరిగిన స్ట్రక్చర్ (నిర్మాణాత్మక) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలో స్కూల్స్, పాలిటెక్నిక్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల నిర్వహిస్తుండగా, నర్సింగ్ కాలేజీ ఏర్పాటుపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శాంతిభద్రతల్లో తెలంగాణే నంబర్ వన్

- హైదరాబాద్‌లో ఉగ్రజాడలు లేవు
- హోంమంత్రి మహమూద్ అలీ



వరంగల్ అర్బన్ జిల్లా మామునూరులో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ. చిత్రంలో ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, పసునూరి, ఎమ్మెల్యేలు వొడితెల, దాస్యం, అరూరి రమేశ్ తదితరులు

**వరంగల్ ప్రధాన ప్రతినిధి-నమస్తే తెలంగాణ:** ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో దేశంలోనే తెలంగాణ మొద టి స్థానంలో ఉన్నదని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. తీవ్రవాద కార్యకలాపాల కు హైదరాబాద్ అడ్డాగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యల ను ఆయన ఖండించారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత 40 శాతం క్రైం రేట్ తగ్గిందన్నారు. హైదరాబాద్‌లో ఒక గంట కూడా కర్ఫ్యూ విధించిన దాఖలాలు కానీ, అల్లర్లు జరిగిన సందర్భా లు లేవన్నారు. దేశంలోనే అత్యంత సురక్షితమై న, శాంతిభద్రతలకు నెలవైన ప్రాంతం ఏదైన ఉన్నదంటే ఒక్క తెలంగాణ మాత్రమేనని ఆయ న స్పష్టం చేశారు. శనివారం వరంగల్‌లో హోం మంత్రి పర్యటించారు. మామునూర్ నాలుగో బెటాలియన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం హసన్‌పర్తి మోడల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, పోలీస్ కమిషనరేట్‌లో సమీక్షించారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యు డు కెప్టెన్ లక్ష్మీకాంతరావు నివాసంలో హోం మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం పోలీసు శాఖకు రూ.700 కోట్లు ఖర్చుచేసిందన్నారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇప్పటికే 10,500 పోలీస్ ఉద్యోగాల భర్తీ చేపట్టామని, మరో 17 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదన్నారు. రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, క్రైంరేట్ 40 శాతం తగ్గి చర్లపల్లి వంటి జైళ్లు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రం శాంతిభద్రతలతో సుభిక్షంగా ఉన్నదన్నారు. దేశంలోనే తొలిసారిగా రూ.350 కోట్లతో హైదరాబాద్‌లో కమాండ్ కంట్రోల్ యూనిట్ పూర్తిగా శాటిలైట్ సహాయంతో నిర్వహించే బృహత్తర కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. సమావేశంలో ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్, మేయర్ గుండా ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి

- నిర్మల్ బడిబాటలో మంత్రి అల్లోల

**నిర్మల్ అర్బన్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌లోని వెంకటాపూర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మంత్రి పాల్గొని పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యంతో భోజ నం, ఏటా రెండు జతల స్కూల్ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, బాలికలకు హెల్త్‌కిట్లు అందిస్తూ గొప్ప మార్పునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదన్నారు.



నిర్మల్‌లో చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

**ఎన్టీపీసీలో బడిబాట..**

**జ్యోతినగర్:** ఉన్నత విద్యాభ్యాసంతోనే పిల్లలు అభివృద్ధి బాట పడుతారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎన్టీపీసీ పీకే రామయ్యకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన బడిబాటలో చిన్నారులచే అక్షరభ్యాసం చేయించారు.



# శరవేగంగా ఆర్‌ఎఫ్‌సీఎల్ పనులు

- డిసెంబర్‌లో యూరియా ఉత్పత్తికి ఏర్పాట్లు
- పరిశీలించిన కలెక్టర్ శ్రీదేవసేన



గోదావరిఖనిలోని ఆర్‌ఎఫ్‌సీఎల్ కర్మాగారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దేవసేన

**గోదావరిఖని, నమస్తే తెలంగాణ:** పెద్దపల్లి జిల్లా రామగుండంలో పునఃప్రారంభం కానున్న ఎరువుల కర్మాగారం పనులు ఊపందుకున్నాయి. గతంలో మూతపడిన రామగుండం ఎఫ్‌సీఐ స్థానంలో గ్యాస్ ఆధారితంగా నిర్మిస్తున్న రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్)ను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. రూ.5,254.8 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కర్మాగారం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 90.99శాతం పనులు పూర్తయినట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం నుంచి రామగుండం వరకు 365 కిలోమీటర్ల మేర జరుగుతున్న గ్యాస్ పైపులైన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. 0.5 టీఎంసీల నీటిని జిల్లాలోని ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి తీసుకోనుండగా, 27 కిలోమీటర్ల పైపులైన్ పనులు పూర్తికావచ్చాయి. యూరియా, అమ్మోనియా రవాణా కోసం నగరంలోని గౌతమీనగర్ సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు రహదారి అనుసంధానం చేసే పనులు చురుగ్గా సాగుతున్నాయి. కర్మాగారంలో కూలింగ్ టవర్లు, కంప్రెషర్ ఎయిర్ సిస్టం, డీఎం వాటర్ ప్లాంట్, అమ్మోనియా ట్యాంకు, స్విచ్ యార్డులు, నైట్రోజన్ ప్లాంట్, ఫిల్లింగ్ టవర్లు, బ్యాగింగ్ ప్లాంట్ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రామగుండం ఆర్‌ఎఫ్‌సీఎల్ ప్లాంట్‌ను శనివారం పెద్దపల్లి కలెక్టర్ శ్రీదేవసేన తనిఖీ చేసి, డిసెంబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.



కేంద్ర జలవనరుల శాఖకు చెందిన ఇంజినీర్ల బృందం శనివారం నాగార్జునసాగర్‌లో పర్యటించింది. డ్యాం, క్రస్ట్‌గేట్లు, గ్యాలరీ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాలను వారు సందర్శించారు. - నందికొండ



నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రాష్ట్ర చైర్మన్ సీవీ రాములు వరంగల్ అర్బన్, రూరల్ కలెక్టర్లు ప్రశాంత్‌జీవన్‌పాటిల్, హరితతో కలిసి శనివారం ఎంజీఎంను సందర్శించారు. పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన అధికారులకు సూచించారు. - వరంగల్, నమస్తే తెలంగాణ

# గులాబీ గుబాళింపు

- మరో 8 ఎంపీపీలు టీఆర్‌ఎస్‌వే
- వాయిదా పడిన స్థానాలకు ఎన్నికలు
- 437 ఎంపీపీలకు చేరిన గులాబీ బలం
- రెండు చోట్ల మళ్లీ వాయిదా



మహబూబ్‌నగర్ ఎంపీపీగా ఎన్నికైన సుధాశ్రీకి మిఠాయి తినిపిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో మరో ఎనిమిది మండల పరిషత్ పీఠాలు టీఆర్‌ఎస్ ఖాతాలోకి చేరాయి. ఈనెల 7న జరిగిన మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో 18 చోట్ల కోరం లేక వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆయా ఎంపీపీలకు శనివారం ఎన్నికలు నిర్వహించగా, 8 ఎంపీపీలను టీఆర్‌ఎస్సే కైవసం చేసుకున్నది. ఇప్పటికే 429 మండల పరిషత్ పీఠాలపై గులాబీ జెండా ఎగురగా.. తాజాగా గెలుపొందిన వాటితో మొత్తం 437కు చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆలపల్లి ఎంపీపీ స్థానం, ముల్కలపల్లి కోఆప్షన్ సభ్యుడు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. మొత్తం ఒక కోఆప్షన్, రెండు ఎంపీపీ, మూడు వైస్ ఎంపీపీ స్థానాల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి.

**18 మండలాల్లో ఎన్నికలు**

ఇటీవల వాయిదాపడ్డ 18 మండలాల్లో శనివారం ఎంపీపీ ఎన్నికలు నిర్వహించగా, మళ్లీ రెండు వాయిదా పడ్డాయి. 16 స్థానాల్లో 8 స్థానాలను టీఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి టీఆర్‌ఎస్ అభ్యర్థి సోన భూక్యా, మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ ఎంపీపీగా టీఆర్‌ఎస్ అభ్యర్థి బి సుధాశ్రీ, సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి ఎంపీపీగా టీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రియాంక, నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము ఎంపీపీగా టీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ పద్మ, సూర్యాపేట జిల్లా చిల్కూరు ఎంపీపీగా టీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రశాంతకుమారి, రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ ఎంపీపీగా టీఆర్‌ఎస్‌కు చెందిన అనితా వెంకట్, జనగామ జిల్లా తరిగొప్పుల ఎంపీపీగా టీఆర్‌ఎస్‌కు చెందిన జొన్నగాని అనిత, జయశంకర్ భుపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఎంపీపీగా టీఆర్‌ఎస్ అభ్యర్థి బాన్సోడ రాణీబాయి విజయం సాధించారు. మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ ఎంపీపీగా రాథోడ్ పుందాలిక్, జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎంపీపీగా కోల జమున, రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఎంపీపీగా గౌరారం పద్మ గెలిచారు. జగిత్యాల ఎంపీపీగా మ్యాదరి వనిత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఎంపీపీగా భూక్యా విజయలక్ష్మి, మెదక్ జిల్లా టేక్మాల్ ఎంపీపీగా చింత స్వప్న, నల్లగొండ జిల్లా చందంపేట ఎంపీపీగా ఎం పార్వతి, కేతేపల్లి ఎంపీపీగా పెరుమాండ్ల శేఖర్ గెలిచారు.

## గొంతులో ద్రాక్ష ఇరుక్కొని చిన్నారి మృతి

**చిన్నకోడూరు:** ద్రాక్షపండు గొంతులో ఇరుక్కొని 9 నెలల బాలుడు మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంరామన్నపల్లెలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బోడ భూపతిరెడ్డి, లత దంపతుల 9నెలల కుమారుడు వసంత్‌రెడ్డి ఇంట్లో ఉన్న ద్రాక్ష పండును మింగడంతో అది గొంతులో ఇరుక్కుపోయింది. గమనించిన కుటుంబీకులు బాలుడిని దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు.

## కలెక్టర్ చొరవతో విద్యార్థికి గురుకులంలో సీటు



అడ్మిషన్ చేయిస్తున్న బుగ్గారం ఆర్‌ఐ తిరుపతి

**బుగ్గారం:** జగిత్యాల కలెక్టర్ శరత్ చొరవతో సబ్బు నాగచైతన్య అనే విద్యార్థికి చివరి నిమిషంలో గురుకులంలో సీటు లభించింది. బుగ్గారం మండలం మద్దునూర్‌కు చెందిన నాగచైతన్య గురుకులంలో 5వ తరగతికి ప్రవేశ పరీక్ష రాయగా పెద్దపల్లి జిల్లా వెంకటాపూర్ గురుకులంలో సీటు వచ్చింది. కానీ, అలాట్‌మెంట్ లెటర్‌లో పాఠశాల వివరాలు స్పష్టంగా లేనందున వేరే వారి సలహా మేరకు కాటారం గురుకులానికి వెళ్లగా అక్కడి ప్రిన్సిపాల్ తమ పాఠశాలలో సీటు రాలేదని చెప్పి పంపించాడు. అంతంత మాత్రం చదువుకున్న నాగచైతన్య తల్లి లక్ష్మి అంతదూరం ప్రయాణించి వెళ్లాక సీటు లేదు అనడంతో ఆందోళనకు గురై స్పృహ తప్పి పడిపోగా అక్కడ ఉన్న ఓ ఉద్యోగి వారికి భోజనం పెట్టించి జగిత్యాల కలెక్టర్ శరత్‌ను కలిస్తే సమస్య తీరుతుందని తెలుపగా శుక్రవారం లక్ష్మి కలెక్టర్ శరత్‌ను కలిసి తన బాధను చెప్పుకున్నది. స్పందించిన కలెక్టర్ శరత్, నాగచైతన్య హాల్‌టికెట్, అలాట్‌మెంట్ లెటర్‌ను పరిశీలించి విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సీటు ఎక్కడ వచ్చిందో తెలుసుకున్నారు. విద్యార్థికి పెద్దపల్లి జిల్లా మంథని మండలం వెంకటాపూర్‌లో సీటు వచ్చిందని తెలుసుకున్న కలెక్టర్ వారిని ప్రత్యేక వాహనంలో అక్కడికి తీసుకెళ్లి స్వయంగా అడ్మిషన్ ఇప్పించాలని తాసిల్దార్ కరీంను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ తిరుపతి విద్యార్థిని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి గురుకులంలో ప్రవేశం కల్పించారు.

# ట్రిపుల్ ఐటీ ప్రవేశ జాబితా విడుదల

- 68 శాతం బాలికలు, 32 శాతం బాలురకు సీట్లు
- 25 నుంచి కౌన్సెలింగ్ : వీసీ అశోక్‌కుమార్

**బాసర :** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలలో 2019-20 సంవత్సరానికి ప్రవేశాల జాబితాను శనివారం కళాశాలలో వీసీ అశోక్‌కుమార్ విడుదల చేశారు. జాబితాను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు. శనివారం 1404 సీట్ల జాబితాను విడుదల చేశారు. మిగిలిన 96 సీట్లను స్పోర్ట్స్, పీహెచ్, క్యాప్‌లకు త్వరలోనే జాబితా విడుదల చేస్తామని వీసీ అశోక్ తెలిపారు. ఈసారి బాలికలు 68 శాతం (960 మంది), బాలురు 32 శాతం (444 మంది) అర్హత సాధించారన్నారు. మొదటి దశ కౌన్సెలింగ్ ఒకటి నుంచి 800 వరకు ఈ నెల 25న, 801 నుంచి 1404 వరకు ఈ నెల 26న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండో దశ కౌన్సెలింగ్ వచ్చే నెల 3వ తేదీన నిర్వహిస్తామన్నారు. అలాగే ఎన్‌ఆర్‌ఐ, గ్లోబల్ విద్యార్థులకు ఈ నెల 19న, ఎన్‌సీసీ, క్యాప్ విద్యార్థులకు ఈ నెల 29న, పీహెచ్‌కు జూలై 1న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. స్పోర్ట్స్ కోటా జాబితాను కమిటీ నిర్ణయం మేరకు త్వరలోనే విడుదల చేస్తామని వివరించారు. ఈ ఏడాది మొత్తం 1500 సీట్లకు 34,217 దరఖాస్తులు రాగా, తీవ్ర పోటీ నెలకొందన్నారు. నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు అత్యధికంగా 259 సీట్లు రాగా, కుమ్రంభీం, జోగుళాంబ గద్వాల జిల్లాలకు అత్యల్పంగా రెండు చొప్పున సీట్లు వచ్చాయని తెలిపారు.




ఎంపిక జాబితా విడుదల చేస్తున్న వీసీ అశోక్‌కుమార్, అధికారులు

## పెండ్లింట తీరని విషాదం

- పత్రికలు పంచేందుకు వెళ్లొస్తూ యువతి దుర్మరణం



హారిక

**సుల్తానాబాద్‌రూరల్:** పెండ్లి పత్రికలు పంచి తిరిగి వస్తూ మరో 11 రోజుల్లో వివాహం కావాల్సిన యువతి మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట శివారులో జరిగింది. సుల్తానాబాద్ మండలం సుద్దాలకు చెందిన మ్యాడగొండ పద్మ-తిరుపతి కూతురు హారిక వివాహం ఈ నెల 26న నిశ్చయమైంది. బంధువులకు పెళ్లి పత్రికలు ఇచ్చేందుకు శనివారం అన్నయ్య కిరణ్‌తో కలిసి బైక్‌పై ఓదెల మండలం కొలనూర్‌కు వెళ్లింది. తిరిగి వస్తుండగా రేగడిమద్దికుంటలోవెనుక నుంచి వస్తున్న లారీ వీరిని ఢీకొట్టింది. ప్రమాదంలో హారిక అక్కడికక్కడే మృతి చెందగా, కిరణ్‌కు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే కిరణ్‌ను సుల్తానాబాద్ దవఖానకు తరలించారు.

## మహిళ హత్య.. ఆభరణాల అపహరణ



అరుంధతి (ఫైల్)

**అమీన్‌పూర్:** ఒంటరిగా ఇంట్లో ఉన్న ఓ మహిళపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి ఆమె కళ్లల్లో కారం కొట్టి హత్య చేశారు. ఆపై ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజుపేటకు చెందిన సురేందర్‌గౌడ్ కోహీర్‌లో ఆయుర్వేద డాక్టర్‌గా పనిచేస్తూ అమీన్‌పూర్‌లోని వాణీనగర్ కాలనీలో తన భార్య అరుంధతి(58)తో కలిసి ఉంటున్నారు. శుక్రవారం సురేందర్‌గౌడ్ కోహీర్‌లో ఉన్న తన క్లినిక్‌కు వెళ్లగా, అరుంధతి ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. అదే సమయంలో దుండగులు ఇంట్లోకి చొరబడి ఆమెపై దాడి చేసి కళ్లల్లో కారం కొట్టి గొంతు నులిమి చంపేశారు. అనంతరం దాదాపు 30 తులాల బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరించుకుపోయా రు. రాత్రి సురేందర్‌గౌడ్ ఇంటికి వచ్చి చూసే సరికి బెడ్‌రూంలో అరుంధతి విగతజీవికి పడి ఉన్నది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



ప్రైవేటు బడులకు తమ పిల్లలను పంపించేది లేదంటూ పాఠశాల బస్సును అడ్డుకున్న మెదక్ జిల్లా హవేళి ఘణపూర్ మండలం తొగిట గ్రామస్థులు




ప్రైవేటు పాఠశాల బస్సును అడ్డగిస్తున్న జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కొత్తపేట గ్రామస్థులు

**మన బడిని కాపాడుకుందాం..**

**పెగడపల్లి:** ప్రభుత్వ బడిని కాపాడుకునేందుకు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఆరవల్లి పంచాయతీ పాలకవర్గ సభ్యులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సర్పంచ్ లక్ష్మణ్ నేతృత్వంలో శనివారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. బడిని కాపాడుకునేందుకు స్థానికులంతా పిల్లలను ఇక్కడే చదివించాలని.. ప్రైవేట్ బడులకు పంపొద్దని తీర్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలకు పంపకపోతే వారికి పంచాయతీ నుంచి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను ఇవ్వబోమని, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందకూడదని ముద్రించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను గ్రామ సభలో ఆవిష్కరించారు.






మంచిర్యాల జిల్లా జైపూర్ అటవీ ప్రాంతంలో పురాతన శిలలు వెలుగుచూశాయి. శనివారం పురావస్తుశాఖ ఏడీ నాగరాజు, పురాతన కట్టడాల ముఖ్య సంరక్షకులు భానుమూర్తి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. 16 అంగుళాల పొడవు, 13 అంగుళాల వెడల్పు, మూడు అంగుళాల మందంతో ఉన్న ఎర్ర అవక్షేప శిలను గుర్తించారు. - జైపూర్


తెలంగాణ ప్రభుత్వము
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు (రెండవ పిలుపు)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నం. 03/యస్.ఇ/జివిసి-4/2019-20 తేది: 13-05-2019
**పని పేరు:** యస్.ఆర్.యస్.పి-స్టేజ్-1 చిన్న నీటిపారుదల శాఖ చెరువుల నింపుటకై కాకతీయ కాలువ యొక్క ఉప విభాగము-2, విభాగము నెం.2నకు సంబంధించిన నూతన తూములు (డి.పి.ల) నిర్మాణము చేయుట గురించి. **అంచనా విలువ (లక్షలలో):** 65.10. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది: 15-06-2019న ఉ. 11.00 గం.ల నుండి 24-06-2019న మ. 4.00 గం.ల వరకు. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది: 24-06-2019 సాయంత్రం 4.00 గం.వరకు. మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @www.eprocuremnt.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
సం/- పర్యవేక్షక అభియంత, జి.వి.సి-4, యల్.యం.డి. కాలనీ
DIPR R.O.No. 336 DP/CL/Advt/1/2019-20 తేది: 15-06-2019

తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి మరియు శిక్షణ సంచాలకుల కార్యాలయం, తెలంగాణ, హైదరాబాద్
నం.I-1/221/Admission/2019 ప్రకటన తేది: 14-6-2019
ఆగస్టు 2019 సెషన్ కోసం NCVT మాదిరి క్రింద రాష్ట్రంలోని ప్రభుత్వ ITIలు మరియు ప్రైవేట్ ITIలలో ప్రవేశం కోసం అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వెబ్‌సైట్ చిరునామా http://iti.telangana.gov.in **అర్హత:** 10వ తరగతి/ 8వ తరగతి ఉత్తీర్ణులుగా విద్యార్హత కలిగిన వ్యక్తి ITIలలో అడ్మిషన్ తీసుకోవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తులు, వెబ్ ఆప్షన్స్ దాఖలు: 17-6-2019 నుండి 26-6-2019 వరకు. వెరిఫికేషన్ సెంటర్ల వద్ద ఒరిజినల్ సర్టిఫికెట్ల తనిఖీ (వికలాంగ అభ్యర్థులు మినహాయించి): 20-6-2019 నుండి 27-6-2019 వరకు. RDD వరంగల్/RDD హైదరాబాద్ వద్ద వికలాంగుల అభ్యర్థుల కోసం ఒరిజినల్ సర్టిఫికెట్ల తనిఖీ: 28-6-2019. ఏదేని తదుపరి వివరాలు పై వెబ్‌సైట్ నుండి పొందవచ్చును.
సం/- సంచాలకులు
DIPR RO No.325-DP/CL/Advt/1/2019-20, Dt: 15/6/2019

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&MC-III, గోషామహల్, హైదరాబాద్-500 012.
ఇ-టెండరు నోటీస్

| ఇ'-టెండరు ప్రకటన నెం. & తేది | పని పేరు | అంచనా కాంట్రాక్టు విలువ |
|---|---|---|
| 75 to 82, 87 to 89 / CGM (E) / O&MC.III/DGM(E)/2019-20/ తేది : 14-06-2019 | సెంట్రల్ స్టోర్స్ డివిజన్‌కు DI పైపులు, DI వాల్వుల సేకరణ | రూ. 21.19 లక్షల నుండి రూ. 130.06 లక్షల వరకు |

1. టెండరు డాక్యుమెంట్లు ఆన్‌లైన్ ద్వారా **తేది: 14/15-06-2019న రా॥ 7.00** నుండి లభిస్తాయి మరియు **టెండర్ల స్వీకరణకు చివరి తేది: 21-06-2019.** 2. సంబంధిత చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) పేరు మరియు చిరునామా -చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M సర్కిల్-III, HMWSSB, గోషామహల్, హైదరాబాద్-12. 3. సమాచారమును నిర్దిష్టముగా 'ZIP' ఫార్మెట్‌లో అప్‌లోడ్ చేయవలసిందిగా సంస్థలు/ఏజెన్సీలు కోరబడుతున్నారు. 4. తదుపరి వివరాలను @ https://www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&MC-III, గోషామహల్, హైదరాబాద్-12.


# భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు
- 380 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం
- వీటి విలువ సుమారు రూ.4.57 కోట్లు
- మీడియా సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెల్లడి





మేడ్చల్‌లో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ ముత్యంరెడ్డి.. మేడ్చల్ జిల్లాలో సీజ్ చేసిన నకిలీ పత్తి విత్తనాలు

**మేడ్చల్, నమస్తేతెలంగాణ:** నకిలీ విత్తనాల విక్రయాలకు చెక్ పెట్టేందుకు విజిలెన్స్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన దాదాపు 380 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ ముత్యంరెడ్డి శనివారం మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాల నివారణకు జిల్లాల్లోని విత్తనాల కంపెనీలు, కోల్డ్ సోరేజీలు, గోదాముల్లో గత ఏప్రిల్, మే నెలల్లో అధికారులు దాడులు నిర్వహించారు. అందులో భాగంగా మేడ్చల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోగల కోల్డ్ స్టోరేజీల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి జిల్లా అధికారులు, మేడ్చల్ వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి సరైన రికార్డులు లేకుండా నిల్వచేసిన విత్తనాలను మార్కెట్‌లోకి విడుదల చేయకుండా డిటెన్షన్ ఆర్డర్ జారీ చేసి విత్తన పరీక్ష కోసం నమూనాలు సేకరించారు. వచ్చిన నివేదిక ఆధారంగా అవి నకిలీవని తేలడంతో శనివారం వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. మేడ్చల్ పారిశ్రామికవాడలోని తిరుమల తిరుపతి కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసిన భారత్ అగ్రి బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన రూ.14,74,800 విలువ చేసే 12.29 క్వింటాళ్లు, ఎసెర్న్ గ్రూప్ కంపెనీకి చెందిన రూ.46.56 లక్షల విలువ చేసే 38.80 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేశారు. గుబ్బ కోల్డ్ స్టోరేజీలోని ఆధార్ సీడ్స్‌కు చెందిన రూ.15,00,756 విలువ చేసే 13.13 క్వింటాళ్లు, గోల్డన్ సీడ్‌కు చెందిన రూ.51.60 లక్షల విలువ చేసే 43.39 క్వింటాళ్లు, శ్రీ రానోక్ సీడ్‌కు చెందిన రూ.3,28,80,000 విలువ చేసే 274 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలుగా గుర్తించారు. ఇరు ప్రాంతాల్లో సీజ్ చేసిన 380 క్వింటాళ్ల విత్తనాలు రూ.4,57,46,400 విలువ ఉంటుందని ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ ముత్యంరెడ్డి తెలిపారు. ఈ ఐదు విత్తన కంపెనీలపై ఐపీసీ 420 కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.

**నడికూడ మండలం పులిగిల్లలో..**

**పరకాల, నమస్తే తెలంగాణ:** వరంగల్ రూరల్ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో సోదాలు నిర్వహించిన అధికారులు ఓ ఇద్దరు వ్యక్తుల వద్ద 42 నకిలీ విత్తన ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏవో శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు బేతు సమ్మయ్య, దద్దు రాజన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికిరణ్ తెలిపారు.

**నకిలీ విత్తనాల పట్టివేత**

**వాంకిడి:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సోనాపూర్ శుక్రవారం రాత్రి అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించి 45 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, 410 లీటర్ల నిషేధిత గ్లైఫోసెట్ గడ్డిమందు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.2.82 లక్షలు ఉంటుందన్నారు.

## దొంగతనం చేశాడని దేహశుద్ధి.. వ్యక్తి మృతి

**వర్ని :** తాళం వేసిన ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించాడని ఓ వ్యక్తిని స్తంభానికి కట్టేసి కొట్టి చంపిన ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్‌పూర్‌లో శుక్రవారం రాత్రి కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లెర్ల భూమయ్య శుక్రవారం రాత్రి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి డాబాపైన పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో ఇంటిలో నుంచి శబ్దాలు రావడంతో కిందికి వచ్చి చూశాడు. శంకోర గ్రామానికి చెందిన కెతావత్ రాజేశ్ అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. బీరువా పగులగొట్టి దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టగా దెబ్బలకు తాళలేక అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అదే రాత్రి కుటుంబ స భ్యులు విషయాన్ని వర్ని పోలీసులకు తెలిపి స్టేషన్‌లో లొంగిపోయారు. ఏసీపీ రఘు, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై అనిల్‌రెడ్డి తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. కాగా, మృతుని గ్రామస్థులు శనివారం భూమయ్య ఇంటి ఎదుట ఆందోళన చేశారు. రాజేశ్ కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. భూమయ్య ఇంటిపై దాడి చేసి సామగ్రి ధ్వంసం చేశారు.

## bsf777.com నిర్వాహకులు అరెస్టు

కర్ణాటకకు చెందిన ఓ బుకీ ఇటీవల ఐపీఎల్ సందర్భంగా bsf777.com పేరుతో బెట్టింగ్ సైట్ రూపొందించాడు. ఈ సైట్ ద్వారా హైదరాబాద్‌తోపాటు చాలా ప్రాంతాల్లోని చిన్నచిన్న బుకీలకు లింక్‌లు నేరుగా లింకులిచ్చి జోరుగా బెట్టింగ్ నిర్వహించాడు. ఆ లింక్‌ను తీసుకొన్న రామచంద్రాపురానికి చెందిన ముగ్గురు ఏజెంట్లను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అరెస్టుచేసి రూ.8.50 లక్షల నగదుతోపాటు వివిధ బ్యాంకుల్లోని రూ.27 లక్షలను సీజ్‌చేశారు. ఇండియా- పాకిస్థాన్ మ్యాచ్ కావడంతో పోలీసులు బుకీలపై దృష్టిసారించారు. బ్యాంక్ అధికారులు, వివిధ వ్యాలెట్ల యాజమాన్యాలు సహకరిస్తే బుకీలను కట్టడి చేయొచ్చని పోలీసులు భావిస్తున్నారు. దాయాదుల పోరు నేపథ్యంలో బెట్టింగ్‌పై నిఘాను పెంచుతున్న నగర పోలీసులు.. ఏ చిన్న సమాచారం ఉన్నా తమకు అందించి సహకరించాలని ప్రజలను కోరుతున్నారు.

# కాయ్ రాజా కాయ్

- పాతకాలం బెట్టింగ్‌కు గుడ్‌బై • స్మార్ట్ ఫోన్లపై పరుగులు తీస్తున్న బెట్టింగ్ దందా
- ఆన్‌లైన్‌లో బెట్టింగ్.. వ్యాలెట్‌తో చెల్లింపులు • దాయాదుల మ్యాచ్‌పై పోలీసుల నజర్



**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీలో ఇండియా- పాకిస్థాన్ మధ్య మ్యాచ్ ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఆదివారం జరుగనున్న ఈ మ్యాచ్ కోసం ఒక్క హైదరాబాద్‌లోనే వంద కోట్లకు పైగా బెట్టింగ్ దందా సాగుతున్నట్టు సమాచారం. దీనిపై పోలీస్ కమిషనరేట్లు పటిష్ఠ నిఘా పెట్టడంతో బుకీలంతా సురక్షిత స్థావరాలకు జంప్ అయినట్టు తెలుస్తున్నది. ఇప్పటివరకు ఒక గదికి పరిమితమై టెలిఫోన్ల ద్వారా తీసుకొనే బెట్టింగ్‌లను ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తూ వ్యాలెట్లతో చెల్లింపులు జరుపుతున్నారు. దాయాదుల పోరు దగ్గరపడటంతో బెట్టింగ్ బాబులు రహస్యంగా లావాదేవీలు జరుపుతున్నారు. నగరానికి చెందిన చాలా మంది బుకీలు గోవా, మహారాష్ట్ర, బెంగళూరు, రాజస్థాన్, ఢిల్లీ తదితర ప్రాంతాలకు వెళ్ళిపోయి అక్కడి నుంచి బెట్టింగ్‌లు జరుపుతున్నట్టు సమాచారం. ప్రధానబుకీలు సొంత వెబ్‌సైట్లు రూపొందించుకుని వాటి లింకులను పందెంరాయుళ్ళకు ఇస్తున్నారు. వ్యాలెట్ల ద్వారా నగదు చెల్లించిన తర్వాత అందే యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ల ద్వారా బెట్టింగ్‌లు పెడుతున్నారు. ఒక్కో డిపాజిట్‌కు బుకీ పాయింట్స్ కేటాయించి గెలిచినవారు సాధించిన పాయింట్ల ఆధారంగా డబ్బు చెల్లిస్తారు. ఈ విధానంలో బెట్టింగ్ పోలీసుల కంటపడే అవకాశం తక్కువగా ఉండటంతో బుకీల ఆటలు మూడు వికెట్లు.. ఆరు పరుగులుగా కొనసాగుతున్నాయి. అయితే పోలీసుల నిఘా పెరుగడంతో పందెంరాయుళ్ళు కూడా బెట్టింగ్ దందాల గురించి బహిరంగంగా మాట్లాడటంలేదు.

## క్లినికల్ ఆంకాలజిస్ట్స్ఆఫ్ తెలంగాణ చాప్టర్ ఉపాధ్యక్షుడిగా సాయిరాం



**హైదరాబాద్ సిటీ బ్యూరో, నమస్తే తెలంగాణ:** క్లినికల్ ఆంకాలజిస్ట్స ఆఫ్ తెలంగాణ చాప్టర్ ఉపాధ్యక్షుడిగా ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్, రీజినల్ రీసర్చ్ సెంటర్ క్లినికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయిరాం ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి గోల్కొండ హోటల్‌లో 150 మంది ఆంకాలజిస్టులు సమావేశమై సాయిరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు క్లినికల్ ఆంకాలజిస్ట్ ఆఫ్ తెలంగాణ చాప్టర్ ప్రతినిధులు వెల్లడించారు. క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించడంతోపాటు చికిత్సా విధానంలో నూతన ఆవిష్కరణలు.. కొత్త చికిత్సా పద్ధతులకు కృషిచేస్తానని డాక్టర్ సాయిరాం పేర్కొన్నారు.

## ఆదివాసీలకు అన్ని సౌకర్యాలు

- న్యాయస్థాన ఆదేశాల ప్రకారమే నడుచుకుంటున్నాం
- వారిని నిర్బంధించలేదు
- ఐటీడీఏ పునరావాస కేంద్రంలో స్వచ్ఛందంగా ఉంటున్నారు
- జీవవైవిధ్య ప్రాంతం కాకుండా సమీపంలో పునరావాస కల్పన
- హైకోర్టుకు నివేదించిన ప్రభుత్వం
- 16 మంది ఆదివాసీలను తమ ముందు ప్రవేశపెట్టాలన్న కోర్టు



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కోలంగొండి వద్ద టైగర్ కారిడార్ జీవవైవిధ్య (బయోడైవర్సిటీ) ప్రాంతంలో ఉంటున్న ఆదివాసీలను వేరే ప్రాంతానికి తరలించే విషయమై గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తున్నామని, వారికి పునరావాసం కల్పించే విషయంలో మానవత్వంతో వ్యవహరిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. కోలంగొండి గ్రామంలోని ఆదివాసీ కుటుంబాలను అక్రమంగా నిర్బంధించినట్టు ఆరోపిస్తూ పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ శనివారం దాఖలు చేసిన హౌస్‌మోషన్ పిటిషన్‌పై హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్‌చౌహాన్ తన ఇంటివద్దే విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపు న్యాయవాది మనోజ్‌కుమార్ వాదన వినిపిస్తూ.. ఆదివాసీలను ప్రభుత్వం నిర్బంధించలేదని, ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస కేంద్రంలో స్వచ్ఛందంగా ఉంటున్నారని కోర్టుకు నివేదించారు. జీవవైవిధ్య ప్రాంతానికి వలస వచ్చినవారిని తరలించే విషయంలో చట్టప్రకారం వ్యవహరించాలని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తున్నామని, వారికి ఆరునెలలముందే నోటీసులు జారీచేయడంతోపాటు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి చట్టప్రకారం వ్యవహరిస్తున్నామని వివరించారు. ఆదివాసీలను మహారాష్ట్రకు తరలిస్తున్నారన్న వాదనలో నిజంలేదని, వారి జీవవైవిధ్య ప్రాంతానికి సమీపంలో అదే మండలంలో భూమిని కేటాయించి, ఇండ్లు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు. తాత్కాలిక బసలో సైతం అన్ని సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ఈ వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. 16 మంది ఆదివాసీలను ఆదివారం తమ ఎదుట హాజరుపర్చాలని, వారి భాషను అర్థం చేసుకునేందుకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇద్దరు ప్రొఫెసర్ల సహాయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## హోదా ఇచ్చేవరకూ అడుగాలి

వైఎస్సార్సీపీ ఎంపీలకు ఏపీ సీఎం జగన్ సూచన



వైఎస్సార్సీపీ పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ముఖ్యమంత్రి జగన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేవరకు అడుగుతూనే ఉండాలని పార్టీ ఎంపీలకు ఏపీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. రాష్ర్టానికి నిధులు రాబట్టేందుకు ఢిల్లీలో గళం వినిపించాలని సూచించారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శనివారం ఢిల్లీలోని ఏపీభవన్‌లో వైసీపీ పార్లమెంటరీ సమావేశం వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని జగన్ సూచించారు. శాఖలవారీగా సమస్యల పరిష్కారానికి ఎంపీలకు బాధ్యతలు అప్పగించిన జగన్.. ఆయా శాఖలనుంచి దక్కే నిధుల గురించి అధ్యయనం చేయడంతోపాటు పెండింగ్ నిధులపై స్పందించాలని కోరారు. సమావేశంపై వైఎస్సార్సీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యేక హోదాపై ప్రధానంగా దృష్టి పెడతామన్నారు. ఏపీ మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన బొత్స, మోపిదేవి, అనిల్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ సచివాలయం రెండోబ్లాకులో శనివారం రాష్ట్ర మున్సిపల్‌శాఖగా మంత్రి బొత్స సత్యనారాయణ, మార్కెటింగ్‌శాఖ మంత్రిగా మోపిదేవి వెంకటరమణ, నీటిపారుదలశాఖ మంత్రిగా అనిల్‌కుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై అపోహలు అనవసరమని, రాష్ర్టాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని బొత్స తెలిపారు.

## రేపటినుంచి ప్రభుత్వ ఇంజినీర్లకు వర్క్‌షాప్

- ఐసీఏడీఆర్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇంటర్నేషనల్ సెంటర్‌ఫర్ ఆల్టర్‌నేటివ్ డిస్ప్యూట్ రెజల్యూషన్ (ఐసీఏడీఆర్) హైదరాబాద్ రిజినల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇంజినీర్లకు ఆర్బిట్రేషన్‌పై 17, 18 తేదీల్లో (సోమ, మంగళవారాల్లో) వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. టీఎస్ ట్రాన్స్‌కో, టీఎస్ ఎన్పీడీసీఎల్ ఇంజినీర్లకు వర్క్‌షాపులో శిక్షణ ఇవ్వనున్నట్టు ఐసీఏడీఆర్ రీజనల్ సెంటర్ సెక్రటరీ జేఎల్‌ఎన్ మూర్తి శనివారం వెల్లడించారు. హైదరాబాద్ గాంధీభవన్ ఎదురుగా ఉన్న గగన్‌విహార్‌లోని రీజినల్ సెంటర్‌లో కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఐసీఏడీఆర్ రీజనల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీ రామసుబ్రమణియన్ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తారని చెప్పారు.

Attention Fresh Graduates Prepare well for
IBPS PO/CLERK | SSC CGL/CHSL
New Batches On 17th & 19th June
RACE www.race4job.com 9985 999900 9912 544004
DSNR | AMPT | NGDA | KPHB | MP | SEC | HPM

గురుకుల టీచర్స్ TET TM EM
TGT/PGT/PET/LIBRARIANS (Paper-I&II)
FREE DEMO:16-6-2019@10.08AM
RAMAIAH Competitive Coaching Centre
Opp: Konark Theatre Dilsukhnagar, HYDERABAD
Cell:8885555202 9246208422

## 30 వరకు పెసర, జొన్న విత్తుకోవాలి

- మక్కజొన్న, పత్తి, సోయకు జూలై 15 వరకు అవకాశం
- సాగులో జాగ్రత్తలు పాటించాలి
- వ్యవసాయవర్సిటీ, మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ సూచన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రస్తుత వానలకు వర్షాధార పంటలు విత్తుకోకూడదని, నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత వర్షాధార పంటలైన సోయా, మక్కజొన్న, జొన్న, కంది, పెసర, పత్తి తదితర పంటలు విత్తుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. వరిసాగుచేసే పొలాల్లో తొలకరి వానలను ఉపయోగించుకొని జనుము, జీలుగను పచ్చిరొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాల్లో పెసరను పైరుగా లేదా పచ్చిరొట్టగా విత్తుకోవాలని తెలిపారు. పెసర, జొన్న జూన్ 30 వరకు, మక్కజొన్న, పత్తి, సోయ జూలై 15 వరకు, కంది జూలై 31 వరకు, ఆముదం ఆగస్టు 15 వరకు విత్తుకునేందుకు అనువైన సమయమని పేర్కొన్నారు. వరినార్లు పోసుకోవడానికి.. దీర్ఘకాలిక రకం జూన్ 20 వరకు, మధ్యకాలిక రకం జూలై 10 వరకు, స్వల్పకాలిక రకం జూలై 31 వరకు మంచి సమయమని సూచించారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయి? దానికి అనుగుణంగా పంటల సాగు చేసుకోవాలి? ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? అనే అంశాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, రాష్ట్ర వ్యవసాయశాఖ సంయుక్తంగా శనివారం వెల్లడించాయి.




Tirumala Music Centre

HYDERABAD WARANGAL VIJAYAWADA VISAKHAPATNAM RAJAHMUNDRY TIRUPATI GUNTUR KAKINADA

VISIT OUR SHOWROOMS:

**A.S.Rao Nagar:** Sri Raghavendra Chambers,LIG,B-12, Main Road,dr. A.S.Rao Nagar (Ecil - Post).
**Abids:** 5-9-189, Lenaine Estate, Abids,Hyderabad.
**Begumpet:** D.No. 1-10-1 To 8d, Main Road, Beside Rahul Automobiles,Begumpet,Hyderabad.
**Bhel:** D.No.22-106 & 22-106/1,Plot No.16,Survey No.212, Beside SBI,Kanukunta, Ramachandrapuram.
**Kompally:** Pl No :120, Fortune Towers,Green Park Avenueafter Suchitra Circle, Beside Reliance Mart,Kompally,Hyderabad.
**L.B.Nagar** Shop No.7,8a & 9,Prajay Princeton Towers, Opp.R.R.District Court, L.B.Nagar,Hyderabad.
**Kukatpally:** 1-2-25/12,Hydernagar,Nr. Mallikarjuna & Brahmaramba Theatres, Kukatpally, Hyderabad.
**Malakpet:** 16-2-681/d,Municipal Colony, Malakpet, Hyderabad.
**Tolichowki:** D No: 8-1-523/265,Brindavan Colony,Tolichowki Main Road, Beside Max Ent Hospital,Hyderabad.
**Vanasthalipuram:** 3-9-189, Old Chintalkunta Check Post, Near Rainbow Children's Hospital,Vanasthalipuram, Hyderabad.
**Warangal:** 1-8-525, Opp. SBI,Nakkalagutta, Hanumakonda, Warangal.
**Vijaywada:** 40-1-21/3, Ground Floor, Surya Towers, M.G.Road, Vijayawada.

*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. The Offer Stands null and void if the match is cancelled or drawn. Don't Forget to Collect your Vijay Bhava Voucher after the purchase.

కరీంనగర్
నమస్తే తెలంగాణ
జిందగీ
ఆదివారం 16 జూన్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi



## గురువు కాని గురువు

# నాన్న

**ఒకనాడు నన్ను, నా తమ్ముడిని బజారుకు తీసుకెళ్లిన చిన్నాన్న, వాడికి ఒక టీ-షర్టు కొనిచ్చాడు (తన కొడుకే కాబట్టి). పక్కనే ఉన్న నాకు ఏమీ లేదు. నేను చాలా బాధపడ్డాను. ఇంటికి వచ్చాక, నేను ముభావంగా ఉన్నట్లు నాన్న కనిపెట్టాడు. ఏం జరిగింది నాన్నా? అని అడిగితే జరిగింది చెప్పాను. ఆయన తన తమ్ముడిని ఏమీ అనలేదు. ఇప్పుడే వస్తాను అని అమ్మతో చెప్పి, వెంటనే నన్ను సైకిల్ మీద తీసుకెళ్లి, అదే షాపులో, అదే టీ-షర్టు కొనిచ్చాడు. ఇంటికి తిరిగిచేరుకున్నాక, తమ్ముడు నా షర్టు చూసి, నీకెక్కడిది అన్నాడు. 'మా నాన్న కొనిచ్చాడు' అన్నాను గర్వంగా..**

**మిట్ట** మధ్యాహ్నం... దాదాపు 3 గంటలు దాటింది. వరంగల్‌లోని కాశిబుగ్గ ప్రాంతం. సర్కారు బావికి దగ్గర్లో, మెయిన్ రోడ్డు మీది ఒక ఇంట్లోని రేడియోలో సిలోన్ స్టేషన్ ప్రసారాలు ప్రారంభమయ్యాయి. అప్పటిదాకా అమ్మ దగ్గర ఏదో ఆడుకుంటున్న పిల్లాడి మొహం విప్పారింది. అమ్మ పిలుస్తున్నా వినిపించుకోకుండా రివ్వున బయటకు పరుగెత్తాడు. మెయిన్ గేటు దగ్గర నిలబడి రోడ్డు వైపే చూస్తున్నాడు. ఎవరికోసమో ఎదురుచూస్తున్నాడు. దాదాపు ఇరవై నిమిషాల తర్వాత దూరంగా ఒక ఆకారం కనబడింది. ఖాకీ అంగీ, ప్యాంటుతో, చేతిలో క్యారియర్ సంచీ పట్టుకొని నడిచొస్తున్న ఆ ఆకారాన్ని తేలిగ్గానే గుర్తు పట్టాడు ఆ పిల్లాడు. అంతే.. సంధించిన బాణంలా ఆ వైపునకి దూసుకుపోయాడు. ఎవరితోనో మాట్లాడుకుంటూ వస్తున్న ఆ ఆకారం తన వైపు వస్తున్న పిల్లాడిని చూసి నవ్వింది. దగ్గరికి రాగానే ఆ పిల్లాడు ఎగిరి మీదకు దూకగానే అలాగే అందుకొని భుజానికి హత్తుకున్నాడు. ఆయన చేతిలో ఉన్న సంచీని తీసుకున్న పిల్లాడు దాన్ని తనే మోస్తున్నట్టు ఫోజొకటి పెట్టాడు. అది చూసిన ఆయన పెద్దగా నవ్వి ఇంటి వైపు నడక సాగించాడు. ఆయన మా నాన్న.. ఆ సంచీ మోస్తున్నది నేనే!

మా నాన్న పనిచేసింది తెలంగాణలోని ఒకప్పటి గొప్ప బట్టల మిల్లయిన ఆజం జాహీ మిల్లులో. అందులో పనిచేసే వారందరూ కూడా దాదాపు చుట్టుపక్కలనే ఉండేవారు. ఆ మిల్లుకి సమీప ప్రాంతమే కాశిబుగ్గ. చారిత్రక రంగనాథ స్వామి ఆలయం ఇక్కడే ఉంటుంది. అన్నట్లు ఆ గుళ్లోనే బడి కూడా. అప్పట్లో అది అప్పర్ ప్రైమరీ స్కూల్. గుడిబడిగా చాలా ప్రఖ్యాతి చెందిందది. వరంగల్ నుంచి నర్సంపేటకు వెళ్లే దారిలోనే మిల్లు రెండవ ప్రధాన గేటు. ఒకటవది వరంగల్ స్టేషన్ పక్కనే ఉంటుంది. వందల ఎకరాల విస్తీర్ణంలో, వేలాదిమంది కార్మికులతో, మైళ్లకొద్దీ వినబడే సీటీ(సైరన్)లతో ఎప్పుడూ కళకళలాడుతుండేది. ఈ సీటీలతోనే చుట్టుపక్కల ఊళ్లకు టైం తెలిసేది ఆరోజుల్లో. ఆ మిల్లు క్యాంటీన్లో లభించే బోందు (బూందీ) చాలా ఫేమస్. కార్మికుల పిల్లలందరూ కేవలం బోందు కోసమే వాళ్ల తండ్రులకు క్యారేజీ మోసుకెళ్లేవాళ్లు. క్యారేజీ తీసుకొని, పిల్లలకు బోందు ఇప్పించి లోపలికి వెళ్లేవారు తండ్రులు.

**రామాయణ, మహాభారతాలు, పురాణాలు, పద్యాలు, శ్లోకాలు.. ఇలా చాలా వచ్చేవి ఆయనకు.**

మా నాన్న ఆజం జాహీ మిల్లులో జాబర్గా పని చేసేవాడు. అంటే బట్ట నేసే యంత్రానికి ఏదైనా సమస్య వచ్చినపుడు దాన్ని పరిష్కరించేవాడన్నమాట. మూడు షిఫ్టులుండేవి. ఒకటి పొద్దున ఆరు గంటలకు, రెండోది మధ్యాహ్నం రెండు గంటలకు, రాత్రిది 10 గంటలకు ఉండేవి. ప్రతీవారం మారేవి అవి. ఒక్క రాత్రి షిఫ్టే నాకు ఆనందాన్నిచ్చేది. ఎందుకంటే నేను తిని పడుకున్నాక, ఆయన డ్యూటీకి వెళ్లేవాడు. నేను లేవకముందే వచ్చేవాడు. ఒక్క రాత్రి డ్యూటీలో తప్ప, నేను ఎప్పుడూ నాన్న దగ్గరే పడుకునేవాన్ని. ఆయన చిన్నప్పుడు నైజాం జమానాలో కొంతకాలం గిర్దావర్గా పనిచేశాడట. ఉర్దూలో రాయడం, చదవడం బాగా వచ్చు. ఆయన తెలుగు రాత కూడా గొలుసుకట్టు రాత. సరిగా అర్థం అయ్యేదికాదు. రామాయణ, మహాభారతాలు, పురాణాలు, పద్యాలు, శ్లోకాలు.. ఇలా చాలా వచ్చేవి ఆయనకు. ఆయనకు నా సిలబస్ అందుబాటులో ఉన్నంతవరకు నాకు ఇంట్లో చదువు చెప్పేవాడు. పొద్దున్నే లేచినప్పటి నుంచీ, మళ్లీ రాత్రి పడుకునేంతవరకు ఏ సందర్భంలో ఏ శ్లోకం చదువాలో మొత్తం నాకు నేర్పాడు. ఈ రోజుకీ నేను పడుకునేముందు చదివే

**'రామస్కంధం హనుమంతం వైనతేయం వృకోదరం**
**శయనీయం సస్మరేనిత్యం దుస్వప్నం తస్య నశ్యతిః'**

అన్న శయనమంత్రం నాన్న నేర్పిందే. ఎక్కాలయితే 20 వరకు వచ్చేవి నాకు. అవి నేర్చుకునేంతవరకు నాన్న పట్టుపట్టాడు. బెత్తం పట్టుకున్నాడంటేనా.. వణుకుడే. కొట్టడం దాకా ఎక్కడిది? ఉరిమి చూస్తేనే చుక్కలు పడేవి కింద. గురువు కాని గురువుగా ఉన్న మా నాన్నే నాకు మొదటి గురువు.

**మా నాన్న, ఎప్పుడూ అబద్ధాలు ఆడేవాడు కాదు. నిష్కల్మషంగా ఉండేవాడు. ఎప్పుడైనా, ఎవరిమీదనైనా కోపం వచ్చినా, అది ఆ క్షణం వరకే.**



నాకు నాలుగేండ్లు దాటగానే, ఇక బళ్లో వేయాలని తీర్మానించుకున్నారు అమ్మానాన్న. మా ఇంటికి దగ్గర్లోనే ఒక ఏకోపాధ్యాయ పాఠశాల ఉండేది. అందులో పంతులు గోవిందరాజుల గుట్ట గుళ్లోని అయ్యగారు బుచ్చయ్య పంతులు. నాలుగో తరగతి దాకా ఉండేది ఆ బళ్లో. అక్షరాభ్యాసం రోజున మా అయ్యగారు, బడిలోని మొత్తం పిల్లలందరూ మా ఇంటికి వచ్చారు. అందరు పిల్లలకు నాతో బలపాలు, చాక్లెట్లు ఇప్పించింది మా అమ్మ. తరువాత ఒక కొత్త సంచీలో కొత్త పలక పెట్టి నా భుజానికి వేస్తే పిల్లలతో కలిసి మొదటిసారి బడికి వెళ్లాను. రెండేండ్లలో నాలుగు తరగతులు పూర్తిచేసి, ఐదో తరగతి కోసం గుడిబడికి వెళ్లాను. ఒకనాడు, టీకాలు వేయడానికి డాక్టర్లు వస్తున్నారన్న వార్త బళ్లో దావానలంలా వ్యాపించింది. అంతే.. చిల్లపెంకుల్లా.. చెట్టుకొకడు, పుట్టకొకడు. మా కాస్‌లో అందరూ నాకన్నా పెద్దవాళ్లే. ఓ మాదిరి ఎత్తులో ఉన్న గోడ దూకి పారిపోయారు కొందరు. నేను కూడా ఇదే సాహసాన్ని రిపీట్ చేద్దామనుకొని, పరిగెత్తుకొచ్చి, ఎగిరి గోడ చివరను అందుకున్నాను. కానీ, ఇక కాళ్లు లేపి పూర్తిగా గోడ ఎక్కడం కుదరడంలేదు. ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఇంతలో ఆ టీకా వేసేవాడు రావడం, నా నిక్కరు పట్టుకోవడం జరిగిపోయాయి. ఆ భయానికి ఒక్క ఉదుటున జంప్ చేసి, బయటపడ్డాను. కానీ, నిక్కరు మాత్రం లోపలే ఉండిపోయింది. అంగీలు బాగా పొడుగు కాబట్టి శీల రక్షణ జరిగిపోయింది. పరుగున ఇంట్లో పడేసరికి, నా ఖర్మ కాలి, మా నాన్న ఉన్నాడు. అప్పుడే డ్యూటీ నుంచి వచ్చినట్టున్నాడు. ఇంకా ఖాకీ డ్రెస్‌లోనే ఉన్నాడు. ఇంతలో ఒక దోస్తుగాడొచ్చి.. ఓరేయ్.. ఇళ్లళ్లకు కూడా వస్తున్నారట అని బాంబేశాడు. మా అమ్మ కంగారు పడి, నన్ను ఎక్కడైనా దాచే ప్రయత్నం చేస్తున్నది. ఇదంతా నిశ్శబ్దంగా గమనిస్తున్న నాన్న ఒక్క ఉదుటున నన్ను భుజాన వేసుకొని బడికి బయలుదేరాడు. నేను గగ్గోలు.. మా అమ్మ గగ్గోలు. విచిత్రంగా రోడ్డంతా అలాగే ఉంది. బడికి తీసుకెళ్లి, దగ్గరుండి టీకా వేయించి, మళ్లీ ఇంటికి తీసుకొచ్చాడు నాన్న. ఆరోజుకి ఆయన్ను మించిన రాక్షసుడు ఎవరూ లేరు నాకు.

మా నాన్న, ఎప్పుడూ అబద్ధాలు ఆడేవాడు కాదు. నిష్కల్మషంగా ఉండేవాడు. ఎప్పుడైనా, ఎవరిమీదనైనా కోపం వచ్చినా, అది ఆ క్షణం వరకే. మేముండే కాశిబుగ్గలో అందరూ దాదాపుగా మిల్లులో పనిచేసేవారే. మా ఇంటి చుట్టూ కూడా వాళ్లే. వీళ్లందరితో కలిసి, నాన్న చిట్టీలు నడిపేవాడు. అందరూ నాన్నను మాస్టర్ అని పిలిచేవాళ్లు. మా ఊరివాళ్లు, మా అమ్మా ఆయన్ను పటేలా అని పిలిచేది. చిట్టీల విషయంలో చాలా కఠినంగా ఉండేవాడు. ఒక్క పైసా కూడా తేడా రాకపోయేది. ఇచ్చేవాళ్ల విషయంలో కూడా అంతే కఠినంగా వ్యవహరించేవాడు. మా అసలు ఊరు అప్పట్లో పరకాల తాలుకా, ఇప్పుడు శాయంపేట మండలం, నేరేడుపల్లి గ్రామం. వరంగల్-ములుగు రహదారిపై ఉండే కటాక్షపురం దగ్గర దిగి, ఓ రెండుమూడు కిలోమీటర్లు లోపలికి వెళితే వచ్చేది. అక్కడ ఉన్న కొద్దిపాటి పొలాన్ని చూసుకొని వచ్చేవాడు నాన్న అప్పుడప్పుడు. వచ్చేటప్పుడు, కటాక్షపూర్ చెరువులోని బొమ్మె (కొరమీను) చేపలను కొని, ఒక ప్లాస్టిక్ సంచీనిండా నీళ్లు నింపుకొని, దాంట్లో చేపలేసుకొని వరంగల్ వచ్చేవాడు. అవి చచ్చిపోతే రుచి ఉండవని ఆయన చేసుకున్న ఏర్పాటది. ఇది ప్రత్యేకంగా నా కోసమే. నేను చిన్నచేపలు తిననని ఆయనకు తెలుసు.

**నేను ఇప్పుడు అమ్మానాన్నగా భావిస్తున్నవారు అసలు అమ్మానాన్నలు కాదనీ, చిన్నాన్నే నా అసలు తండ్రి అని చెప్పింది.**

మా వాడలో మొదటి రేడియో, మొదటి టేబుల్ ఫ్యాన్ మా ఇంట్లోనే. నాకు చిన్నప్పుడు అమ్మవారు పోస్తే, గాలి బాగా తగలాలని టేబుల్ ఫ్యాన్ తెచ్చాడు నాన్న. అది ఇప్పటికీ నా దగ్గర ఉంది. 1987లో ఆజంజాహీ మిల్లు నష్టాల్లో కూరుకుపోవడంతో, కార్మికులందరికీ బలవంతంగా వీఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపారు. మా నాన్న కూడా అందులో ఉన్నాడు. ఆయన ఆర్థిక పరిస్థితి అనుమతించినవరకు నా చదువుకు ఎలాంటి లోటు రానీయలేదు. ఆయన నన్ను ఎంత ఇష్టపడ్డాడో, ప్రేమించాడో.. నాకు కొడుకు పుట్టాక, వాడు చదువుకోవడానికి వేరే ఊళ్లో దించినపుడు నాకు తెలిసింది. ఒక నాలుగు గంటల నాన్‌స్టాప్ ఏడుపు తర్వాత. చిన్నప్పుడు సెలవుల్లో మాఊరికి, చిన్నాన్నవాళ్లింటికి వెళ్లినపుడు, ఓరోజు తమ్ముళ్లతో ఇంటిముందు ఆడుకుంటుంటే పక్కింటి ముసల్ది, ఓ విషయం చెప్పింది. నేను ఇప్పుడు అమ్మానాన్నగా భావిస్తున్నవారు అసలు అమ్మానాన్నలు కాదనీ, చిన్నాన్నే నా అసలు తండ్రి అని చెప్పింది. నేను పుట్టిన వెంటనే మా అమ్మ చనిపోవడంతో, పిల్లలు లేని మా పెద్దమ్మ, పెదనాన్నలు నన్ను తీసుకెళ్లి పెంచుకున్నారని, మా చిన్నాన్న మళ్లీ పెళ్లిచేసుకొని నా తమ్ముళ్లను కన్నాడని తర్వాత తెలిసింది నాకు. ఆ రోజు ఆ ముసల్ది చెప్పినప్పుడు 'అయితే ఏంటి?' అన్న నేను, ఎప్పటికీ అదే భావనతో ఉన్నాను. ఇప్పుడు కూడా.. నాకు సంబంధించినంతవరకు అది అంత ముఖ్యమైన విషయమే కాదు. అయితే, నాకు ఎప్పటికీ ఆశ్చర్యంగా మిగిలిపోయే అంశం, పెంచిన కొడుకును కూడా ఇంత ప్రేమగా చూసుకుంటారా అనేదే. మా నాన్న శేష జీవితాన్ని ఆనందంగా గడుపుతూ, తన మనవడ్ని ఒళ్లో కూర్చోబెట్టుకొని 'నా వారసుడు' అని వచ్చినవాళ్లకి, వచ్చిపోయేవాళ్లకి పరిచయం చేయడం.. నాకు ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకం.

ఇక్కడ ఒకసారి మనం మళ్లీ మొదటికి వద్దాం. ఆరోజు తమ్ముడికి టీ-షర్ట్ కొనిచ్చింది చిన్నాన్న కాదన్నమాట.. నాన్నే. వెంటవెళ్లిన నేను అన్న కొడుకును కాదన్నమాట.. కొడుకునే. కానీ, వెంటనే నన్ను తీసుకెళ్లి కొనిచ్చింది మాత్రం నాన్న కాని నాన్న. కాదు... నాన్నని మించిన నాన్న. నా నాన్న. ఆయన స్వర్గీయ శ్రీ చెర్మాల లక్ష్మయ్య గారు.

**చెర్మాల శ్రీనివాస్**






# సింగిడి

[ కరీంనగర్ ]

ఆదివారం 16 జూన్ 2019



నిలువెత్తు ప్రేమకు నిదర్శనం నాన్న. అమ్మ తరువాత అంతటి నిస్వార్థ ప్రేమను పంచేది నాన్నమాత్రమే. అందుకే ఏ పసిబిడ్డకైనా నాన్నొక ప్రపంచం. నాన్నొక నడిచే దేవాలయం. అమ్మకు బ్రహ్మకు మధ్యన నాన్నే ఒక నిచ్చెన. ముద్దుపెట్టుకొని గుండెకత్తుకున్నా.. కోపగించుకొని కరువుగా మాట్లాడినా బిడ్డలపై ప్రేమతోనే. నాన్నతో ప్రతి ఒక్కరికీ ఎన్నో మధురానుభూతులుంటాయి. ఆ నాన్నను మనసారా ఆలింగనం చేసుకొని.. మధుర జ్ఞాపకాల్లో మునిగిపోయే రోజే ఇది. బుల్లితెర తారలు.. తమ తండ్రులతో ఉన్న అనుబంధాన్ని మనతో పంచుకుంటున్నారు. ఆ విశేషాల సమాహారమే ఈవారం సింగిడి 'ఫాదర్స్‌డే' స్పెషల్.

# అమ్మకు బ్రహ్మకు మధ్యన!



## విలువలు నేర్పించారు..

మా నాన్న బాధ్యతకు ప్రతిరూపం. ఆయనే నాకు భద్రత, భరోసా. నన్ను అల్లారుముద్దుగా పెంచారు. ఆటపాటలతో పాటుగా, ఆత్మస్థైర్యమూ నేర్పించారు. నాలో లోపాలు సరిచేసి నా భవితకు చక్కటి పునాది వేశాడు నాన్న. తాను వెనకుండి, నన్ను విజయపథం వైపు నడిపించారు. అలాంటి నాన్నకు ఏమిచ్చి రుణం తీర్చుకోను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు బిడ్డగానే పుట్టాలి. ప్రతి విషయంలో నన్ను ప్రోత్సహిస్తున్నారు. నేను ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం.. నాన్న ఇచ్చిన ప్రోత్సాహం. ఆయనంటే నాకెంతో గౌరవం. నాన్నతో నా ప్రతి విషయాన్ని పంచుకుంటాను. నాన్నతో గడిపిన క్షణాలు మధురమైనవి. ఎలాంటి కష్టమెదురైనా, క్లిష్టమైన సమస్యలు చుట్టుముట్టినా.. నేను డీలా పడకుండా తోడున్నారు. నాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఆయనెంత కష్టపడ్డారో నాకు తెలుసు. అందుకే నాన్నంటే గౌరవం, ప్రేమ.

**– యామిని, ముత్యాలముగ్గు ఫేం**

## నడక.. నడత నేర్పారు!



నాన్నకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. ఇప్పటికీ నాన్నే నా ప్రపంచం. చిన్నప్పుడు నడక నేర్పిన నాన్న.. పెద్దయ్యాక జీవితంలో ఎలా ఉండాలో నేర్పారు. ఆయన ప్రేమను మాటల్లో వర్ణించలేను. నాకు తెలిసి నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే. నా సూపర్ హీరో నాన్న. ఆయనకు నేనొక బుల్లి యువరాణిని. ఇప్పటికీ నన్ను అలాగే చూస్తారు. నా జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా ఇప్పటికీ నాకు సపోర్టివ్‌గానే ఉన్నారు. ప్రతీ విషయంలోనూ వెన్నుతట్టి ప్రోత్సహించారు. నా జీవిత ప్రయాణంలో నాన్నే గురువు. నేను నాన్నతో ఇప్పటికీ అన్ని విషయాలూ పంచుకుంటా. ఏదీ దాచను. ఇప్పటికీ మేము చిన్న పిల్లల్లా కొట్లాడుకుంటాం, నవ్వుకుంటాం, కోప్పడతాం.. అన్ని మర్చిపోయి హాయిగా ఉంటాం. ఏ ఒక్క క్షణమనీ చెప్పలేనుగాని.. నాన్నతో నాకు ప్రతీక్షణం ఓ మధురమైన జ్ఞాపకమే.

**– పూజా మూర్తి, గుండమ్మకథ ఫేం**

## అలుపెరగని రథసారథి



కన్నబిడ్డల అభివృద్ధి కోసం అలుపెరగని సైనికుడిలా పోరాడుతున్నారు నాన్న. తనకంటే గొప్పవారిగా మమ్మల్ని తీర్చిదిద్దేందుకు ఆయన పడుతున్న శ్రమ మాటల్లో చెప్పలేనిది. ఆయన నుంచే నాకు కష్టపడడం అలవాటైంది. కుటుంబం కోసం ఎంత కష్టపడినా.. మాతో ఒక స్నేహితుడిగానే ఉన్నారు. నా చదువుల దగ్గర్నుంచి.. సీరియల్ ఇండస్ట్రీ వరకూ ప్రతి విషయంలో నాన్న ప్రోత్సాహం మర్చిపోలేను. నేను ప్రస్తుతం మెడిసిన్ చదువుతున్నా.. నాకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇస్తూ మంచి మార్గంలో నడిపిస్తున్నారు. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సీరియళ్లు చేయగలుగుతున్నానంటే కారణం నాన్న. నాన్నతో కలిసి ప్రయాణించడం నాకు మర్చిపోలేని అనుభూతి నిస్తుంది. ఎన్ని అవరోధాలు ఎదురైనా మమ్మల్ని గమ్యానికి చేర్చారు. లవ్యూ పప్పా.

**– మధుబాల, నిన్నే పెళ్లాడుతా ఫేం**

## నాన్నే నాకు ఆదర్శం



నాలో నిత్య స్ఫూర్తిని రగిలిస్తున్న దీపం నాన్న. ఆయనే నా హీరో. నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం. పలు పోటీలకు నాన్నతో కలిసి దేశం మొత్తం తిరిగాను. ఆయనే నా ఇష్టాన్ని కాదనకుండా.. నన్ను ప్రతీ పోటీకి తీసుకెళ్లేవారు. స్టేజీపై నేను డాన్స్ చేస్తుంటే.. కింద నాన్న సంబరపడేవారు. ఆయనలో నాకు నచ్చే గుణం ఓపిక. మాతో ఎంతో సరదాగా ఉంటారు. ఇప్పటికీ నా కెరీర్‌కు సంబంధించి విజయవంతమైన సలహాలు ఇస్తుంటారు. ప్రతీ సందర్భంలోనూ నాన్నగా నాకు తోడు ఉన్నారు. నాన్నతో జరుపుకునే ప్రతి దీపావళి నాకు ప్రత్యేకమే. చిన్నప్పుడు నాతో టపాసులు కాల్పించేవారు నాన్న. అప్పటి నుంచి అవంటే భయం పోయింది. మేమే దీపాలు తయారు చేసి, వెలిగించేవాళ్లం. ప్రతి విషయంలోనూ నేను నాన్ననే అనుసరించేవాడ్ని. ఆయనే నాకు ఆదర్శం. నా ప్రపంచం. నన్ను వెన్నంటి నడిపించే నా విజయం నాన్న.

**– ప్రజ్వల్ పీడీ, ముత్యాల ముగ్గు ఫేం**



## నాన్నకల నెరవేర్చా!

నాన్నకు నటుడు అవ్వాలని చిన్నప్పటి నుంచి కోరిక. అయితే అందుకు మా నాయనమ్మ ఒప్పుకోలేదు. తనకు మా నాన్న ఎక్కడ చెడిపోతాడేమోనని భయం. ఆ కారణంగా ఆయన కల నెరవేరలేదు. అయినా ఏనాడు ఆయన చింతించలేదు. కుటుంబం కోసమే జీవితాన్ని త్యాగం చేశారు. మమ్మల్ని ఏ లోటూ లేకుండా పెంచారు. చిన్నప్పుడే నా ఆసక్తిని గమనించి నన్ను ప్రోత్సహించారు నాన్న. నా కెరీర్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చేశారు. నేను ఇక్కడే ఉంటూ ప్రయత్నాలు మొదలు పెట్టా. నా ప్రతిభను గుర్తించి తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. నాన్న కల నెరవేర్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉన్నది. ఒకసారి దుబాయ్‌కి కుటుంబంతో సహా వెళ్లాం. అప్పుడే నాన్నలోని నటుడ్ని, యువకుడ్ని చూశాను. చిన్నపిల్లాడిలా మాతో కలిసి ఎంజాయ్ చేశారు. ఆయన వల్లే ఇదంతా. మేమంతా సంతోషంగా ఉన్నామంటే కారణం నాన్న.

**– అలీ రిజా, మాటే మంత్రం ఫేం**

**డప్పు రవి**

## 21 యేండ్లకే 196 దేశాలు చుట్టేసింది

ప్రపంచ దేశాలన్నీ చుట్టేయాలని అందరికీ ఉంటుంది. అదృష్టం మాత్రం కొందర్నే వరిస్తుంది. అలాంటి ఓ యువతి చిన్న వయసులోనే ప్రపంచ దేశాలను చుట్టేసింది. అంతేకాదు గిన్నిస్ రికార్డును కూడా బ్రేక్ చేసింది.



**లె**క్సీ అల్ఫోర్డ్ అమెరికాలోని కాలిఫోర్నియాకి చెందిన 21 ఏళ్ల యువతి. లెక్సీ పేరెంట్స్‌కి కాలిఫోర్నియాలో ఓ ట్రావెల్ ఏజెన్సీ ఉంది. లెక్సీ చిన్నప్పటి నుంచి ప్రపంచ దేశాలన్నీ చూడాలని కోరిక. వారికి ట్రావెల్ ఏజెన్సీ ఉండడంతో ఆలస్యం చెయ్యకుండా ప్రపంచ యాత్ర మొదలుపెట్టింది. 2016 నుంచి సార్వభౌమత్వం ఉన్న దేశాల్లో పర్యటించేందుకు బయలెల్లింది. ఈ ఏడాది మే 31న లెక్సీ ఉత్తర కొరియాలో అడుగుపెట్టింది. తద్వారా సార్వభౌమత్వం ఉన్న ప్రతీ దేశాన్నీ చుట్టిన అతి చిన్న వయస్కురాలిగా లెక్సీ చరిత్ర సృష్టించింది. ఇదివరకు యూకేకి చెందిన జేమ్స్ అస్క్విత్ పేరున ఈ రికార్డ్ ఉండేది. ఆయన కూడా 24 ఏళ్ల వయసులో 192 రోజుల్లో సార్వభౌమత్వ దేశాలన్నీ చుట్టేశాడు. ప్రపంచ దేశాలన్నీ చుట్టినట్లుగా ఓ అధికారిక నేమ్ ప్లేట్‌ను తన ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేసింది లెక్సీ అల్ఫోర్డ్. ఏళ్ల తరబడి తాను పడిన కష్టానికీ, ప్రపంచమంతా తిరిగినందుకూ తనకు తగిన గుర్తింపు వచ్చిందని తెలిపింది లెక్సీ. తనకు సాయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపింది లెక్సీ. తన జీవితంలో అతి పెద్ద అధ్యాయం దాదాపు పూర్తవుతోందన్న లెక్సీ.. కొత్త ప్రయాణం మొదలవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపింది. ఫోర్బ్స్ ప్రకారం లెక్సీ ప్రయాణాలన్నింటికీ తన పేరెంట్స్ నిర్వహిస్తున్న ట్రావెల్ ఏజెన్సీయే పూర్తి జాగ్రత్తలు తీసుకొని ఈ విజయం సాధించేలా చేసింది. 21 ఏళ్లకే ఎన్నో అనుభవాలు, అనుభూతులను సొంతం చేసుకుంది లెక్సీ.

చిత్రం



సుజై, సాయిరోనాక్, ప్రీతిఅస్రాని, సుశీల్ తదితరులు

# మధ్యతరగతిపై వ్యంగ్యాస్త్రం

**సా**యిరోనాక్, ప్రీతి అస్రాని నాయకానాయికలుగా నటించి చిత్రం 'ప్రెజర్ కుక్కర్'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో సుజై, సుశీల్ రూపొందిస్తున్నారు. ఏ.అప్పిరెడ్డి మరో నిర్మాత. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను నిర్మాత డి.సురేష్‌బాబు శనివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకులు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తమ పిల్లల్ని ఇంజినీర్లను చేసి అమెరికాకు పంపడమే పరమావధిగా భావిస్తున్న మధ్యతరగతి తెలుగు కుటుంబాలపై విసిరిన వ్యంగ్యాస్త్రమే మా చిత్రం. కిషోర్ అనే యువకుడు ఏం చేసైనా అమెరికా వెళ్లాలనుకుంటాడు. ఈ క్రమంలో అతను పడ్డ కష్టాలు, నేర్చుకున్న పాఠాలు, అతనిలో పెరిగిన ఆత్మవిశ్వాసం, కుటుంబ విలువల పట్ల పెరిగిన గౌరవం..ఈ అంశాలన్నింటిని చర్చించే చిత్రమిది. నేటి యువతకు ఓ సందేశంలా ఉంటుంది' అన్నారు. నేటి యువతకు సందేశాన్నందిస్తూనే వ్యంగ్యాత్మకంగా, వినోదాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కించామని నిర్మాతల్లో ఒకరైన అప్పిరెడ్డి తెలిపారు. తాను నిజజీవితంలో ఎదుర్కొన్న కొన్ని సమస్యల్ని ఈ సినిమాలో చర్చించారని హీరో సాయిరోనాక్ తెలిపారు. ఈ కాన్సెప్ట్‌పై దర్శకులిద్దరూ రెండు సంవత్సరాల పాటు శ్రమించారని మధుర శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. తనికెళ్ల భరణి, సంగీత, రాహుల్ రామకృష్ణ, రాజై రోవన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నగేష్ బనెల్, అనిత్ మదాడి, సంగీతం: సునీల్ కశ్యప్, సాహిత్యం: సిరాశ్రీ, రాహుల్ సిప్లిగంజ్, రచన-దర్శకత్వం: సుజై, సుశీల్.

## యదార్థ ప్రేమకథ!



తరుణ్‌తేజ్, లావణ్య

**త**రుణ్‌తేజ్, లావణ్య జంటగా నటిస్తున్న చిత్రం 'ఉండిపోరాదే'. నవీన్ నాయిని దర్శకుడు. డా.లింగేశ్వర్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక రియలిస్టిక్ లవ్‌స్టోరీ. పక్కింటి అమ్మాయి జీవితం చూసినట్టుగా సినిమా వుంటుంది. ముఖ్యంగా తండ్రీ కూతుళ్ల మధ్య సాగే భావోద్వేగాలు, మనసుని కదిలించే ఓ పాట ఆకట్టుకుంటుంది. ఇటీవలే కన్నడంలో ఈ చిత్ర ఆడియోను విడుదల చేశాం. కేదార్ శంకర్, అజయ్ ఘోష్ పాత్రలు చిత్రానికి హైలైట్‌గా నిలుస్తాయి. మా ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ఈ చిత్ర ఆడియో విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. సబు వర్గీస్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ నెల 23న ఆడియో విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నాం. ఇప్పటి వరకు తెలుగు తెరపై రాని కథ ఇది. సుద్దాల అశోక్‌తేజ రాసిన నాన్న పాటకు తప్పకుండా అవార్డు వస్తుంది. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలతో కలిసి చూడదగ్గ చిత్రమిది. ఎంతమంది వున్నా మనల్ని చివరి వరకు ప్రేమించేది తల్లిదండ్రులే అనే సందేశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం' అన్నారు.



రాశిసింగ్,విజయరాజాపై క్లాప్‌నిస్తున్న సి.కల్యాణ్

## 'జెమ్' యాక్షన్ హంగామా

**శి**వాజీరాజా తనయుడు విజయరాజా కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జెమ్' శనివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సుశీల సుబ్రహ్మణ్యం దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. రాశిసింగ్ కథానాయిక. పత్తికొండ కుమారస్వామి నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి సి.కల్యాణ్ క్లాప్‌నివ్వగా, గంగుల ప్రతాపరెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. యస్వీ కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'సంవత్సరం పాటు ఈ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాను. యాక్షన్ అంశాలు మేళవించిన కథ ఇది. విజయ్ బాడీలాంగ్వేజ్‌కు బాగా సూట్ అయింది' అన్నారు. యువతను ఆకట్టుకునే అన్ని అంశాలున్న చిత్రమిదని, జూలై రెండోవారంలో చిత్రీకరణ ప్రారంభిస్తామని నిర్మాత తెలిపారు. ఈ సినిమాలోని ఓ పాటను సీనియర్ దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కిస్తారని శివాజీరాజా తెలిపారు. సోనార్, అలోక్‌జైన్, అజయ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఐ.ఆండ్రూ, ఆర్ట్: బాలకృష్ణ, సంగీతం: సునీల్‌కశ్యప్, దర్శకుడు: సుశీల సుబ్రమణ్యం.

## సందేశంతో 'కేఎస్ 100'



శైలజ, సమీర్‌ఖాన్

**స**మీర్‌ఖాన్, శైలజ, శ్రద్ధాశర్మ, అక్షిత, ఆషి నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'కేఎస్ 100'. షేర్ దర్శకుడు. కె. వెంకట్రామ్‌రెడ్డి నిర్మాత. ఈ చిత్ర లోగో ఆవిష్కరణ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుడు మాట్లాడుతూ 'హారర్ థ్రిల్లర్ చిత్రమిది. కుమార్, స్వామి అనే ఇద్దరు స్నేహితుల మధ్య కథ సాగుతుంది. అందుకే కేఎస్ అని టైటిల్ పెట్టాం. ఈ సినిమా ద్వారా యువతకు మంచి సందేశాన్నందిస్తున్నాం. అమ్మాయిల్లో ధైర్యాన్ని పెంచేలా ఈ కథ ఉంటుంది' అన్నారు. 'ఉభయ తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 250థియేటర్లలో జూలై 5న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం. యువతరం మెచ్చే చిత్రమవుతుంది' అని నిర్మాత తెలిపారు.



అనురాగ్, విజయ్

## సరికొత్త ప్రేమకథ

**అ**నురాగ్ కొణిదెన, శ్వేత అవస్తి, కైరవి తక్కర్ హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న చిత్రం 'మళ్లీ మళ్లీ చూశా'. హేమంత్ కార్తీక్ దర్శకుడు. క్రిషి క్రియేషన్స్ పతాకంపై కె. కోటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని 'ఈ క్షణమే...' అంటూ సాగే పాటను హీరో విజయ్ ఆంటోని హైదరాబాద్‌లో విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'విభిన్నమైన కథతో వస్తున్న చిత్రమిది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం' అన్నారు. 'వచ్చే నెలలో చిత్రాన్ని విడుదల చేయాలని సన్నాహాలు చేస్తున్నాం. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. ప్రేక్షకులు మెచ్చే అంశాలన్నీ ఈ చిత్రంలో వున్నాయి. సరికొత్త ప్రేమకథ నేపథ్యంలో సాగే చిత్రమిది' అని నిర్మాత అన్నారు.

## సుడోకు

డైలీ సుడోకు 64 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 4 | 6 | 3 | 1 | 2 | 8 | 9 | 7 |
| 9 | 8 | 1 | 6 | 5 | 7 | 4 | 3 | 2 |
| 2 | 7 | 3 | 4 | 9 | 8 | 6 | 1 | 5 |
| 7 | 5 | 4 | 8 | 3 | 9 | 2 | 6 | 1 |
| 1 | 3 | 2 | 7 | 6 | 5 | 9 | 4 | 8 |
| 8 | 6 | 9 | 1 | 2 | 4 | 5 | 7 | 3 |
| 3 | 1 | 8 | 2 | 4 | 6 | 7 | 5 | 9 |
| 6 | 2 | 5 | 9 | 7 | 3 | 1 | 8 | 4 |
| 4 | 9 | 7 | 5 | 8 | 1 | 3 | 2 | 6 |

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

### డైలీ సుడోకు -65

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 8 | 5 | | 9 |
| | | 5 | 4 | | | | | |
| | | 4 | | 6 | 9 | | 2 | 7 |
| 7 | 4 | | | | | | | |
| | 1 | | | | | | 5 | |
| | | | | | | | 8 | 6 |
| 5 | 7 | | 6 | 8 | | 4 | | |
| | | | | | 7 | 6 | | |
| 8 | | 3 | 1 | 9 | | | | |

## ట్వీట్

హర్ష భోగ్లే
@bhogleharsha



ఈ ఏడాది సందర్శించడానికి లండన్‌కి వెళ్లాను. నాకిష్టమైన నగరాల్లో లండన్ కూడా ఒకటి.



హర్ష భోగ్లేను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

82,19,041

## కామన్‌మ్యాన్ వాయిస్

అయ్యా.. అరవింద్ మీ నాయన జీవితం మొత్తం కాంగ్రెస్‌ల గడిపిండు. మరి మీ నాయిన 60 ఏండ్లున్న కాంగ్రెస్ హయాంల రైతుల జీవితాలు బాగున్నయా? టీఆర్‌ఎస్ పాలనల బాగున్నయా? కాంగ్రెస్ ఓట్లతో గెల్వలేదని మీ నాయిన నెత్తిమీద ఒట్టేసి చెప్పగలవా? నీలాంటతను ఎంపీ అవుడు తెలంగాణ దరిద్రమే. నీ పతనానికి ఐదేండ్లు టైముంది. కేంద్రం నుంచి నిధులు తెచ్చి పసుపు బోర్డు పట్టుకొచ్చి, కాళేశ్వరానికి జాతీయహోదా తెచ్చి మీ నాయిన తెలంగాణకు చేసిన మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకో.

–SandeepReddy Kothapally

బీజేపీ పార్టీ మంచి ఆలోచనలతో పుట్టింది. కానీ ఇప్పుడు అది పూర్తి ఉన్మాదులతో నిండింది.

–Tajnoth Raghuveer Rathode

## వైరల్ వీడియో




పొద్దున లేవంగానే టిఫిన్ చెయ్యనీకే టిఫిన్ సెంటర్‌కి పోతం. నిద్రమబ్బులనే తీరొక్క రకాల మనుషులను చూస్తం. ఈ వీడియో సూడుర్రి ఇలాంటోళ్లు మీగ్గూడ తగిలి ఉంటరు.

Types Of People @ Tiffin Center || Dhethadi || Tamada Media

Total views : 268,282+

Published on Jun 14, 2019

నమస్తే తెలంగాణ
# అల్లరి
[ కరీంనగర్ ]
ఆదివారం 16 జూన్ 2019

## జత పరుచండి

1. స్టూడెంట్
2. కవి
3. జడ్జీ
4. పోలీస్
5. పోస్ట్‌మాన్

A. పెన్
B. బ్యాగు
C. ఉత్తరం
D. జడ్జ్‌మెంట్
E. లాఠీ




## దారి కనుక్కోండి



## తోబుట్టువుల అనుబంధం

**ఇంట్లో ఉన్న ఇద్దరు పిల్లలు బొమ్మల్తో ఆడుకోమంటే తిట్టుకుంటూ ఇది నీకు అది నాకు అంటూ గొడవ పెట్టుకునే వారినే చూసుంటారు. వీరికి భిన్నంగా చిన్నప్పట్నుంచి తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ దాస్తూ అతని అక్కకు ఏకంగా స్కూటీనే బహుమతిగా ఇచ్చిన తమ్ముణ్ని మీరెప్పుడైనా చూశారా?**



జైపూర్‌కు చెందిన పదమూడేండ్ల యశ్ రూ. 62,000 పట్టుకుని హోండా షో రూంకు బయలుదేరాడు. మా అక్కకి స్కూటీ కావాలంటూ డబ్బుల బ్యాగుని షోరూం యాజమాన్యం ముందు పెట్టాడు. షో రూంలో పనిచేసే వర్కర్లందరూ షాక్ అయ్యారు. బ్యాగులో కరెన్సీ నోట్లు లేవు. మొత్తం చిల్లర ఉంది. ఏంటిది అంటూ యాజయాన్యం యశ్‌ని ఆరా తీశారు. దీనికి బదులుగా 'మా అక్క అంటే చాలా ఇష్టం. చిన్నప్పట్నుంచి మా నాన్న ఇచ్చిన పాకెట్ మనీని దాస్తూ వచ్చాను. ఎవరైనా కరెన్సీ నోట్లు ఇస్తే దాన్ని కూడా చిల్లరగా మార్చి హుండీలో వేసేవాడిని. దాచిన డబ్బులతో మా అక్కకి స్కూటీ కొనివ్వాలన్నది నా ఆశ' అని బదులిచ్చాడు. షో రూం యాజమాన్యం అతని ప్రేమకు ఫిదా అయ్యారు. చిల్లర తీసుకోవడానికి అంగీకరించారు. ఆ చిల్లర్ని లెక్కించడానికి వర్కర్లకు రెండున్నర గంటల సమయం పట్టిందని డీలర్ సంతోష్ కుమార్ చెప్పుకొచ్చాడు. షోరూంకు ఎంతోమంది కస్టమర్లు వస్తుంటారు. ఇలా ఎన్నడూ జరగలేదు. ఇదే మొదటిసారి అని యశ్‌ను అభినందించాడు.





వయసు చిన్నది. ఆలోచనలు పెద్దవి. చాలా గ్రామాలను పట్టి పీడిస్తున్న సమస్య నీరు. ఎన్ని ప్రాజెక్టులు, మరెన్నో పథకాలు అమలు చేసినా ప్రజల వద్దకు రానంటున్నది నీరు. నీటిని సృష్టించలేం. అందుకే వినియోగించిన నీటిని తిరిగి వాడుకునేలా పదమూడేండ్ల చిన్నారి చేసిన ప్రయోగం ఫలించింది. పనికిరాని మొక్కజొన్న కంకులతో 'వాటర్‌ప్యూరిఫైయర్'ను తయారు చేసింది. నీటి రీసైక్లింగ్‌తో అందరి ముఖాల్లో చిరునవ్వుని చిందించేలా చేసిన ఈ అమ్మాయి గురించి యావత్ భారత్ తప్పకుండా తెలుసుకోవాలి.

# లలిత ప్రయోగం.. అందరికీ ఉపయోగం

వర్షాలు లేక భూమిలో నీరు ఇంకిపోతున్నది. అందుకే నీటిని పొదుపుగా వాడాలంటారు. అయితే ఈ విషయాలన్నీ పిల్లలకేం తెలుసు. వారికి కావాల్సిన సదుపాయాలన్నింటినీ తల్లిదండ్రులు చేకూర్చుతారు అనుకుంటాం. అలా అని పిల్లలు ఏమి గ్రహించరు అనుకున్నా పొరపాటేనండోయ్. ఎందుకంటారా? నీరు లేక పంటలు పండించడం తక్కువైంది. కనీస అవసరాలకు కూడా నీరు అందడం లేదు. ఈ విషయాన్ని గ్రహించిందో అమ్మాయి. ఖాళీ సమయాల్లో ఇంట్లో ఉండడం ఇష్టం లేక చుట్టూ పరిసరాలు చూడడానికి బయలుదేరింది. నీటి కోసం బిందెలు పట్టుకొని కి.మీ. లెక్క చేయకుండా కాలినడకన వెళ్లి తీసుకొస్తున్నారు కొందరు. ధనవంతులు దేన్నైనా డబ్బుతో కొంటారు. వారికి ఎలాంటి లోటుండదు. మరి పేదల మాటేంటి? వీరి పరిస్థితులు ఆ అమ్మాయిని కలిచివేశాయి. ప్రజలకు ఎలాగైనా నీటిని అందించాలి. అలా అని వర్షం కురిపించలేదు. అధికారులతో మాట్లాడే వయసు కాదు. ఇంకేం చేయగలం. దేనికైనా పరిష్కారం మనం చదువుకున్న చదువే మార్గం అనుకున్నది. మనసులో ఆలోచనలు, లెక్కలేనన్ని ప్రశ్నలు మొదలయ్యాయి. ఇవన్నీ ఏకమయ్యి అమ్మాయితో ప్రయోగానికి పూనుకున్నయి. అమ్మాయితో పాటు ప్రయోగ విశేషాలు కూడా తెలుసుకుందాం..

### నీటి సమస్యను గ్రహించి..

అమ్మాయి పేరు లలిత ప్రసిద శ్రీపాద శ్రీసాయి. ఒడిషాకు చెందిన లలిత దమాంజోడిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నది. ఇంట్లో తల్లికి వంట పనుల్లో సాయపడుతుంటుంది. తల్లి నీటిని చాలా జాగ్రత్తగా వాడడం గమనించింది. లలిత నీటిని వృథా చేస్తుంటే తల్లి అరిచేది. నీళ్లు ఉన్నాయి కదా అమ్మ ఎందుకు అంత పిసినారిగా ప్రవర్తిస్తుంది అనుకునేది. అలా ఎందుకు చేస్తుందో తర్వాత అర్థమయ్యింది. అది నీటి సమస్య. ఇది లలిత ఇంట్లోనే కాదు. యావత్ భారతదేశం ఎదురుకుంటున్న సమస్య. వినియోగింపబడిన నీరంతా ఒకచోట చేరి మురికి నీటిగా మారుతుంది. ఇవి ఉపయోగపడకపోగా వాటిపై దోమలు, ఈగలు, కీటకాలు చేరి ప్రజలకు ఉచితంగా జ్వరం, మలేరియా, డెంగ్యూ రోగాలను ఇస్తున్నాయి. వీటికి లలిత చరమగీతం పాడాలనుకుంది. భారతదేశంలో వరి, గోధుమ తర్వాత రైతులు ఎక్కువగా పండించే పంట మొక్కజొన్న. వీటి వాడకం తర్వాత ఆ కంకులను పడేస్తుంటారు. నీరు, మొక్కజొన్న కంకెలు రెండింటితో ప్రయోగం చేయాలనుకుంది. అది ఎలా చేయాలి. కావాల్సిన పరికరాలేంటి? అన్నీ ఒక కాగితంపై రాసుకున్నది. ఆలస్యం చేయకుండా మొదలుపెట్టింది.

### కరెంట్‌తో పని లేకుండా

చెరువులు, సరస్సులలో ఎక్కడ చూసినా కలుషితమయిన నీరు కనబడుతున్నది. పట్టణం, పల్లెటూరు అన్న భేదం లేకుండా అన్ని ప్రదేశాల్లో నీరు కరువైంది. పేదల కోసమే ఈ వాటర్ ప్యూరిఫైయర్‌ను తయారు చేశాను. అతి తక్కువ ఖర్చుతో నీటిని ఫిల్టర్ చేయవచ్చు. దీనికి విద్యుత్ అవసరం అంతకన్నా లేదు. దీన్ని మొదట డ్రైనేజ్ వాటర్ నుంచి మొదలుపెట్టాలనుకుంటున్నాను. దీనివల్ల మురుగునీటిని నీటి వనరులోకి ప్రవేశించడాన్ని కొంతమేరకు ఆపవచ్చు. ప్రయోగానికి సాయపడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. 2015లో కాలిఫోర్నియాలోని గూగుల్ సైన్స్ ఫెయిర్‌లో 'కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు'తో పాటు, పదివేల డాలర్ల ప్రైజ్ మనీ అందుకున్నాను. అమెరికా శాస్త్రవేత్త యేడాదిపాటు మెంటర్‌షిప్ ఇచ్చాడు. ఈ ఆవిష్కరణ చాలామందికి ఆదర్శంగా నిలవాలి.



### మొక్కజొన్న ప్రయోగం

రైతులు వాడి పడేసిన మొక్కజొన్న కంకుల(బెండ్లు)ను సేకరించింది లలిత. వాటిలో కొన్నింటినీ ఎండబెట్టింది. ముందుగా సేకరించిన మురికి నీటిలో ఎండిన మొక్కజొన్న కంకెలను నానబెట్టింది. కొంత సమయం తర్వాత ఆ నీటిని పరీక్షించింది. మురికి నీరు కాస్త మంచి నీటిగా మారడం గమనించింది. దీనిపై మరింత శ్రద్ధ పెడితే ప్రయోగం విజయవంతం అవుతుందనుకున్నది లలిత. తల్లిదండ్రులు, క్లాస్ టీచర్లకు ప్రయోగం గురించి వివరించింది. లలిత మంచి ఆలోచనకు ఉపాధ్యాయులు కూడా ప్రోత్సహించారు. ప్రయోగానికి కావల్సిన పరికరాల్నింటినీ కెమిస్ట్రీ లాబ్‌లో అమర్చారు. ప్రయోగ సాధనం తయారు చేసింది. డ్రైనేజ్, సరస్సు, చెరువుల నుంచి నీరు తీసుకుంది. మొక్కజొన్న కంకులు వాడకం కొద్దీ మురికి నీరు మంచిగా మారుతున్నాయి. 5 లీ. నీటికి ఒక బాటిల్‌లో 400 గ్రా. ఎండిన మొక్కజొన్న కంకెలు, రెండవ దానిలో చిన్న కంకెలు, మూడవ దానిలో పొడిగా ఉండే కంకెలు, నాలుగవ బాటిల్‌లో 400 గ్రా. కంకెల బొగ్గు, చివరిగా 500 గ్రా. ఇసుకను ఉపయోగించింది. షాంపూ, నూనె జిడ్డుతో కూడిన నీటిని ఫిల్టర్ గుండా పంపినప్పుడు 80 శాతం కాలుష్య కారకాలను తొలిగించించినట్లు లలిత చెబుతున్నది. నీటిలో కలిసిన డిటర్జెంట్లు, గ్రీజు, ఘన పదార్థాలు, లవణాలను తొలిగిస్తుంది. ఈ ఫిల్టర్‌ను అనేకసార్లు పరీక్షించింది. ఈ ప్రయోగం ఫలితాన్ని గూగుల్ నిర్వహించిన వార్షిక పోటీకి వెళ్లింది. అక్కడున్న శాస్త్రవేత్తలు లలితను ప్రోత్సహించారు. చిన్న వయసులో ఈ ప్రయోగానికి పూనుకున్న లలితను అక్కడున్న వారందరూ అభినందనలతో ముంచెత్తారు.

వనజ వనిపెంట

## పదాలు కలుపండి!

1. పాండవులు ఏ ఆటలో ఓడిపోయారు?
2. ఒక్కో అక్షరం కలిపితే ఏం ఏర్పడుతుంది?
3. బ్యూటీ తెలుగులో?
4. ఇదొక బాలీవుడ్ సినిమా?
5. దీన్ని నానబెట్టి పొట్టు తీసి తింటారు?
6. ఒత్తులేని ఈ చెట్లు నల్లమల అడవుల్లో పెరుగుతాయి?




## చుక్కలు కలిపి రంగులు వేయండి



## చిక్కు ప్రశ్న

ఒక లారీ డ్రైవరు రాంగ్ రూట్ (వన్ వే)లో వెళ్తున్నాడు. పదిమంది ట్రాఫిక్ పోలీసులను దాటి వెళ్లినా వారు ఆ లారీ డ్రైవర్‌ను పట్టుకోలేదు. ఎందుకు?

## బ్లడ్ రిలేషన్స్



1. అక్క అమ్మ మీ మరదలికి ఏమవుతుంది?
2. నాన్న కొడుకు మీ అక్క కూతురుకి ఏమవుతాడు?
3. అత్త కూతురు కొడుకు మీ అమ్మకు ఏమవుతాడు?
4. అమ్మ వదిన నీకేమవుతుంది?
5. నాన్న మేనమామ కొడుకు నీకేమవుతాడు?

## పిల్లిని కనిపెట్టండి



## పజిల్




## జవాబులు

జత పరుచండి : 1.B, 2.A, 3.D, 4.E, 5.C
పదాలు కలుపండి : 1. జూదం 2. పదం 3. అందం 4. కదం 5. బాదం 6. గంధం
బ్లడ్ రిలేషన్స్ : 1. అత్త 2. మామ 3. మనవడు 4. అత్త 5. మామ
చిక్కు ప్రశ్న : ఎందుకంటే ఆ లారీ డ్రైవర్ నడుచుకుంటూ వెళ్తున్నాడు కాబట్టి.
పజిల్ : 36

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

## ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్‌మెన్లు

**ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఎఎఫ్)లోని గ్రూప్ ఎక్స్, గ్రూప్ వై (నాన్ టెక్నికల్) ట్రేడ్ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఎయిర్‌మెన్ పోస్టుల భర్తీకి అర్హులైన అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.**



- **పోస్ట్ పేరు:** ఎయిర్‌మ్యాన్ (గ్రూప్ ఎక్స్, గ్రూప్ వై, గ్రూప్ వై మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్)
- **అర్హత:** మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ/బయాలజీ, ఇంగ్లిష్ సబ్జెక్టులతో ఇంటర్/10+2 లేదా రెండేండ్ల వొకేషనల్ కోర్సు/తత్సమాన పరీక్ష లేదా మూడేండ్ల ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణత.
- **వయస్సు:** 1999 జూలై 19 నుంచి 2003 జూలై 1 మధ్య జన్మించి ఉండాలి. రిజర్వుడు అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**శారీరక ప్రమాణాలు:**
- ఎత్తు - 152.5 సెం.మీ.
- ఛాతీ - శరీరానికి తగ్గ అనుపాతంలో ఉండాలి. గాలిని పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచం తప్పనిసరి. ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 250/-

**ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌లో..**
- 6 నిమిషాల 30 సెకండ్లలో 1.6 కి.మీ. దూరాన్ని పరుగెత్తాలి. 10 సిట్‌అప్‌లు, 20 స్క్వాట్‌లు, 10 పుష్‌అప్‌లు చేయాలి.
- ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు మాత్రమే మెడికల్ టెస్ట్‌కు అనుమతిస్తారు.
- **పే స్కేల్:** శిక్షణ కాలంలో నెల జీతం రూ. 14,600/-, శిక్షణ కాలం పూర్తయిన తర్వాత గ్రూప్ ఎక్స్ పోస్టులకు నెలకు రూ. 33,100/-, గ్రూప్ వై పోస్టులకు రూ. 26,900/- అదనంగా ఉచిత వైద్య సౌకర్యం, రేషన్, ట్రాన్స్‌ఫోర్ట్ అలవెన్స్‌లు తదితర వసతులు ఉంటాయి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్, మెడికల్ పరీక్షల ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
- **రిజిస్ట్రేషన్ ప్రారంభం:** జూలై 1
- **చివరితేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** www.airmenselection.cdac.in

## బీఈసీఐఎల్‌లో

**నోయిడాలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్) లో కాంట్రాక్టు ప్రాతిపదికన పేషెంట్‌కేర్ మేనేజర్ కో ఆర్డినేటర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం పోస్టులు: 90
- **పోస్టుల వారీగా ఖాళీలు:** పేషెంట్‌కేర్ మేనేజర్ (పీసీఎం)-20, పేషెంట్‌కేర్ కో ఆర్డినేటర్ (పీసీసీ)-70)
- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ (లైఫ్ సైన్సెస్) లేదా డిగ్రీతోపాటు పీజీ (హాస్పిటల్/హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణత. సంబంధిత రంగంలో ఏడాది అనుభవం ఉండాలి.
- **పే స్కేల్:** పీసీఎం పోస్టులకు రూ. 30,000/-, పీసీసీ పోస్టులకు రూ. 17,916/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 300/-
- ఎంపిక: రాతపరీక్ష/ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 12
- **వెబ్‌సైట్:** www.becil.com.

## వెటర్నరీ యూనివర్సిటీలో పాలిటెక్నిక్

**రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ 2019-20 విద్యా సంవత్సరానికిగాను రెండేండ్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.**



- **కోర్సు పేరు:** పాలిటెక్నిక్ (పశుసంవర్ధక & మత్స్య శాస్త్రం)
- మొత్తం సీట్ల సంఖ్య:121
- మహబూబ్‌నగర్, కరీంనగర్, సిద్దిపేట పశుసంవర్ధక పాలిటెక్నిక్‌లలో 30 మంది చొప్పున మామనూర్ పశుసంవర్ధక పాలిటెక్నిక్‌లో 20 మంది, భావదేవరపల్లి మత్స్య పాలిటెక్నిక్‌లో 11 మందికి ప్రవేశం కల్పిస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో నివసించే యువకులకు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతో పశుపోషణ, మత్స్య పరిశ్రమల్లో శిక్షణ ఇవ్వడానికి పాలిటెక్నిక్‌లను ఏర్పాటుచేశారు.
- **అర్హత:** పదోతరగతి లేదా తత్సమాన పరీక్షలో కనీసం 60 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50 శాతం) మార్కులతో ఉత్తీర్ణత. ఇద్దరు కంటే ఎక్కువ మందికి సమానమైన మార్కులు/గ్రేడ్‌లు వస్తే సైన్స్/మ్యాథమెటిక్స్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపికచేస్తారు.2019 లేదా అంతకుముందు పదోతరగతిలో పాసైన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కనీసం నాలుగు సంవత్సరాల పాటు గ్రామీణ ప్రాంతాల్లోని (నాన్ మున్సిపల్ పరిధి) పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
- **వయస్సు:** 2019 ఆగస్టు 31 నాటికి 15 నుంచి 22 ఏండ్ల మధ్య ఉండాలి.
- **అప్లికేషన్ ఫీజు:** జనరల్, బీసీలకు రూ. 660/- ఎస్సీ/ఎస్టీ/పీహెచ్‌సీలకు రూ. 330/-
- **ఎంపిక:** పదోతరగతి అకడమిక్ మార్కులు/గ్రేడ్‌ల ప్రామాణికంగా తీసుకుని మెరిట్ ఆధారంగా అడ్మిషన్ కల్పిస్తారు.
- పాలిటెక్నిక్ కోర్స్ ఎంపికలో రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ఉంటాయి.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో. నిర్ణీత నమూనాలో దరఖాస్తులను నింపి సంబంధిత అధికారికి పంపాలి.
- **చిరునామా:** P.V Narsimha Rao Telangna Veterinary University
- Administrative office: Rajendranagar : Hyderabad - 500 030
- **చివరితేదీ:** జూలై 10
- **వెబ్‌సైట్:** http://tsvu.nic.in

## లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్‌లో

**తిరువనంతపురంలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ (ఎల్‌పీఎస్సీ) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- మొత్తం పోస్టులు: 7
- పోస్టు పేరు: టెక్నికల్ అసిస్టెంట్
- **అర్హత:** మెకానికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో మూడేండ్ల డిప్లొమాలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
- **వయస్సు:** 2019 జూలై 2 నాటికి 35 ఏండ్లకు మించరాదు.
- **పే స్కేల్ :** రూ. 44,900- 1,42,400/-



- **ఎంపిక:** రాతపరీక్ష/పర్సనల్ ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూలై 2
- **వెబ్‌సైట్:** www.lpsc.gov.in


సుధాకర్ చెరుకూరి, సురేష్‌బాబు, వేణు ఊడుగుల

# 'విరాటపర్వం' మొదలైంది

రానా, సాయిపల్లవి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'విరాటపర్వం' శనివారం హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. వేణు ఊడుగుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ పతాకాలపై సురేష్‌బాబు, సుధాకర్ చెరుకూరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ కథానాయకుడు వెంకటేష్ క్లాప్‌నివ్వగా, ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కెమెరా స్విచాన్ చేశారు. 'వచ్చే వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతాం. ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగే కథాంశమిది. అన్ని వర్గాలు మెచ్చే అంశాలుంటాయి' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: దివాకర్ మణి, సంగీతం: సురేష్ బొబ్బిలి, ఆర్ట్: నాగేంద్ర, ప్రొడక్షన్ డిజైనర్: లక్ష్మణ్ ఏలే, రచన-దర్శకత్వం: వేణు ఊడుగుల.

## పాతబస్తీలో 'డిస్కోరాజా'


రవితేజ

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డిస్కోరాజా'. వి.ఐ.ఆనంద్ దర్శకుడు. ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. పాయల్‌రాజ్‌పుత్, నభా నటేష్ కథానాయికలు. చిత్రీకరణ జరుగుతున్నది. త్వరలో హైదరాబాద్‌లో భారీ సెట్‌లో మేజర్ షెడ్యూల్‌ని ప్రారంభించబోతున్నారు. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో రవితేజ, వెన్నెల కిషోర్‌ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను తెరకెక్కించాం. ప్రధాన తారాగణం పాల్గొనగా హైదరాబాద్ పాతబస్తీలో ముఖ్య ఘట్టాల్ని చిత్రీకరించాం. ఇందులో రవితేజ పాత్ర చిత్రణ కొత్త పంథాలో ఉంటుంది. అన్ని రకాల వాణిజ్య హంగులతో ఆకట్టుకుంటుంది' అన్నారు. బాబీ సింహా, వెన్నెల కిషోర్, సత్య, సునీల్, రామ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కార్తీక్ ఘట్టమనేని, సంభాషణలు: అబ్బూరి రవి, సంగీతం: తమన్, దర్శకత్వం: వి.ఐ.ఆనంద్.







